# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 105 | సోమవారం 14-04-2025 | పేజీలు : 12 | వెల-6








## ఇది మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల...

చినకాకాని వద్ద 100 పడకల ఆసుపత్రి

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నారా లోకేశ్

భూమి పూజ అనంతరం శిలాఫలకం ఆవిష్కరణ 2లో



మళ్లీ వైసీపీ విద్వేష క్రీడ

## రాళ్లేద్దాం.

2019 ఎన్నికల ముందు వైసీపీ ఫేక్ ప్రచారాలు చేసి, విద్వేషాలు రెచ్చగొట్టింది. ఐ-ప్యాక్ డైరెక్షన్‌లో చెప్పిన అబద్ధాలను ప్రజలు నమ్మారు. అప్పుడు అధికారంలో ఉన్న టీడీపీ ఆ ఫేక్ ప్రచారాలను తిప్పికొట్టకుండా లైట్‌గా తీసుకోవడమూ దాని ఓటమికి ఓ కారణం. 2024 ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయిన వైసీపీ ఇప్పుడు మళ్లీ పాత 'వ్యూహాల'కు పదును పెడుతోంది. ఐ-ప్యాక్ మార్క్ ప్రచారాలతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోంది. సున్నితమైన మత, కులపరమైన అంశాల్లో చిచ్చు రేపాలని చూస్తోంది. ఇందుకు ప్రముఖ వ్యక్తులు, మతాలు, ఆలయాలను వాడుకుంటోంది. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు టీటీడీలో ఉన్న పింక్ డైమండ్‌ను చంద్రబాబు తీసుకెళ్లి ఇంట్లో పెట్టుకున్నారంటూ విజయసాయి రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి మరీ ప్రచారం చేశారు. బూందీపోటులో తవ్వకాలు చేసి సంపద దోచుకున్నారంటూ ఆరోపణలు చేశారు. ఇవన్నీ అసత్యాలని తర్వాత తేలింది. అయితే టీడీపీకి జరగాల్సిన నష్టం జరిగిపోయింది. గత ఎన్నికల్లో వైసీపీ లబ్ధిపొందింది. ఇప్పుడు అదే పంథాలో కుల, మత, ప్రాంతాల మధ్య వైషమ్యాలు స ృష్టించేందుకు వైసీపీ ముఠా అన్ని ప్రయత్నాలూ చేస్తోంది. ఫేక్ పోస్టులు పెడుతున్నారు. అసత్య ప్రచారాలు చేస్తున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా విద్వేషాలు రెచ్చగొడుతున్నారు.

### విధ్వంసక రచన

పాస్టర్ ప్రవీణ్ మ ృతిని అడ్డం పెట్టుకుని రాష్ట్రంలో హిందువులపైకి క్రైస్తవులను రెచ్చగొట్టాలని వైసీపీ ప్రయత్నించింది. వైసీపీ నేత జాన్ బెన్నీ లింగం... హిందువులను ఊచకోత కోస్తానంటూ మాట్లాడారు. పాస్టర్ ప్రవీణ్‌ను హత్య చేశారంటూ జూపూడి ప్రభాకర్ కూడా రెచ్చగొట్టేలా మాట్లాడారు. ఆయన మ ృతిని అడ్డు పెట్టుకుని లబ్ధిపొందాలన్న ప్రయత్నాలు బెడిసికొట్టడంతో వైసీపీ పట్ల హిందువులలో వ్యతిరేకత రాకుండా జగన్ అర్జెంటుగా హిందూ ధర్మ పరిరక్షకుడిగా అవతారం ఎత్తారు.

వివరాలు 2లో

- కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టే యత్నం
- 2019 ఎన్నికల ముందు అబద్ధాలతో అందలం
- 2024 ఓటమి తర్వాత మళ్లీ కుట్ర రాజకీయం
- జనంలోకి ఐ-ప్యాక్ మార్క్ ఫేక్ ప్రచారాలు
- పాస్టర్ ప్రవీణ్ మృతిపై అసత్య ఆరోపణలు
- హత్య అంటూ అలజడి రేపే ప్రయత్నం
- తాజాగా టీటీడీ గోశాలపై దుష్ప్రచారం
- అంబేద్కర్ సెంటిమెంట్‌తో కులాల చిచ్చు
- శాంతిభద్రతలు అదుపు తప్పేలా కుతంత్రం
- అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే




## తెలుగు ఆంగ్లం ఉర్దూలో..
# భూ భారతి

ఏకకాలంలో కోటి మంది బ్రౌజ్ చేసినా సవ్యంగా పనిచేసేలా సర్వర్

రంగుల్లో అక్షరాలు.. పంటలకు ఆకుపచ్చ, సాగునీటికి నీలం రంగులతో లోగో

లోగోలో తెలంగాణ తల్లి విగ్రహానికి చోటు

సైబర్ దాడులపై అప్రమత్తంగా ఉండాలి

అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

నేడు అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం భేటీ

నేడే ఆవిష్కరణ.. నాగార్జున సాగర్, తిరుమలగిరి, కీసరలో పైలెట్ ప్రాజెక్టు

566 రైతు వేదికల ద్వారా ప్రత్యక్ష ప్రసారం

భూ భారతి వెబ్‌సైట్‌ను తెలుగు, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో అభివ ృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను

## అనకాపల్లి జిల్లాలో బాణసంచా కర్మాగారంలో పేలుడు... ఆరుగురి మృతి

కోటవురట్ల మండలం కైలాసపట్నంలో బాణసంచా కర్మాగారంలో పేలుడు

గాయపడిన వారిని నర్సీపట్నం ఆసుపత్రికి తరలింపు

ఘటన స్థలంలో సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు, అధికారులు




అనకాపల్లి జిల్లాలో ఘోర ప్రమాదం సంభవించింది. కోటవురట్ల మండలం కైలాసపట్నంలో బాణసంచా తయారీ కర్మాగారంలో పేలుడు జరిగిన ఆరుగురు మ ృతి చెందారు. ఈ ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలు కాగా, వారిని నర్సీపట్నంలోని ఆసుపత్రికి

**రాజధాని విస్తరణకు మరో 44 వేల ఎకరాల భూసమీకరణ?**

**4 మండలాల్లోని 11 గ్రామాల్లో చేపట్టేందుకు ప్రతిపాదన**



# అమరావతి డబుల్ !



కొందరు రైతుల నుంచి అభిప్రాయ సేకరణతో వెలుగులోకి

తాజాగా అమరావతి వైపు పలు సంస్థల చూపు

అనేక ప్రాజెక్టుల ఏర్పాటుకు సంసిద్ధత

విమానాశ్రయం, రైల్వే లైన్, మెట్రో తదితరాలకు ఇప్పుడున్న భూములు చాలవు.. అందుకే మరిన్ని సమీకరణకు యోచన?

2లో

రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులు క్రమంగా ఊపందుకుంటున్నాయి. మూడేళ్లలో నిర్మాణం పూర్తిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున సంస్థలు ఇటు వైపు చూస్తున్నాయి. అమరావతిలో తలపెట్టే ప్రాజెక్టుల






## ఎనిమిది మంది ఐఏఎస్ అధికారుల బదిలీ

# అమరావతి.. డబుల్!

సంఖ్య కూడా గణ నీయంగా పెరిగింది. రాజధాని పనులను దశల వారీగా ముందుకు తీసుకెళ్లాలని చంద్రబాబు 2014-19 నడుమ సంకల్పిస్తే.. తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం మూడు ముక్కలాటతో విధ్వంసానికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈసారి అందుకు ఆస్కారం లేకుండా మూడేళ్లలో అమరావతి రాజధానికి నిర్దిష్ట రూపం తీసుకురావాలని చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారు. 92 ప్రాజెక్టులకు గుర్తించి.. రూ.65 వేల కోట్ల అంచనా వ్యయంతో పనులకు శ్రీకారం చుట్టారు. ఇంకా కొన్ని కీలక ప్రాజెక్టులు చేపట్టాల్సి ఉంది. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించాలన్న ఆలోచన కూడా చేస్తున్నారు. ఇందుకు దాదాపుగా 5 వేల నుంచి 7 వేల ఎకరాలు అవసరం. అమరావతి రైల్వేలైన్, అంతర్జాతీయ స్టేడియం, మెట్రో రైలు.. ఇలా చెప్పుకొంటూ పోతే చాలా ప్రాజెక్టులకు భూములు కావాలి. ఇవి కాకుండా నవ నగరాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యతా ఉంది. నవ నగరాలకు భూములు సిద్ధంగా ఉన్నప్పటికీ.. అమరావతికి వస్తున్న అనేక సంస్థలకు భూకేటాయింపులు చేయాల్సి వస్తోంది. ఇన్నర్ రింగ్ రోడ్డు కోసం పెద్ద ఎత్తున భూములను తీసుకోవలసి ఉంది. పారిశ్రామిక సంస్థలు, ఆతిథ్య రంగ సంస్థలు, విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు.. ఇలా ప్రతి ఒక్కటీ ముందుకు వచ్చి అమరావతిలో భాగస్వామ్యం కావాలనుకుంటున్నాయి. వీటికి కూడా భూములను కల్పించాల్సి వస్తోంది. అమరావతిని బెంగళూరు తరహాలో ఇండియా టాప్-10 రియాలిటీ సంస్థల భాగస్వామ్యంతో ప్రజల నివాసానికి సంబంధించిన రెసిడెన్షియల్, గ్రూప్ హౌస్‌లు, హైరైజ్ భవనాలు, కమర్షియల్ భవనాలు తదితరాలను అభివృద్ధి చేయాలన్న ఆలోచన కూడా ప్రభుత్వం చేస్తోంది. ఇటీవలే బెంగళూరులోని టాప్-5 రియాలిటీ సంస్థలతో సంప్రదింపులు జరిపింది. భూములు కేటాయిస్తే తప్ప ఇవి ముందుకు రావు. రియాలిటీ సంస్థలకు 60:40 వాటా ప్రాతిపదికన భూములిస్తే సీఆర్‌డీఏకు రాయల్టీ కూడా వస్తుంది. ఇవన్నీ ఒక ఎత్తయితే.. అమరావతి రాజమార్గాలుగా ఈ-13, ఈ-15 రోడ్లను జాతీయ రహదారి-16కు అనుసంధానిస్తున్నారు. గ్రాండ్ ఎంట్రన్స్ మార్గాల ప్రాంతాలను కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.

అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్), అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) లకు అనుసంధానంగా అమరావతి రోడ్లను అనుసంధానించాలి. అంతర్గతంగా మౌలిక సదుపాయాల కల్పన పనులు కూడా పెరిగాయి. ఈ పనులన్నిటికీ భూములను సేకరించడం రానున్న రోజుల్లో కత్తిమీద సామే.

**ఉభయతారకంగా..** అమరావతిలో రూ.కోట్లు పలుకుతున్న భూములను భూ సేకరణ ద్వారా తీసుకోవడం చాలా కష్టం. ఉభయతారకంగా ఉండాలంటే ల్యాండ్ పూలింగ్ అంటే.. భూ సమీకరణ ఒక్కటే సీఆర్‌డీఏకు మార్గంగా కనిపిస్తోంది. అమరావతిలో వరదనీటి కాలువల విస్తరణ పనుల వల్ల కూడా ప్రస్తుతం సమీకరించిన భూముల విస్తీర?ం తగ్గుతోంది. కొండవీడువాగు, పాలవాగు, గ్రావిటీ కెనాల్ వంటి వాటి పొడవు, వెడల్పులు అదనంగా మూడు రెట్లు పెరుగుతున్నాయి. ఇవి కాకుండా రిజర్వాయర్ల కోసం కొంత కోల్పోవలసి వస్తోంది. మరో కీలక విషయం ఏమిటంటే.. ప్రపంచ బ్యాంకు కూడా మరిన్ని భూములు సమీకరించాలని సూచించినట్లు సమాచారం. రాజధానికి రుణాలు సమకూరుస్తున్న ఈ సంస్థ కొన్ని ప్రయోజనకర ఫలితాలను ఆశిస్తోంది. ఇక్కడ చేపడుతున్న పనుల కారణంగా ఆర్థికంగా మెరుగుపడాల్సి ఉంటుంది. అమరావతి అభివృద్ధికి దోహదపడే ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లాలి. స్థానికంగా ఉద్యోగాల కల్పన దిశగా మరిన్ని ప్రాజెక్టులను అమరావతి నిర్మాణ పనులతోనే సమాంతరంగా ముందుకు తీసుకెళ్లాలి. ఇందుకోసం ప్రపంచ బ్యాంకు నిర్దేశించిన మేరకు పలు నూతన ఆర్థిక ప్రాజెక్టులను చేపట్టాల్సి ఉంటుంది. వీటన్నిటికీ అమరావతిలో ప్రస్తుతం సరిపడా భూమి అందుబాటులో లేదు. అలాగని భూసేకరణకు వెళ్లే పరిస్థితి కూడా లేదు. జగన్ ఐదేళ్ల విధ్వంసంతో తలెత్తిన ఆర్థిక ఇక్కట్లతో ప్రభుత్వం సతమతమవుతోంది. ఈ కారణంగానే రాజధాని విస్తరణకు మరో 44 వేల ఎకరాలను భూసమీకరణ ద్వారా తీసుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. ఎక్కడెక్కడ భూములు సమీకరించాలో కొన్ని ప్రాంతాలను ప్రతిపాదిస్తూ సీఆర్‌డీఏ ఓ ముసాయిదాను రూపొందించినట్లు తెలిసింది.

**భూ సమీకరణ ప్రతిపాదిత ప్రాంతాలు..** తుళ్లూరు, అమరావతి, తాడికొండ, మంగళగిరి మండలాల పరిధిలోని మొత్తం 11 గ్రామాల్లో 18,080 హెక్టార్ల (సుమారు 44,670 ఎకరాలు) భూములను తీసుకోవాలనేది ఆలోచన. తుళ్లూరు మండలం హరిశ్చంద్రాపురంలో మొత్తం గ్రామంలోని 2,429.05 ఎకరాలు, వడ్డమానులోనూ పూర్తిగా 1,937.31 ఎకరాలు, పెదపరిమిలో పాక్షికంగా 6,513.69 ఎకరాలు సమీకరించాలని సీఆర్‌డీఏ ప్రతిపాదించింది. అమరావతి మండలం వైకుంఠపురంలో 3,360.63 ఎకరాలు, ఎండ్రాయిలో 2,167.11 ఎకరాలు, కర్లపూడిలో 2,947.06 ఎకరాలు, మోతడక గ్రామంలో 2,345.03 ఎకరాలు, నిడుముక్కలలో 2,013.91 ఎకరాలు.. తాడికొండ మండలం తాడికొండలో 12,797.59 ఎకరాలు, కంతేరులో 3,671.98 ఎకరాలు, మంగ ళగిరి మండలం కాజ గ్రామంలో 4,492.37 ఎకరాలు పాక్షికంగా సమీకరించాలని సీఆర్‌డీఏ అనుకుంటోంది. దీనిపై ప్రభుత్వ వర్గాలు స్పందిస్తూ.. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం, స్పోర్ట్స్ సిటీ, స్మార్ట్ ఇండస్ట్రియల్ సిటీల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అంగీకరించాయి. అయితే వీటికి అవసరమయ్యే భూముల కోసం భూ సమీకరణకు వెళ్లాలా.. భూసేకరణ జరపాలా అన్న దానిపై ఇంకా నిర?యం తీసుకోలేదని స్పష్టం చేశాయి. భోగాపురం విమానాశ్రయం మాదిరిగా అమరావతిలో కూడా భూ సేకరణ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపాయి.

**57 వేల ఎకరాలు సమీకరించాలనుకున్నా** రాష్ట్ర విభజన తర్వాత అమరావతిని రాజధానిగా చేస్తామని ప్రకటించిన తర్వాత భూ సమీకరణ విధానాన్ని ప్రకటించే ముందు 57 వేల ఎకరాలు సమీకరించాలని భావించారు. అప్పట్లో వైకుంఠపురం ప్రాంతానికి చెందిన రైతులు తమ భూములిచ్చేందుకు ముందుకొచ్చారు. లంక భూములు, నదీ తీర ప్రాంత భూములను కూడా తీసుకోవాలన్న డిమాండ్ రైతుల నుంచి వచ్చినప్పటికీ 34 వేల ఎకరాలకే ఆనాడు ప్రభుత్వం పరిమితమైంది. తీసుకున్న వాటిలో వాస్తవంగా మరో 3 వేల ఎకరాలు పలు కారణాల వల్ల ఇంకా సీఆర్‌డీఏ చేతికి రాలేదు. ఈ దశలో అమరావతి పునర్నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కేంద్ర ప్రభుత్వ గ్యారెంటీతో ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ), కేంద్రప్రభుత్వ సంస్థ హడ్కో వంటి రుణ సంస్థలు రుణాలు సమకూర్చుతున్నాయి. ఇతర ప్రైవేటు ఆర్థిక సంస్థలు, బ్యాంకుల నుంచి కూడా నిధులు తీసుకోవడానికి సీఆర్‌డీఏ సిద్ధమవుతూనే.. రాజధాని విస్తరణ ఆలోచన చేస్తుండడం గమనార్హం

## ఇది మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల...

మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు శంకుస్థాపన చేశారు. కూటమి నేతలతో కలిసి భూమిపూజ నిర్వహించిన అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం, కల్చరల్, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ కూడా పాల్గొన్నారు. దీనిపై నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. "మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల వంద పడకల ఆసుపత్రి. ఏడాదిలోగా ఆ కలను నెరవేరుస్తామని చెప్పాను. ఇప్పుడు మాట నిలుపుకుంటున్నాను. ఇవాళ 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్నాను. 1984లో స్వర్గీయ అన్న ఎన్టీఆర్ గారు వైవీసీ క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకం వద్ద సెల్ఫీ దిగాను. మంగళగిరి పట్టణంలో 40 ఏళ్ల క్రితం 30 పడకల ఆసుపత్రికి అన్న ఎన్టీఆర్ గారు శంకుస్థాపన చేశారు. 40 ఏళ్ల తర్వాత 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నేను శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు.

## ఎనిమిది మంది ఐఏఎస్ అధికారుల బదిలీ

కార్యదర్శిగా ఉన్న జయలక్ష్మికి రెవెన్యూశాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేనికి ఏపీ హెచ్ఆర్‌డీఐ డైరెక్టర్ జనరల్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్‌గా ముత్యాలరాజును నియమించారు. రైతు బజార్ల సీఈవోగా కె.మాధవీలతను, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ సొసైటీ కార్యదర్శిగా గౌతమిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయుష్ డైరెక్టర్‌గా దినేష్ కుమార్, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా నీలకంఠారెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## అనకాపల్లి జిల్లాలో బాణసంచా కర్మాగారంలో పేలుడు... ఆరుగురి మృతి

తరలించారు. బాధితులు సామర్లకోటకు చెందినవారిగా గుర్తించారు. ప్రమాదం గురించి తెలుసుకున్న పోలీసులు, అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయ చర్యలు ప్రారంభించారు. ఈ మధ్యాహ్నం జరిగిన పేలుడుతో పరిసర ప్రాంతాల వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పేలుడు ధాటికి పలు నిర్మాణాలు నేలమట్టం అయ్యాయి.

## తెలుగు ఆంగ్లం ఉర్దూలో.. భూ భారతి

ఆదేశించారు. పోర్టల్‌లో వాడే భాషకు సంబంధించిన ఫాంట్ అందరికీ అర్థమయ్యేలా.. ఆకర్షణీయమైన రంగుల్లో ఉండాలని సూచించారు. ధరణి స్థానంలో తీసుకురానున్న భూభారతి చట్టం, పోర్టల్, లోగో విషయాల్లో వరుస సమావేశాలు నిర్వహిస్తున్న సీఎం.. శని, ఆదివారాల్లో జరిగిన సమీక్షల సందర్భంగా కీలక సూచనలు చేశారు. భూభారతి పోర్టల్ అందుబాటులోకి వచ్చాక నాణ్యమైన వనరులున్న సర్వర్‌ను వినియోగించాలని, ఏకకాలంలో కోటి మంది బ్రౌజ్ చేసినా.. సవ్యంగా పనిచేయాలని ఆదేశించారు. "అంతేకాదు.. సాంకేతికత, అవసరమైన బ్యాక్‌పను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలి. ఇందుకోసం వివిధ రాష్ట్రాలు వినియోగిస్తున్న సాంకేతికతపై అధ్యయనం చేయాలి" అని పేర్కొన్నారు. సైబర్ దాడులను ధీటుగా ఎదుర్కొనేలా పోర్టల్‌ను సన్నద్ధం చేయాలన్నారు. "రాజకీయంగా మమ్మల్ని ఎదుర్కోలేనివాళ్లు.. సాంకేతికంగా కృత్రిమ మేధ(ఏఐ)ని వినియోగించి, పోర్టల్‌లో బగ్స్‌ని సృష్టించే ప్రమాదాలున్నాయి. అధికారులు కూడా సైబర్ సెక్యూరిటీపై దృష్టిసారించాలి. ఏఐని వినియోగించుకుని, సర్వర్‌కు, పోర్టల్‌కు భద్రత కల్పించాలి. ఏఐ సాయంతో ఎప్పటికప్పుడు సైబర్ సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించేలా నిఘా ఉంచాలి. పటిష‘మైన ఫైర్‌వాల్స్‌ను వినియోగించాలి. అవసరమైతే సైబర్‌క్రైమ్ విభాగం సహకారం తీసుకోవాలి. వందేళ్లు పనిచేసేలా పోర్టల్ ఉండాలి. పోర్టల్ రియల్-టైమ్ అనుభవంలో ఊహించని సమస్యలు తలెత్తే ప్రమాదముంది. అలాంటి సమస్యలు వచ్చిన వెంటనే సరిచేయగలగాలి. అందుకే.. ఈ పోర్టల్ నిర్వహణను విశ్వసనీయత ఉన్న సంస్థకు అప్పగించాలి" అని మార్గనిర్దేశనం చేశారు. ధరణితో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను భూభారతి పోర్టల్ పరిష్కరించేలా ఉండాలన్నారు. ఇందుకోసం పోర్టల్ అందుబాటులోకి రాగానే.. ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని సూచించారు. "భూభారతి విషయంలో అలసత్వం వద్దు. అధికారులు, కలెక్టర్లు నిర్లక్ష్యం వహించినా.. ఏవైనా తప్పులు దొర్లినా ఉపేక్షించేది లేదు" అని సున్నితంగా హెచ్చరించారు. జిల్లాల కలెక్టర్లు ప్రతి మండలంలో భూభారతిపై అవగాహన సదస్సులను నిర్వహించాలన్నారు. భూభారతి లోగోపైనా ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టిసారించారు. గతంలో డిజైన్ అయిన పలు లోగోలను అధికారులు సీఎంకు చూపించారు. వాటన్నింటినీ ఆయన తిరస్కరిస్తూ.. లోగో విషయంలో కీలక సూచన చేశారు. "పంటలకు సంకేతంగా ఆకుపచ్చ రంగు.. సాగునీటికి సంకేతంగా నీలం రంగును వాడాలి. అందులో తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిబింబించేలా లోగోను తీర్చిదిద్దాలి" అని అప్పట్లో ఆదేశించారు. ఆ మేరకు చూడముచ్చటైన లోగోను రూపొందించినట్లు తెలిసింది. భూభారతి పోర్టల్‌లో 'తెలంగాణ రైజింగ్' లోగోను కూడా అప్‌లోడ్ చేస్తారని సమాచారం. భూభారతితోపాటు.. హౌసింగ్, వేసవి నేపథ్యంలో తాగునీటిపై సోమవారం మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం సమావేశం కానున్నారు.

# రాళ్లేద్దాం..

గత వారంలో ఒకే రోజున జగన్ హిందూ ధర్మ పరిరక్షకుడంటూ సోషల్ మీడియాలో 40కి పైగా పోస్టులు ప్రత్యక్షమయ్యాయి. వైసీపీ నేతలు ఓవైపు హిందువులపైకి క్రైస్తవులను రెచ్చగొడుతూనే.. మరోవైపు ప్రభుత్వం పట్ల హిందువులలో వ్యతిరేకత కలిగించేలా ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే టీటీడీ గోశాలలో మూడు నెలల్లో వంద గోవులు మరణించాయని ఆ పార్టీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ కూడా అయిన భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన కొత్తలో అనంతపురం జిల్లా హనకనహాళ్‌లో రాములోరి రథానికి టీడీపీ నేతలు నిప్పంటించారంటూ వైసీపీ సోషల్ మీడియా విపరీతంగా ప్రచారం చేసింది. గ్రామస్థులు గుర్తించడంతో వ్యవహారం సద్దుమణిగేలా టీడీపీ పెద్దల మంతనాలు చేశారంటూ అసత్యాలు వ్యాపింపజేసింది. చివరకు పోలీసుల విచారణలో వైసీపీ కార్యకర్త ఈశ్వర్ రెడ్డి ఈ పని చేశారని తేలింది. అతడ్ని అరెస్టు చేశారు. టీటీడీ గోశాలలో 3 నెలల్లో 100 గోవులు చనిపోయాయంటూ తాజాగా వైసీపీ విష ప్రచారం చేసింది. జగన్ రోత పత్రిక దీన్ని రక్తి కట్టించింది. 3 నెలలుగా ఆవులు మరణిస్తుంటే జగన్ పత్రికలో ఎందుకు రాయలేదు? ఈ విషయాన్ని ఎందుకు కనిపెట్టలేకపోయింది? స్థానిక వైసీపీ నేతలు ఎందుకు మాట్లాడలేదు?ఇప్పుడే విషయం తెలిసినట్టుగా వైసీపీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ప్రెస్‌మీట్‌లో హడావుడి చేశారు. గోశాలలో 100 ఆవులు మరణించాయని చెబుతూ, సాక్ష్యంగా ఫొటోలు కూడా చూపించారు. అయితే, ఆయన చూపించిన పలు ఆవుల కళేబరాల ఫొటోలు టీటీడీ గోశాలకు సంబంధించినవి కావు. ఎక్కడెక్కడివో ఫొటోలు చూపించి నమ్మబలికే ప్రయత్నం చేశారు. ప్రభుత్వ ప్రతిష‘ను దెబ్బతీయడంతో పాటు విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ కుట్ర చేసిందనే విమర్శలు వస్తున్నాయి.

**ఆసాంతం కుట్రలు, అబద్ధాలే** ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా వైసీపీ కుట్రలు, అబద్ధాలనే నమ్ముకుంది. 2019 ఎన్నికల ముందు అప్పటి టీడీపీ ప్రభుత్వంపై ఎన్నో అసత్యాలు ప్రచారం చేసింది. కుల, మత, ప్రాంతాలపరంగా చీలికలు తెచ్చేందుకు యత్నించింది. సీఎం అయ్యాక కూడా జగన్ తీరులో మార్పు రాలేదు. ఎన్నో అబద్ధాలు చెప్పారు. మూడు రాజధానులంటూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టాలని చూశారు. ముద్రగడ, హరిరామజోగయ్యను అడ్డం పెట్టుకుని కుల విద్వేషాలకు కుట్రలు చేశారు. వైసీపీ అసలు స్వరూపాన్ని తెలుసుకున్న ప్రజలు 2024 ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించారు. ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారు. అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేస్తున్న జగన్ మళ్లీ ఫేక్ ప్రచారం మొదలు పెట్టారు. శాంతిభద్రతల నిప్పు రాజేసి రాష్ట్రాన్ని రావణకాష‘ం చేయాలని చూస్తున్నారు. గత అనుభవాల దృష్ట్యా ప్రభుత్వం ఇలాంటి ప్రచారానికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరముంది. ప్రజలకు వాస్తవాలను వివరించి అప్రమత్తం చేయాలి.

**అంబేద్కర్ సెంటిమెంట్‌తో ఆటలు** ఇటీవల తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గంలో అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేశారని, ప్రభుత్వం శాంతిభద్రతలను గాలికొదిలేసిందంటూ వైసీపీ సోషల్ మీడియా హోరెత్తించింది. కానీ పోలీసుల విచారణలో వైసీపీ నాయకుడే ఈ పని చేశారని తేలింది. పోలీసులు సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా గుర్తించి అరెస్టు కూడా చేశారు. ఏలూరు జిల్లా భీమడోలు మండలం పొలసానిపల్లిలో ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి గుర్తుతెలియని వ్యక్తులు చెప్పుల దండ వేసిన ఘటన జరిగింది. దీనిపై పోలీసులు విచారణ చేస్తున్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి నేపథ్యంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు జరిగే అవకాశం ఉందని ప్రభుత్వానికి ముందే సమాచారం ఉంది.

**ఎస్సీ వర్గీకరణపై గప్‌చుప్** రాజీవ్ రంజన్ మిశ్రా సారథ్యంలోని ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా మార్చిలో రాష్ట్ర కేబినెట్ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపింది. దానిపై ఇప్పటి వరకు నేరుగా స్పందించని వైసీపీ దొంగచాటుగా మతం పేరుతో, అంబేద్కర్ సెంటిమెంట్‌తో ఎస్సీలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తోంది.

**వక్ఫ్ బిల్లుపై దొంగాట** వక్ఫ్ సవరణ బిల్లు సందర్భంగా వైసీపీ ద్వంద్వ వైఖరి పాటించింది. ఎన్డీయేకు బలమున్న లోక్‌సభలో ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు వైసీపీ ప్రకటించింది. కానీ ఎన్డీయేకు సంఖ్యాపరంగా తక్కువ మంది ఉన్న రాజ్యసభలో మాత్రం విప్ జారీ చేయకుండా దొంగాట ఆడింది. ఎన్డీయే కూటమి లేకున్నా వైసీపీ వక్ఫ్ బిల్లు విషయంలో లోక్‌సభలో ఒకలా, రాజ్యసభలో మరోలా వ్యవహరించింది.

# అంబేడ్కర్ తాత్త్వికతకు ఆనాటి కవితాభాష్యం

జాతీయోద్యమం, తదనంతర వామపక్ష, విప్లవోద్యమాల నేపథ్యంలో వెలువడిన కవిత్వంలో మహాత్మా గాంధీ, కారల్ మార్క్స్, లెనిన్, మావోల ప్రభావం ప్రగాఢంగా కనిపిస్తుంది. ఈ దిశగా కొంత పరిశోధన జరిగింది. ఆధునిక సాహిత్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రభావం గురించి సమగ్ర చర్చ జరగాల్సిన అవసరముంది. సమకాలీన సంక్లిష్ట సందర్భానికి ఈ చర్చ దారిదీపంలా వెలుగునిస్తుంది. రాజ్యాంగ నైతికత దిశగా సృజనకారులు దృష్టి సారించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది. ఆది ఆంధ్ర ఉద్యమం నుండి ఈనాటి దళిత ఉద్యమం వరకూ వెలువడిన వందేళ్ల సాహిత్యంలో అంబేద్కర్ స్ఫూర్తిని విశ్లేషిస్తేనే తెలుగు విమర్శ పరిపుష్టమవుతుంది. కుసుమ ధర్మన్న నుండి ఈనాటి దళిత కవుల వరకూ ఎంతోమంది అంబేద్కర్ ఆశయాలను సముచితంగా కవిత్వీకరించారు. అంబేద్కర్ తాత్త్వికతను శ్వాసగా ఏకైక ధ్యాసగా భావించి ప్రభావశీలమైన కవిత్వం, పాటలు రాసిన ప్రజాకవి రావూరి ఏకాంబరం. నిబద్ధుడైన 'భీమ' కావ్యకర్తగా కార్యకర్తగా అణగారిన వర్గాల్లో ఏకాంబరం అనంత చైతన్యాన్ని కలిగించాడు. అంబేద్కర్ సిద్ధాంతాన్ని 'సిరానిష్టం' చేసుకొన్న ప్రజాకవి రావూరి ఏకాంబరం, కృష్ణా? జిల్లా పామర్రు సమీపంలోని నల్లకుంట గ్రామంలో 1924 సెప్టెంబర్ 24న జన్మించాడు. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. మాల సామాజిక వర్గానికి చెందిన కుటుంబంలో పుట్టిన ఏకాంబరం ఎంతో కష్టపడి కాకినాడ పిఆర్ కళాశాలలో డిగ్రీ విద్యను అభ్యసించాడు. హైదరాబాద్‌తో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన పౌర సంబంధాల అధికారిగా 20ఏళ్ళ సేవలందించాడు. గన్నవరం శాసన సభ్యుడిగా షెడ్యూల్ కాస్ట్ ఫెడరేషన్ పార్టీ నుండి పుచ్చలపల్లి సుందరయ్యపై పోటీ చేసి ఓడిపోయాడు. అంబేద్కర్ అడుగుజాడల్లో మడమ తిప్పకుండాసాగిపోయిన ఈ ధన్యజీవి 2001 ఏప్రిల్ 21న తుది శ్వాస విడిచాడు. విజయవాడ, గుడివాడ ప్రాంతాల్లో 1944లో జరిగిన బహిరంగ సభల్లో అంబేద్కర్ ఆంగ్ల ప్రసంగాన్ని తెలుగులోకి అనువాదం చేసిన ఏకాంబరం, ఆ మహా నాయకుని దృష్టిని ఆకర్షించాడు. ఈ సందర్భంలోనే ఏకాంబరం రాసిన "డాక్టరో అంబేద్కరా! నీ నాయకత్వం లోకమెల్లను మేలు కొల్పెను" అనే పాట ఉభయ గోదావరి జిల్లాల్లో 'భీమ' మంత్రమై మారుమోగింది. "ఇంత పెద్ద విశాలదేశము/ సెంటు భూమి మాకు లేదు/ కసవు గుంటలే కాపురాలు/ జోరుగా పెనుగాలి వీచెను/ బోరుమని జడివాన కురిసెను/ కూలి నాలి జనాళి కొంపలు/ కూలిపోతే కష్టమెవరికి/ మాలవాడని మాదిగోడని మారు పేరు చండాలుడాయని/ మాల మాదిగ లేకమైతే మారిపోదా కాలచక్రం" అంటూ లయాన్వితంగా సాగే ఈ పాటకు నేటికీ ప్రాసంగికత ఉంది. చోడగిరి చంద్రరావు వందలాది సభల్లో ఈ పాటను ఆలపించి, ప్రజలను ఉర్రూతలూగించాడు. ఈ పాట విని అంబేద్కర్ ఆనంద పరవశుడై కన్నీరు పెట్టుకున్నాడని పొనుగుమట్ల విష?మూర్తి తన పరిశోధనా గ్రంథంలో రాశాడు. రావూరి ఏకాంబరం ఆశు కవి. ప్రజాసమూహంలో పర్యటించే క్రమంలో సందర్భానుసారంగా ఆశువుగా, భావగర్భితంగా ఎన్నో పద్యాలు, పాటలు ఆలపించేవాడు. 1944 నుండి 1980 వరకూ ఏకాంబరం ఎన్నో పద్యాలు, పాటలు రాశాడు. వీటిలో చాలావరకు పత్రికల్లో ప్రచురితం కాకపోయినప్పటికీ పాత తరం అంబేద్కరీయుల గుండె గొంతుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. 1984లో రావూరి ఏకాంబరం సాహితీ ప్రచురణ కమిటీ ఏర్పడి ఆయన పద్యాల్లో కొన్నింటిని సేకరించి 'అంబేడ్కరో సమర సింహ' పేరుతో పద్యకవితల సంకలనాన్ని ప్రచురించారు. 46 పద్య కవితలున్న ఈ సంకలనం ఎంతో విలువైనది. జస్టిస్ కొత్తపల్లి పున్నయ్య, బొజ్జతారకం విశ్లేషణాత్మకమైన ముందు మాటలు రాశారు. ఆంధ్ర ప్రాంతంలో అంబేద్కర్ పర్యటించడానికి మూలకారకుడైన నందనార్ హరికి ఈ గ్రంథాన్ని అంకితం చేశాడు కవి. అంబేద్కర్ ఔన్నత్యాన్ని, ఆయన బహుముఖీన ఉద్యమ కార్యాచరణ ఆవశ్యకతను, దేశ పునర్నిర్మాణానికి అవసరమైన సాంస్కృతిక విలువలను ఈ కావ్యం ద్వారా ఏకాంబరం చాటిచెప్పాడు. "నీ మహోజ్వల నిరుపమ నిర్విరామ/ సర్వతోముఖ విప్లవ సమర జ్వాల/ సమతకు పునాది వేసెను భీమ రాయ! భావ విప్లవ సామ్రాజ్య సార్వ భౌమ" అంటూ, నాలుగు దశాబ్దాల పాటు సాగిన అపూర్వమైన అంబేద్కర్ పోరాటాన్ని నాలుగు పాదాల్లో ఏకాంబరం సముచితంగా పద్యీకరించాడు. "దేశభక్తుడెవడొ, దేశద్రోహియెవడొ/ గతచరిత్ర తవ్వి కథలు చెప్పి" పాలకులకు అంబేద్కర్ దిక్సూచిగా నిలిచాడని ఈ కవి నిర్ధారించాడు. కులం, మతం, సంస్కృతి, భగవద్గీత, ప్రజాస్వామ్యం, బ్రాహ్మణవాదం, ప్రతిభ, గాంధీతత్త్వం, రిజర్వేషన్లు, కులాంతర వివాహాలు తదితర అంశాలను అంబేద్కర్ ఆలోచనల వెలుగుల్లో ఈ కవి నిర్వచించాడు. వాటి చుట్టూ రాజకీయ రహస్యాలను బట్టబయలు చేశాడు. ఈ పద్య కవితా సంపుటి అంబేద్కర్ తాత్త్వికతకు ఒక సాహిత్య మేనిఫెస్టోలాగా, రావూరి ఏకాంబరం నిశిత విమర్శనా శక్తికి అక్షర దర్పణంలా కనిపిస్తుంది. నిష్ఠూరమైన నిజాలను, కఠినమైన వాస్తవాలను, ఆచరణ యోగ్యమైన సామాజిక సత్యాలను తన పద్యాల ద్వారా కవి తేటతెల్లం చేశాడు. "బోధిసత్త్వుపైన పోటీగా బ్రాహ్మణుల్/ మాంస భక్షణమును మానివేసి/ మాంసభక్షకులని" (గో మాంస భక్షణ) అంటరాని ప్రజలను వెలివేశారని బౌద్ధానికి వ్యతి రేకంగా రగిలిన అలనాటి కుహనావ్యూహాలను కవి తెలియ పరిచాడు. 'పీడిత జననేత భీమరాయ!', 'భీమరాయ అంబేడ్కరో సమరసింహ!' లాంటి మకుటాలతో శతక శైలిలో ఏకాంబరం ఈ కావ్యాన్ని రచించాడు. 'విశ్వకళ్యాణదాయక', 'విప్లవాలరేడ', 'దళిత సాహితీ విధాత', 'నవ్య బౌద్ధధర్మ కావ్యశిల్పి' లాంటి ఔచితీమంతమైన విశేషణాలు అంబేద్కర్ అసాధారణ మూర్తిమత్వానికి నిదర్శనంగా కనిపిస్తాయి. ప్రాచీన, ఆధునిక సాహిత్యధోరణులపై ఏకాంబరం కన్నెర్ర జేశాడు. బాస, కాళిదాస, వ్యాస, వాల్మీకులు వస్తుపరంగా ఒకే మూస పద్ధతిలో కావ్య రచన గావించారని, "బ్రాహ్మణాధిక్యమున్, బ్రాహ్మణోద్ధరణ మున్ బోధించు గ్రంథాలు" (వ్యాసాదులు) రాసారని తద్వారా "బ్రాహ్మణేతరులను మానసిక బానిసలుగా" మార్చి వేశారని ఏకాంబరం తీవ్రంగాఆరోపించాడు. "పాలు బోసి పెంచు పాడు సాహిత్యము/ మూఢ నమ్మకాలు ముదిరి పోవ" అంటూ అంధవిశ్వాసాలను పోషించేది పాడు సాహిత్యమని కవి త్రోసిపుచ్చాడు. సాహిత్యాన్ని మలుపు తిప్పిన అభ్యుదయ రచయితల సంఘం, విప్లవ రచయితల సంఘం పరిమితులను సాహసోపేతంగా ప్రశ్నించాడు. సాహిత్యంతో సమరభేరి మోగించిన ప్రగతి శీల రచయితలకు "దండెత్త కులముపై దమ్ములు లేవని" వాదించాడు. "అడ్డుగోడ కులము, అడ్డమస్పృశ్యత/ వర్గదృష్టి జంపు, ప్రగతి జంపు/ అడ్డుగోడ మరిచి అరచెదరేలరా!" (అరసం, విరసం) అంటూ కుల మనే అడ్డు గోడలు కూల్చకుండా విప్లవం విజయవంతం కాదని చెప్పిన అంబేద్కర్ దృష్టితో ఏకాంబరం రచయితలను నిరసించాడు. "మార్క్సును స్మరి యించు, మావోను స్మరియించు/ పిల్లి మొగ్గలేయు కుల మడ్డు పడగానే" అని మేధావుల వైఖరిని దుయ్యబట్టాడు. "పిట్సుబర్గులోన వెంకన్న ప్రతిమను/ దర్శనంబు చేసి పరవశించు/ శ్రీశ్రీయా మార్క్సిస్టు?" అని మహాకవిని కూడా నిలదీశాడు. దళితేతరులు అంబేద్కర్ స్మారక సభలను, వైశ్యేతరులు గాంధీ సభలను, కమ్మజనేతరుల్ త్రిపురనేని రామస్వామి చౌదరి స్మారక సభలను నిర్వహించినపుడే విశ్వ సోదర భావము వెల్లివిరుస్తుందని ఈ కవి పిలుపునిచ్చాడు. దళిత విద్యావంతులు, మేధావులు తమ జాతి లోని నిరుపేదల, నిరక్షరాస్యుల ఉద్ధరణకు ఏమాత్రం పాటుపడటం లేదని చివరి దశలో అంబేద్కర్ బాధపడ్డాడు. "దళిత మేధావులు దాసానుదాసులైరి/ దళిత మేధావులు దండగ సరుకైరి, దళితుల తెగనమ్ము త్రాష్టులైరి" అంటూ ఏకాంబరం విమర్శించాడు. దళిత ప్రతినిధులు పాలక 'పార్టీల పాలేర్లు'గా మారిపోతున్నారని ఆవేదన చెందాడు. ఈ మేధావులు దండకమ్ములు







మాని, దళితుల చరిత్రను వెలికి తీయాలని, దాస్యభాష్యాలు మాని సూటిగా సత్యాలు తెలియచెప్పాలని హితవు పలికాడు. "నీవు పెట్టిన భిక్షకు నిజము తండ్రి! కుక్క మూతి పిందెలు కాచెనకట! అని కవి వాపోయాడు." "దాస్య జాడ్య జనిత దౌరాగ్య శేఖరుల్" అని తన జాతి జనులను ఆగ్రహంగా నిందించాడు. "సిద్ధాంతములు నాస్తి, రాద్ధాంతములు జాస్తి/ సిగపట్లు జాస్తయ్యె సిగ్గులేక/ స్వార్థ ప్రయోజనాల్, బహునాయకత్వాలతో" అంబేద్కరీయులే అంబేద్కరీయులకు ఆగరశేత్రువులగా మారుతున్నారని ఆత్మ విమర్శ దృక్కోణంలో నుండి ఆరోపించాడు. బహుజనులకు మాల మాదిగలన్న చులకన అని, పై కులాలకు వీరు పచ్చి బానిసలని, కులపిశాచిని కూల్చంగా కలిసి రావాలని బహుజనులకు కవి పిలుపు చెప్పాడు. "మతకలహాలలో మృతి చెందు బహుజనుల్/ అగ్రకులోన్మాదులాదరికె రారు" అని మతకలహాల్లోని హింసను వ్యతిరేకించాడు. ప్రత్యేకంగా తెలుగు భాషా సాహిత్యాలను, వ్యాకరణాన్ని అధ్యయనం చేయనప్పటికీ ఏకాంబరం ప్రతిభావంతంగా పద్య రచన చేశాడు. పంచమాత్రా గణాల ప్రయోగంతో అలవోకగా సీస పద్యాలను పాఠకుల హృదయ క్షేత్రాల్లో కదం తొక్కించాడు. ప్రజాకవుల పాటల్లా వ్యవహారిక భాషలో ఆటవెలది, తేటగీతి పద్యాలను తీర్చిదిద్దాడు. కావ్య శిల్పానికి ప్రాధాన్యత నివ్వకుండా జనజాగృతియే ధ్యేయంగా, అంబేద్కర్ ఆశ యాల ప్రచారానికి, దళిత చైతన్యానికి వాహికగా పద్యాన్ని మలుచుకున్నాడు. నిశిత భావ ప్రకటనకు యతి ప్రాసలు ప్రతిబంధకమైన సందర్భంలో ఛందో నియమాలను కూడా ధిక్కరించాడు.

# పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు లభిస్తుంది



**ఎం.పి టిక్కెట్ కోసం ప్రయత్నిస్తునప్పుడు బీ.టి నాయుడి ప్రోత్సాహం మరువలేనిది**

**కురువలకు కర్నూలు పార్లమెంటు సీటు ఇస్తున్నట్లు మొదట తనకు చెప్పింది బీ.టి నాయుడే**

**బీ.టి నాయుడు సన్మాన కార్యక్రమంలో ఎం.పి బస్తిపాటి నాగరాజు**

కర్నూలు పల్లె వెలుగు.....పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. రెండవ సారి ఎం.ఎల్.సీ గా ప్రమాణ స్వీకారం చేసిన బీ.టి నాయుడికి ఉమ్మడి కర్నూలు జిల్లా టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో నగరంలో ని జిల్లా పరిష్యత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సన్మాన సభ లో రాష్ట్ర మంత్రి టీ.జి భరత్ తో కలిసి ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు ఎం.ఎల్.సీ బీ.టీ నాయుడిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు... అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీలలో లేని విధంగా ఒక్క తెలుగుదేశం పార్టీలో నే నాయకులు, కార్యకర్తలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు...తాను ఎం.పి టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్న సమయంలో బీ.టి నాయుడు తనను ఎంతగానో ప్రోత్సాహించారన్నారు... కర్నూలు పార్లమెంట్ టిక్కెట్ కురువలకు ఇస్తున్నట్లు మొదట తనకు చెప్పింది బీ.టి నాయుడేనని తెలిపారు..పార్టీ అధికారంలో లేని సమయంలో జిల్లా అధ్యక్షుడిగా బీ.టి నాయుడు పార్టీని బలోపేతం చేశారన్నారు.. ఇక బీ.టి నాయుడు పార్టీకి చేసిన సేవలను గుర్తించి సీ.ఎం చంద్రబాబు ఎం.ఎల్.సీ గా రెండవ సారి అవకాశం ఇవ్వడం ఆనందంగా ఉందన్న ఎం.పి, రానున్న రోజుల్లో ఆయన మరిన్ని ఉన్నతమైన పదవులను



అధిరోహించాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో పత్తికొండ ఎం.ఎల్.ఏ కె.ఈ శ్యామ్ కుమార్, ఆదోని ఎం.ఎల్.ఏ పార్థసారథి, కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు తిక్కారెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, మాజీ మంత్రి కె.ఈ ప్రభాకర్, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ లు,వివిధ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# పక్షులు మానవునికి జీవన గమనం నేర్పుతాయి.

మంత్రాలయం ఏప్రిల్ 13 (పల్లె వెలుగు ప్రతినిధి) పమనక్షులను కాపాడటం మనకర్తవ్యం అంటారు భారతదేశ పక్షిశాస్త్ర పితామహుడు సలీంఅలీ. జీవపరిణామక్రమంలో ఉదవించిన అదుతే జంతుజాలమే పక్షులు. ఈస ృష్టిలో పక్షులది ఒక ప్రత్యేకమైన స్థానం. ప్రక ృతికి అందాన్ని, మానవాళికి జీవవైవిధ్యంతో పాటు ఆనందాన్ని అందిస్తాయి. భూమిపై జీవితం యొక్క గొప్ప ఆనందాలలో పక్షుల గానం ఒకటి' అంటారు ప్రముఖ ప్రక ృతి ప్రేమికుడు రాబర్ట్ లింద్. వీటి జీవన విధానం మనిషికి సహనాన్ని, శ్రమను, స్వేఛనే నేర్పుతాయి. పక్షులు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలకమైన పాత్ర పోషిస్తాయి. పక్షులు పర్యావరణం మధ్య ఉన్న అవినాభావ సంబంధం మానవాళి మనుగడకు అత్యంత ముఖ్యమైనది. వ్యవసాయంలో కీలకమైన పాత్ర వహిస్తాయి. పంటలకు హానిచేసే, కీటకాలను, పురుగులను తినడం ద్వారా తెగుళ్లు రాకుండా పరోక్షంగా పంటలను రక్షిస్తాయి. పువ్వుల్లోని పుప్పొడిని ఒకచోటు నుండి మరోచోటుకు తీసుకువెళ్లి పునరుత్పత్తికి సహాయపడతాయి. విత్తనాలను వ్యాప్తి చేయడంలో సహాయపడటం ద్వారా అడవుల పెరుగుదలకు సహకరిస్తాయి. చనిపోయిన జంతువులను తినే రాబందు వంటి పక్షులైతే పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచడంలోనూ సహాయపడతాయి.అందుకేపక్షులువ్యవ సాయా నికి," పర్యావరణం' సహజత్వానికి" మిత్రులు' అంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే, పక్షులు మానవాళికి అవసరమైన ఆహార గొలుసులో ముఖ్యమైన భాగంగా ఉంటూ పర్యావరణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ ప్రాముఖ్యతను వివరిస్తూ 'ప్రతిదీ మరొకదానితో ముడిపడి ఉంది' అంటారు. పర్యావరణంలోని ఈసంక్లిష్ట మైన సంబంధాలలో పక్షులు ఒక ముఖ్యమైన బంధం. పక్షులు, మూగజీవాలు కళ్లముందే చనిపోతున్నా పెద్దగా పట్టించుకోరు చాలామంది. కానీ ఓపక్షి ప్రాణాలు కాపాడేందుకు స్వయంగా జడ్జి, కలెక్టర్ రంగంలోకి దిగారు. కన్నూరు జిల్లా, ఉల్లిక్కల్ పంచాయతీ పరిధిలోని మూసేసిన ఓటెక్స్టైల్ షాపు గ్లాస్ ప్యానెల్లో ఓపక్షి చిక్కుకుంది. ఆప్యానెల్లో నుంచి బయట పడేందుకు శతవిధాలా ప్రయత్నిస్తుంది. కానీ సాధ్యం కాలేదు. పక్కన ఉన్న షాపుల వాళ్లు చూసినా కాపాడలేని పరిస్థితి. బిజినెస్ పార్ట్నర్స్ మధ్య ఏర్పడిన వివాదం కారణంగా ఆషాపును కొన్ని నెలల క్రితం కోర్టు సీజ్ చేసింది. షాపు తెరవాలంటే, కోర్టు అనుమతి తీసుకోవాల్సిందే. ఇందుకోసం జిల్లా కలెక్టర్, ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు కూడా రంగంలోకి దిగారు. దీనిపై స్పందించిన జడ్జి నేరుగా ఘటనా స్థలానికి చేరుకున్నారు. షాపును తెరిపించి, మూడు రోజుల పాటు గ్లాస్ ప్యానెల్లో చిక్కుకున్న పక్షిని ప్రాణాలతో కాపాడారు. ఆపక్షి స్వేఛగా గాల్లోకి ఎగిరిపోయింది. అయితే, పక్షుల మనుగడ నేడు ప్రమాదంలో పడింది. ఈ ఒక్క పక్షినైతే రక్షించ గలిగారు. కానీ పట్టణీకరణ, అడవుల నిర్మూలన, కాలుష్యం, వ్యవసాయంలో రసాయనాల వినియోగం వల్ల పక్షుల ఆవాసాలు తగ్గి పోతున్నాయి. ఆహారం లభించక, విషపూరితమైన వాతావరణంలో జీవించలేక అనేక పక్షిజాతులు అంతరించి



పోయే ప్రమాదం ఏర్పడింది. అభివ ృద్ధి క్రమం అంతా ప్రక ృతి హక్కుల ఉల్లంఘనే అంటారు పర్యావరణ కార్యకర్త సత్యశ్రీనివాస్. ఆధునిక సాంకేతికత అభివ ృద్ధి వల్ల పక్షుల మనుగడకు తీవ్రమైన నష్టం వాటిల్లుతోంది. సెల్టవర్ల నుంచి వచ్చే రేడియో తరంగాలు వీటిపై తీవ్రప్రభావం చూపుతున్నాయి. పక్షుల సంఖ్య తగ్గిపోవడం కేవలం ప్రక ృతికి జరిగే నష్టం మాత్రమే కాదు, ఇదిమానవాళి మనుగడకు కూడా పెను ముప్పుగా మారుతున్నది. పక్షులు, పర్యావరణం మనకు వారసత్వంగా లభించిన సంపద. ఈసంపదను కాపాడు కోవడం ద్వారానే భవిష్య తరాలకుసురక్షితమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించగలం. పక్షులను కాపాడటం అంటే, ప్రక ృతిని కాపాడటం. ప్రక ృతి లేని జీవితం అసంభవం. చిన్నచిన్న చర్యలే పెద్ద మార్పులకు నాంది పలుకుదాం అన్నట్లుగా కలెక్టర్, జడ్జి మాదిరిగా, పర్యావరణ పరిరక్షణకు మనంవేసే ఒక్కఅడుగే పెద్ద మార్పునకు దారితీస్తుంది.

# సంవత్సరాలు ఓపిక పట్టాను. కానీ తప్పని పరిస్థితుల్లో విడాకులు తీసుకోవలసి వచ్చింది.



సంవత్సరాలు ఓపిక పట్టాను. కానీ తప్పని పరిస్థితుల్లో విడాకులు తీసుకోవలసి వచ్చింది. అయినా నా కొడుకుని నా దగ్గరే ఉంచుకున్నాను. అందుకోసం కోర్టులో రెండేళ్లు పోరాడాను. అయినా సరే వాడి విషయంలో నేను ఓడిపోయాను. వాణి? సరిగ్గా పెంచలేకపోయాను. సింగిల్ పేరెంట్ జీవితం ఈ సమాజంలో చాలా కష్టం. ఉద్యోగం చేసే ఒంటరి స్త్రీకి ఈ సమాజంలో ఎన్నో సమస్యలు ఎదురవుతాయి. ఆమెకు కుటుంబం, సమాజం ఎవ్వరూ సహాయం చెయ్యరు' అని బాధతో ప్రమద్వర అంది. 'మేడం! మీ అబ్బాయి శ్రీహర్ష ఆత్మహత్యకు అతని స్నేహితుడు రాజేష్ కారణమనీ మీరు పోలీసులకు చెప్పారు. పోలీసులు కూడా కేసుని పరిశోధించి, అతన్ని అరెస్ట్ చేసారు. కానీ నిన్న ఆ కుర్రవాడు కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం మీకు తెలుసా?' అని అడిగాడు రవి. అతని మాటలకు ప్రమద్వర ఆశ్చర్యపోయి 'నాకు ఆ విషయం తెలియదు. అయినా వాడి వల్లే నా కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడు. వాడి తల్లిదండ్రులు కూడా విడాకులు తీసుకున్నారు. వాడే నా కొడుకు శ్రీహర్షకు మద్యం, మత్తు పదార్థాలు అలవాటు చేసాడు. వాడివల్లే మావాడు చెడు అలవాట్లకు బానిసై, డిప్రెషన్కి లోనై చనిపోయాడు. మరి వాడెందుకు చనిపోయాడో నాకు తెలియదు' అంది ప్రమద్వర. 'మేడం! వారం క్రితం ఆ రాజేష్ని నేను జైల్లో కలిసాను. అతను 'మీ అబ్బాయి శ్రీహర్ష హత్యకూ, తనకూ ఏ సంబంధం లేదనీ, పైగా తాను మీ అబ్బాయికి ధైర్యం చెప్పేవాడిననీ! నాతో చెప్పాడు. అతని మాటలు మీరు నమ్ముతారా? ఆ విషయం తెలుసుకునేందుకే నేనొచ్చాను' అనీ చెప్పాడు రవి. 'ఆ అబ్బాయి చనిపోయాడు. కాబట్టి ఇప్పుడు ఆ వివరాలన్నీ అనవసరం. జరిగిన ఘోరం ఎలాగూ జరిగిపోయింది. బతికున్నప్పుడే మనిషి యొక్క మంచి చెడులు గురించి ఆలోచించాలి. పోయిన తరువాత అవి అనవసరం. అతను ఏ కారణం వల్ల చనిపోయినా అతని తల్లి కూడా నాలాంటి ఓ తల్లే. నాలాగే ఆమె కూడా కడుపుకోతకు గురైన ఓ మహిళ. పిల్లలు ఎలాంటి వారైనా వాళ్ళ మంచినే కోరుకుంటుంది తల్లి. కాబట్టి నేను రేపు వెళ్ళి ఆమెను పరామర్శిస్తాను. నాలాంటి కడుపుకోత ఏ తల్లికీ రాకూడదు' అంది ప్రమద్వర. చివరగా మీరు సమాజానికి ఏం చెప్పదల్చుకున్నారు?' అని అడిగాడు రవి. 'తల్లిదండ్రులు చేసే తప్పులకు పిల్లలు బలి అవుతున్నారు. పిల్లల ఆత్మహత్యలకు మూలకారణాలు తెలుసు కోవాలి. అమ్మాయిలతో ప్రేమలు, మద్యం, మత్తు పదార్థాల అలవాట్లు తదితర కారణాలతో వాళ్ళు డిప్రెషన్కి లోనై, ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ చాలామంది నిపుణులు చెబుతున్నారు. వీటితో పాటు తల్లిదండ్రుల మధ్య గొడవలు%గా% అన్నీ సరిగ్గా ఉంటే పిల్లలు ఎలాంటి చెడు అలవాట్లకు లోనవ్వరు, ఆత్మహత్యలు చేసుకోరు. కాబట్టి ఈఆత్మహత్యల సమస్యలకు తల్లివేళ్లు సమాజంలోనే ఉన్నాయి. సమాజమనే ఆచెట్టు బాగుంటే నూరేళ్ళ పాటు పచ్చగాకళకళలాడుతూ ఉంటుంది! అంది ప్రమద్వర. తర్వాత అక్కడ నుంచి రవి బయటకొచ్చాడు. కానీ ప్రమద్వర అన్న 'తల్లి వేళ్ళు' అన్న మాట అతని చెవుల్లో మార్మోగుతూనే వుంది.

# నేర ప్రవృత్తిని మానుకొని సమాజంలో మంచి పౌరులుగా జీవించాలి

**-రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న నంద్యాల జిల్లా పోలీసులు**

**-చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవు**



నంద్యాల క్రైమ్. ఏప్రిల్ 13 . (పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ,శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లాలోని పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.జీవనోపాధికి వారు చేస్తున్న వ ృత్తులపై ఆరా తీశారు.నిరంతరం మీ కదలికలపై నిఘా ఉంటుందని పోలీస్ అధికారులు తెలియజేశారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవ ృత్తిని మానుకొని సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,ఎవరైనా పోలీస్ వారి సూచనలను బేఖాతరు చేసిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.



# నేర నియంత్రణే లక్ష్యంగా క్రైమ్ ప్రోన్ ఏరియాల పై డ్రోన్ కెమెరాలతో నిరంతరం నిఘా





నంద్యాల క్రైమ్. ఏప్రిల్ 13 . (పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో క్రైమ్ ప్రోన్ ఏరియా ల పై నిరంతరం నిఘా ఏర్పాటు చేసి నేరాలకు అడ్డుకట్టు వేస్తున్న జిల్లా పోలీసులు.నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో నేషనల్ హైవే చుట్టుప్రక్కల ఉన్న నిర్మానుష్యమైన ప్రదేశాల్లో డ్రోన్లు నిఘా ఏర్పాటుచేసి, అసాంఘిక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డు కట్టు వేస్తున్నారు.గంజాయి వినియోగం, పేకాట శిబిరాలు, నాటుసారా తయారీ,బహిరింగ ప్రదేశాల్లో మద్యం సేవించి న్యూసెన్స్ స ృష్టించిన వారిపై, ఈవిటిజింగ్, చైన్ స్నాచింగ్ మొదలగు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అరికట్టేందుకు ప్రత్యేక చర్యలను డ్రోన్ లతో చేపడుతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై కేసులు నమోదు చేయడం,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా హెచ్చరించారు.

# ఏప్రిల్ 14 వ తేదీ సోమవారం నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం రద్దు

**-జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా**



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 13 . (పల్లె వెలుగు ):ఏప్రిల్ 14 వ తేదీన (సోమవారం) భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ అంబేద్కర్ జయంతి సందఠరేగా (ప్రభుత్వ సెలవు దినం) " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమానికి రావొద్దని తెలిపారు.జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు



కర్నూలు పల్లె వెలుగు .. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలోని పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు.. సీతారాముల కల్యాణం వేడుకల్లో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు, స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం పంచముఖి ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు.. ఎం.పి వెంట గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.**



కర్నూలు పల్లె వెలుగు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవ ృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**చింతా సురేష్ బాబు జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్**



కర్నూలు పల్లె వెలుగు. వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు అన్నారు. ఆదివారం కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామం ఆటో స్టాండ్ సమీపాన జనసేన పార్టీ కల్లూరు మండల అధ్యక్షులు యాసపోగు బజారి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఉమ్మడి కర్నూలు జనసేన పార్టీ జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన కల్లూరు మండల అధ్యక్షులు బజారి ని చిన్నటేకూరు గ్రామ జన సైనికులను అభినందించారు. గత 8 సంవత్సరాలుగా చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ టీ మంజునాథ్ , ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు , జనసేన నాయకులు సుబ్బయ్య, రామచంద్రుడు, లక్ష్మన్న, హుస్సేన్, షబ్బీర్, రంగస్వామి, శివ, టి రాజు, అంజి తదితరులు పాల్గొన్నారు.



# వాక్ఫ్ బోర్డు సవరణ బిల్లు కు వెతిరేకం ముస్లింల నిరసన ర్యాలీ




అనంతపురం అర్బన్ ఏప్రిల్ 13 పల్లె వెలుగు అనంతపురం పట్టణంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకోవచ్చిన వాక్ోబోర్డు సవరణ బిల్లు కు ముస్లిం లు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాక్ో బోర్డు సవరణ బిల్లు ను కేంద్రం వెంటనే వెనక్కి తీసువాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నగర మేయర్ మొహమ్మద్ వసీం, ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్ నదీమ్ తదితరులు. పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై హిజ్రా దాడి!




గుత్తి, అనంతపురం జిల్లా ఏప్రిల్ 13 పల్లె వెలుగు ప్రతినిధి ఈ రోజుల్లో హిజ్రాలు జనాల మీద దాడులు చేయడం సర్వసాధారమైపోయింది. పోలీసులు ఏలాంటి కఠినమైన చర్యలు తీసుకోకుండా ప్రేక్షక పాత్ర వహించడం సర్వసాధారణమైపోయింది. రైళ్లలో గాని, జాతీయ రహదారుల పైన గాని, విచ్చలవిడిగా ద్విచక్ర వాహనాదారులను ఆపి డబ్బులు వసూలు చేస్తున్నారు. అడిగినంత ఇవ్వాల్సిందే లేకపోతే తిట్టడం, అసభ్య పదజాలాన్ని వాడడం, రకరకాలుగా హింసించడం సర్వసాధారణమైపోయింది. పోలీసులకు,జనాలకు ఇది అలవాటైపోయింది. ఇక విషయానికొస్తే, అనంతపురం,జిల్లా గుత్తిలో ఆర్టీసీ బస్ డ్రైవర్ పై హిజ్రా దాడికి పాల్పడింది. ఆదివారం మధ్యాహ్నం గుత్తి నుండి గుంతకల్ వైపు బస్సు బస్టాండ్ నుండి బయలుదేరింది. బస్సు మెయిన్ రోడ్డు లోకి రాగానే హిజ్రా తన సోదరుడితోపాటు బస్సు ఆపే ప్రయత్నం చేయగా బస్సు డ్రైవర్ ట్రాఫిక్ జామ్ అవుతుందని బస్సును ఆపకుండా ముందుకు తీసుకెళ్లాడు. దీంతో అసహనానికి గురైన హిజ్రా బస్సుకు అడ్డుగా నిలబడింది. అనంతరం బస్సు డ్రైవర్ పై దాడికి పాల్పడింది. తోటి ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. భారతదేశంలో ఇలాంటి సంఘటనలు సర్వసాధారణమే అని పోలీసులు, జనాలు



దులుపుకొనిపోవడం సర్వసాధారణమైపోయింది. ఇకనైనా పోలీసులు ఇలాంటి సంఘటన జరిగినప్పుడు కఠినంగా వ్యవహరిస్తే పోలీసులంటే తప్పు చేసేవారి మనసులో భయం ఏర్పడుతుంది. ఇకనైనా పోలీసులు ఇలాంటి సంఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తాం.

## దేవులపల్లి రమేశ్ కు సాహిత్య శిల్పి బిరుదు ప్రధానం



సిద్దిపేట, నంగునూర్ ఏప్రిల్ 13 హైదరాబాద్ త్యాగరాయ గాన సభ చిక్కడపల్లిలో రామదాసు సాహితీ కళా సేవా సంస్థ వారి ద్వితీయ వార్షికోత్సవం సందరరేగా, సాహిత్య సేవలందిస్తున్నందుకు గాను, రామదాసు సాహితీ కళాసేవ సంస్థ వారు, విశిష్ట అతిధి తేజా వత్ రామదాసు, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ,ముఖ్య అతిథి,డా.రాజగోపాల్, డా,రాధా కుసుమ, డా.దూత రామకోటేశ్వరరావు చేతుల మీదుగా నంగునూరు మండల కేంద్రానికి చెందిన, కవి రచయిత దేవులపల్లి రమేశ్ ను సాహిత్య శిల్పి బిరుదు,తో ఘనంగా సన్మానించారు. రచయిత దేవులపల్లి రమేష్ మాట్లాడుతూ.. నా సేవలను గుర్తించి సాహిత్య శిల్పి బిరుదు ఇచ్చినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని మన తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం మన అందరి మీద ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కవులు రామక ృష? చంద్రమౌళి, రవీంద్రబాబు ఆరవ,మేటూరి నారాయణరావు, భీమ శ్రీనివాసరావు,కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు

# బాల అకాడమీ డైరెక్టర్ రవీంద్రనాథ్ కు ఘన సన్మానం



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 13 పల్లె వెలుగు ప్రపంచ దేశాలకే ఆదర్శమైన మన భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా శ్రేయస్సు సమానత్వమే లక్ష్యంగా ఆయన వేసిన అడుగులు చూపిన మార్గం అందరికీ ఆదర్శం ఆ మహనీయుని ఆదేశాలకు తగిన విధంగా అడుగులు వేస్తూ మౌలిక లౌకిక స్వభావాన్ని సంరక్షించడంతో పాటు, సమాజ సంక్షేమానికై క ృషి చేస్తున్న మహానుభావులు ఎందరో ఉన్నారు. అలాంటి వారిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన ఏప్రిల్ 14న ఆయన పేరు మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ అవార్డు అందించి గౌరవించడం అనే మహత్కర కార్యాన్ని ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్( ఎస్ పి ఎల్ టి ఓ) వారి ఆధ్వర్యంలో అసెంబ్లీ హాల్, ఆంధ్ర క్రైస్తవ కళాశాల, గుంటూరు లో 13/4/25 తేదీన అవార్డుల ప్రధానోత్సవాన్ని ఏపీ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా ప్రజా శ్రేయస్సుకే విశేష క ృషిచేసిన రాయలసీమ నంద్యాల వాస్తవ్యులు బాల అకాడమీ డైరెక్టర్ ఎం.జి.వి.రవీంద్రనాథ్ ఈ అవార్డుకు ఎంపిక కావడం జరిగింది. ప్రతిష్టాత్మకమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ అవార్డులను కె.ఎస్. లక్ష్మణ్ రావు నిర్వహణలో ముఖ్య అతిధులు, మరియు గౌరవ, విశిష్ట అతిధుల సమక్షంలో డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ ప్రతిభా అవార్డు 2025 ప్రధానం చేయటం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహమ్మద్ నాసిర్ అహ్మద్ ఎమ్మెల్యే (గుంటూరు తూర్పు నియోజకవర్గం), గళ్ళ మాధవి ఎమ్మెల్యే (గుంటూరు పశ్చిమ నియోజకవర్గం), తెనాలి శ్రావణ్ కుమార్ ఎమ్మెల్యే (తాటికొండ నియోజకవర్గం) శ్రీ డొక్కా.మాణిక్య వరప్రసాద్ ,




వి. కన్నా మాస్టర్ (ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఏ ఎ న్ యు) కాటూరి వెంకటేశ్వరరావు (స్టేట్ జాయింట్ ట్రెజర్) ఎ.గఫర్ ఎ.గౌరీ కరస్పాండెంట్ (ఎంజి కాలేజ్ ) తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## రామాయణం అవగాహన పరీక్ష ఫలితాలు విడుదల



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 13 . పల్లె వెలుగు ): నంద్యాల బొమ్మలసత్రం" శ్రీ షిరిడీ సాయిబాబా "మందిరంలో "రామాయణం అవగాహన పరీక్ష 23-03-2025వ తేదీన జరిగిన పరీక్ష ఫలితాలు విడుదల చేశారు. అనంతరం విద్యార్థులందరికీ బహుమతి ప్రధానం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ రామక ృష?రెడ్డి , చెరువు ఆంజనేయ స్వామి కమిటీ సభ్యులు, శ్రీ సాయి కమిటీ సభ్యులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



# తేళ్ళపురి గ్రామంలో పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మంత్రి ఫరూక్



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 13 .పల్లె వెలుగు ):గోస్పాడు మండలం తేళ్ళపురి గ్రామంలో తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన పనులు రోడ్లు , కాలువలు మరియు పలు అభివ ృద్ధి పనులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పరిశీలించడం జరిగింది .ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో రాష్ట్రంలో ఏ అభివ ృద్ధి పని చేయలేదన్నారు తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన 10 నెలలోనే అనేక అభివ ృద్ధి పనులు రోడ్లు , కాలువలు ,



మంచినీటి వసతి , వీధి దీపాలు లాంటి ఎన్నో అభివ ృద్ధి పనులను చేసిందన్నారు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో రాష్ట్ర అభివ ృద్ధి పథంలో ముందుకు వెళుతుందని దీనికి ప్రజలందరి సహకారం అందించాలన్నారు.అలాగే నంద్యాలను అభివ ృద్ధి పదంలో నడిపిస్తామన్నారు .. ప్రజల సమస్యలను పరిష్కరించే ఏకైక పార్టీ టిడిపి పార్టీనే అన్నారు.దేవాన్ష్ రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్.గోస్పాడు మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వర్ రెడ్డి మనవడు కాటంరెడ్డి సూర్య



వెంకట దేవాన్ష్ రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకలలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ విత్తనాభివ ృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి , టిడిపి స్టేట్ మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ %ద% డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ చాబోలు ఇలియాస్ , గోస్పాడు మండల కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వర్ రెడ్డి , తేళ్ళపురి గ్రామ సర్పంచ్ కాటంరెడ్డి సుధామణి , టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు , ప్రభుత్వ అధికారులు మరియు గోస్పాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు , ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మిర్చి రైతులను ఆదుకుంటాం : ఎన్ఎండి ఫయాజ్



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 13 .పల్లె వెలుగు :గోస్పాడు మండలం లో మిర్చి రైతులు వేసిన పంటను టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పరిశీలించి రైతుల అడిగి సమస్యలు తెలుసుకున్నారు .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విషయాన్ని గౌరవ మంత్రి ద ృష్టికి తీసుకొని వెళ్తామని అలాగే రైతులను ఆదుకుంటామని వారికి ఏ సమస్య వచ్చిన తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.



# పైలా వాసుదేవరావు ఆశయ సాధనకై ఉద్యమిధం




నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 13 . పల్లె వెలుగు శ్రీకాకుళ రైతాంగ సాయుధ పోరాటయోధుడు అజ్ఞాత సూర్యుడు కామ్రేడ్ పైలా వాసుదేవరావు 15వ వర్ధంతిని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించడం జరిగింది. స్థానిక మీనాక్షి సెంటర్ నందలఆటో యూనియన్ కార్యాలయ ఆవరణంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందరరేగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నంద్యాల డివిజన్ కార్యదర్శి ఎం శంకర్ ఐ ఎఫ్ టి యు జిల్లా కోశాధికారి ఎస్ చౌడప్ప ప్రగతి శీల విద్యార్థి సంఘం పిడిఎస్యు జిల్లా కార్యదర్శి రాంబాబు లు మాట్లాడుతూ కామ్రేడ్ పైలా వాసుదేవరావు విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితుడయ్యాడని విద్యాభ్యాసం పూర్తయ్యాక ప్రభుత్వ సర్వేయర్ గా ఆ తర్వాత ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ పార్టీ ఆదేశాల మేరకు పదవికి రాజీనామా చేసి విప్లవోద్యమంలో చురుకైన పాత్ర పోషించాడని తెలిపారు.శ్రీకాకుళ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించడంలో అగ్రగామిగా నిలిచారని గిరిజనులు ఆదివాసీల వ్యవసాయ కార్మికుల హక్కులకై వారిసమస్యలపై నిరంతరం అలుపెరగని పోరాటాలు చేశారని తెలిపారు దేశంలో పీడనలేని ఆర్థిక అసమానతలు రూపుమాపుటకు సమ సమాజ నిర్మాణం కొరకు నూతన ప్రజాస్వామిక విప్లవం కొరకు పార్టీ పునర్నిర్మాణం కొరకు పైలా చేసిన పోరాటం వీరోచితమైనదని తెలిపారు పైలా వాసుదేవరావు నిరాడంబరమైన నిస్వార్ధ జీవితాన్ని గడిపాడని ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు యోధుడని ఆయన చూపిన విప్లవోద్యమ స్ఫూర్తి నేటి విప్లవకారులకు మార్గదర్శకమని తెలిపారు 42 సంవత్సరాలు రహస్య అజ్ఞాత జీవితాన్ని గడిపిన అజ్ఞాత సూర్యుడని దేశంలో భూస్వామ్య పెత్తందారి జమీందారీ వ్యవస్థలకు వ్యతిరేకంగా నిరుపేదలైన అట్టడుగు వర్గాల వారికి భూమి పంపిణీ చేయాలని పోరాటం చేసిన విప్లవ యోధుడని పీడిత వర్గాల కొరకు రక్షకుడుగా నిలిచాడని కొనియాడారు .ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య నంద్యాల డివిజన్ నాయకులు ఫారుక్ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎస్ కలాం ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం నాయకులు రాజు లక్ష్మణ్ సురేష్ వెంకటేశ్వర్లు అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు యాకూబ్ రఫీ పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లు ఏర్పాటుచేసిన ఆత్మీయ విందులో మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 13 .పల్లె వెలుగు :నంద్యాల స్థానిక నూనెపల్లె లో నివాసం ఉంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కాంట్రాక్టర్ గుద్దేటి వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా మట్టల ఆదివారం పండుగ

చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ఏప్రిల్ 12 : కుప్పం నియోజకవర్గం, చెక్కున్నతం పంచాయతీ పెద్దపొగ్గలపల్లి గ్రామంలో ఆలా"ఓమేగా మినిస్ట్రీస్ వ్యవస్థాపకుల రెవరెండ్ కే జోసెఫ్ ఆధ్వర్యంలో ఆదివారం క్రైస్తవులు ప్రార్థన నిర్వహించారు. రెవరెండ్ జోసెఫ్ మాట్లాడుతూ.... ఏసుక్రీస్తు సర్వ మానవాళి పాపము నిమిత్తము బలి అర్పణకు ముందు యే రుషలేము పట్టణంలో జయప్రవేశం చేసిన రోజు అన్నారు. ఈత మట్టలను సిలువ ఆకారంగా చేయబడి, ఆ సిలువ ఈత మటలను చేతుల పట్టుకొని క్రైస్తవులందరూ ఊరేగింపుగా వెళ్లడం క్రైస్తవులు ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డేనియల్, సరోజ, సుష్మ శ్రీ, జాయ్ ఏంజెల్, అరుల్, ఇమ్మాన్యుయేల్ దాస్, ప్రీతి జబరాణి, జెస్సికా, అనూష డెల్సియా, తదితరులు పాల్గొన్నారు.



### అంబేద్కర్ జయంతి సందర్భంగా..
### బహుముఖ ప్రజ్ఞాశాలి..



మట్టి జాతిని బొమ్మగా మార్చిన మహర్షి
జ్ఞానము ద్వారా జాతిని మేల్కొల్పిన ఎలీలీషి
నిమ్న జాతులకు నిజమైన పిడికిలి
అణగారిన గొంతులకు ఆత్మగౌరవపు పెన్నిధి...
మానవత్వము పంచే ఆధునిక బుద్ధుడా
భారతావని పై నడయాడిన కారణజన్ముడా
జాత మత భేదాలకు చమర గీతం పాడేందుకు
నేలపై అవతరించిన మహానుభావుడా...
ప్రతిభ బహుముఖము నీ వదనం
నీ ఆలోచన తాత్వికులకు ఆదర్శం
సమాజ అంతః సంబంధాలకు నిదర్శనం
నైతిక వ్యక్తిత్వానికి నీవే బహుమానం...
బుద్ధుని బోధన తత్వం నీలో అంతర్లీనం
ప్రేమ కరుణ ప్రజ్ఞ ఆచరణీయ కు నిర్మాణం
నిరంతర శ్రమ శక్తి నీకు దాసోహం
జాతి మనుగడ కదే కమనీయం...
పుస్తకాల జ్వాలనలంలో పుట్టిన ఆకలి నీవు
అక్షరము రగులుతుంటే విశ్వవీధిలో తిరిగావు
ధనాన్ని జ్ఞానానికి ఖర్చు చేసి జీవించావు
నీవు చేసిన త్యాగం జాతి కందించిన జ్ఞాపకం..
పరిశోధనలకు సాక్ష్యంగా నిలిచావు
నడయాడే గ్రంథమై విజ్ఞానాన్ని పంచి
పేదరికాన్ని జ్ఞానముతో రూపుమాపి చూపావు
బడుగు జీవుల చేతుల్లో రాజ్యాంగమై గెలిచావు..
అఖండ భారతావని కి ఆశాజ్యోతి
విభిన్న జాతులకు నిజమైన సారథివి
అతి పెద్ద ప్రజాస్వామ్యానికి ప్రతినిధివి
ప్రపంచ విజ్ఞానములో విశ్వ మానవుడవు..
నీ తలభాగం జమదగ్ని మహర్షి లాంటిది
నీ మేధస్సు ఆకాశమంత విశాలమైనది
నీ మనస్సు సముద్రమంతా ప్రశాంతమైనది
నీ ఆలోచన విశ్వజనీనమై విరాజిల్లింది...
విప్లవాత్మకమైనది నీ సంఘర్షణ
వినూత్నమైనది నీ ఆలోచన గాంభీర్యం
ఆకలి నేర్పిన సాహసమే నీ ధైర్యం
జాతి నిర్మాణానికి ఉదయించిన మహోదయం..
హింసను వ్యతిరేకించిన మహనీయులు
తాత్విక దర్శనాలను శాస్త్రీయంతో చర్చించి
మానవత్వానికి రూపశిల్పంగావించి
పవిత్ర హృదయాన్ని ఆవిష్కరించిన
పుణ్యమూర్తి..
కొప్పుల ప్రసాద్
నంద్యాల
9885066235

### శీర్షిక: ఊపిరి

దళితుల గుండెల్లో జ్వాలవైనావు
కులం కొరడాతో కొట్టిన గాయాల్లో,
అణచివేత చీకటి అంచుల్లో,
ఎవరు నీవు? దళిత గళానికి గొంతుకవై,
సమర శంఖం పూరించిన అంబేద్కర్ నీవు
!మట్టిలో మునిగిన మానవత్వానికి,
నీ కలం రెక్కలు తొడిగింది,
మందిర గడపలు మూసిన చోట,
హక్కుల రాజ్యాంగం రాసిన యోధుడవు!
మనువాద గోడలను కూల్చడానికి,
నీ గొంతు గర్జనై మార్మోగె,
చావుకి చేరిన చేతులకు,
విద్యా దీపం, స్వేచ్ఛా ఊపిరి ఇచ్చావు!
దళిత బిడ్డల కన్నీటి గాథలో,
నీ పోరాటం ఒక నీలి ఆకాశం,
అస్పృశ్యత అంటూ తాకనీచోట,
మానవ గౌరవ గీతం ఆలపించావు!
నేడు నీ ఆశయం నగరాల్లో,
సమతా జెండా మా గుండెల్లో,
కలిసి నడిచే దారిలో, ఒకరినొకరు గౌరవిస్తూ,
దళిత హక్కుల కోసం, న్యాయం కోసం పోరాడతాం!
రాము కోలా. దెందుకూరు
ఖమ్మం. 9849001201.

### కుప్పంలో క్రైస్తవుల మట్టల ఆదివారం సంబరాలు



చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ఏప్రిల్ 12 : కుప్పం పట్టణంలోని యేసయ్య మందిరంలో రెవరెండ్. యోనా ఆధ్వర్యంలో క్రైస్తవ విశ్వాసులు ఆదివారం ప్రార్థనలు నిర్వహించారు. మందిరంలో క్రైస్తవులు పాటలు పాడి, దేవుని వాక్యాన్ని ధ్యానిస్తూ ఏసుప్రభును స్మరించుకున్నారు. రెవరెండ్ యోనా...మాట్లాడుతూ యూదులు పవిత్రంగా భావించే ఖర్జూరపు మట్ట, ఈత మట్ట లో చిన్న ఆకారంగా సిలువ చేయబడి వాటిని తీసుకొని ఊరేగింపుగా క్రైస్తవ విశ్వాసులు వెళ్లడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అనంతరం మట్టల ఆదివారాన్ని పురస్కరించుకొని రెవరెండ్ యోనా ఆధ్వర్యంలో యేసయ్య మందిరం విశ్వాసులు కుప్పం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. చిన్నపిల్లలతో ఆనంద ఉత్సాహాలతో పండుగ జరుపుకున్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వాలీబాల్ టోర్నమెంట్ విజేత అనంతపురం



## ఫైనల్ మ్యాచ్లో పశ్చిమగోదావరి పై ఘనవిజయం

ఏస్ యానాం ఏప్రిల్ 13 , పల్లె వెలుగు : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్లో కేసాని రామక్రిష? సారాధ్యంలో అనంతపురం జట్టు విజయం సాధించింది.ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పలగుప్తం మండలం సూరసేన యానాం గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహించిన "డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మెమోరియల్ బీచ్ వాలీబాల్ టోర్నమెంట్" విజేతలకు ఆదివారం ఉదయం బహుమతి ప్రదానం నిర్వహించారు. టోర్నమెంట్ లో 13 జిల్లాల జట్లు పోటీలో పాల్గొన్నాయి. శనివారం జరిగిన లీగ్ మ్యాచ్లో వైజాగ్ జట్టుతో 10-20తో ,క్వార్టర్ ఫైనల్ లో నెల్లూరు తో 7-20 తో విజయం సాధించింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో పశ్చిమగోదావరి తో అనంతపురం తలపడగా 5-20తో అనంతపురం జట్టు ఘన విజయం సాధించింది. జర్నలిస్టుల సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం పెద్దపీట: అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు జర్నలిస్టుల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. ఫైనల్ మ్యాచ్లో గెలిచిన విజేతలకు బహుమతులు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పని చేసే జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్స్, హెల్త్ కార్డ్స్ ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని చెప్పారు.విజేతగా నిలిచిన అనంతపురం, రన్నర్ తూర్పుగోదావరి, 3వ స్థానం లో నిలిచిన నెల్లూరు జిల్లా జట్లకు ఎమ్మెల్యే ఆనందరావు షీల్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వృత్తిపరంగా నిత్యం వత్తిడిలో జీవించే జర్నలిస్టుల కోసం ఇలా ఒక అసోసియేషన్ ఏర్పాటు చేసి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.ఎస్. యానాం బీచ్ ను మరింత అభివృద్ధి చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్ లో ఇక్కడ జాతీయ, అంతర్జాతీయ బీచ్ వాలీ బాల్ పోటీలతో పాటు క్రికెట్ టోర్నమెంట్లు కూడా నిర్వహించేలా స్టేడియం నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే ఆనందరావు తెలిపారు.



ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ భవిష్యత్ లో నిర్వహించే కార్యక్రమాలకు కూడా తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే ఆనందరావు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓబులం ప్రసాద్, ప్రచార కార్యదర్శి తలారి నాగలింగ స్వామి, జల పంపిణీ కమిటీ చైర్మన్ దంగేటి చిట్టిబాబు, జనసేన నాయకులు పలచోళ్ళపద్మనాభం, తెలుగురాష్ట్రం ఎడిటర్ అయితాబత్తుల రాజశేఖర్, కోనసీమ వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి మూర్తి, టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, పిఈటీలు ఫణి శివకుమార్, సీతారామారావు, తదితరులు పాల్గొన్నారు. మహిళా జర్నలిస్టులు స్వప్న, దేవి యాంకరింగ్ ఆకట్టుకుంది.

# బీటీ.నాయుడుకి బ్రహ్మరథం పట్టిన కర్నూలు ప్రజలు







### రెండవసారి ఎమ్మెల్సీగా ఎన్నికైనందున ఉమ్మడి కర్నూలు జిల్లా తరుపున ఆత్మీయ సన్మానం

కర్నూలు పల్లె వెలుగు .....శనివారం కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ హాల్ నందు రెండోవసారి ఎమ్మెల్సీగా ఎన్నికైన బీటీ.నాయుడు కి ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ తరపున ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చెయ్యడం జరిగింది,ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని బీటీ.నాయుడు కి బ్రహ్మరథం కట్టారు,ఈ సందర్భంగా బీటీ.నాయుడు మాట్లాడుతూ రెండవసారి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు కి,యువ నాయకులు మంత్రివర్యులు నారా లోకేష్ బాబు కి కృతజ్ఞతలు తెలియజేస్తూ,తనపై అభిమానంతో కార్యక్ర మానికి విచ్చేసిన సోదర సోదరీమణులకు,పార్టీ శ్రేణులకు శిరసాభివందనం చేస్తూ,ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజలు తనపై చూపించిన వెలకట్టలేని ప్రేమాభిమానానికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలియజేశారు.. ఈ కార్యక్రమానికి ఇండస్ట్రీస్ %డ% ఫుడ్ ప్రాసెసింగ్ మినిస్టర్ టీజీ.భరత్ ,కర్నూలు జిల్లా అధ్యక్షులు పి.తిక్కా రెడ్డి ,నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ ,ఎంపీ బస్తిపాటి నాగరాజు ,మాజీ మంత్రివర్యులు కేఈ.ప్రభాకర్ ,ఎమ్మెల్యేలు కెయి.శ్యాం బాబు ,పార్థసారథి వాల్మీకి ,కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ,వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ ,కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప ,గౌరు వెంకటరెడ్డి , ఇన్చార్జిలు మీనాక్షి నాయుడు ,రాఘవేందర్ రెడ్డి ,వీరభద్ర గౌడ్ ,ఆకేపోగు ప్రభాకర్ ,వైకుంఠం జ్యోతి , కెవి.సుబ్బా రెడ్డి ,నాగేశ్వరరావు యాదవ్ , నంద్యాల నాగేంద్ర, గుడిసె కృష?మ్మ ,గట్టు తిమ్మప్ప ,తుగ్గలి నాగేంద్ర ,కమ్మూరు నాగరాజు మరియు ఉమ్మడి జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు,శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

### జి .వీరయ్య కి జాతీయ అంబేద్కర్ ప్రతిభా పురస్కారం ప్రధానం





నంద్యాల ప్రతినిధి :: ఏప్రిల్ 14 పల్లె వెలుగు దక్షిణ భారతదేశ ప్రైవేట్ లెక్చరర్ మరియు టీచర్స్ (ఎస్ .పి.ఎల్.టి.ఓ) అసోసియేషన్ వారు గుంటూరు మహా నగరం ఆంధ్ర క్రిస్టియన్ కళాశాల ప్రాంగణం కమ్యూనిటీ హాల్ నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీ నందుగల లిశ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ తెలుగు పండిట్, కోఆర్డినేటర్ జి .వీరయ్య కి జాతీయ అంబేద్కర్ ప్రతిభ పురస్కారాన్ని ప్రధానం చేశారు ఈ కార్యక్రమానికి అతిథులుగా కృష? గుంటూరు జిల్లా మాజీ శాసనమండలి సభ్యులు శ్రీ కె ఎస్ లక్ష్మణరావు చొక్కా డొక్క మాణిక్య వర ప్రసాద్ రావు , తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ నాగయ్య జాతీయ ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు .లిరెండు దశాబ్దాల నుండి విద్యార్థులను విద్య, సాహిత్య , సామాజిక అంశాల యందు విద్యార్థులను విజ్ఞులుగా తీర్చి దిద్దుతున్నందు కు గాను ఈ ప్రతిభ పురస్కారాన్ని ప్రధానం చేశారు ఈ సందర్భంగా లిపురస్కార గ్రహీత జి. వీరయ్యకు గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి .దస్తగిరి రెడ్డి , శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి లి ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



### గోకవరం హై స్కూల్

కొత్తపల్లి పల్లె వెలుగు : మండలంలోని గోకవరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు ముందుగా జ్యోతి ప్రజ్వలన ద్వారా కార్యక్రమం ప్రారంభమై స్వర్గీయ శ్రీ జి పుల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు. రిటైర్ ప్రధానోపాధ్యాయులు శ్రీ నరసింహారావు, శ్రీ సత్యంలు మాట్లాడుతూ విద్యార్థులే భావి భారత పౌరులు అని అన్నారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు వారి యొక్క చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందించారు. మన పాఠశాలల్లో చదివినటువంటి ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు చేయూతని అందించాలని పూర్వ విద్యార్థుల వారు కోరారు ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోకవరం పాఠశాల అభివృద్ధిలో తోడ్పడుతామని పూర్వ విద్యార్థులు తెలియజేశారు. ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు డాక్టర్లు ఇంజనీర్లు సబ్ ఇన్స్పెక్టర్లు ఆర్మీ వివిధ ప్రభుత్వ మరియు ప్రవేటు రంగాలలో పనిచేయుచున్నారు వారు. మంచి ఉన్నతమైన స్థాయిలో ఉన్నారని తెలియజేశారు. పూర్వ విద్యార్థుల కమిటీ



అధ్యక్షులు డాక్టర్ మన్సూర్ భాష, ఉపాధ్యక్షులు పుల్యాల చంద్రారెడ్డి సహాధ్యక్షులు సింగారం రంగ, ఎం నాగ స్వామి ఎస్ఐ , ప్రధాన కార్యదర్శి ఎం రామకృష? దినేష్ చాంద్బాషా టీచర్ జె వెంకటస్వామి వివిధ గ్రామాల పూర్వ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విపుర విద్యార్థుల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పూర్వ గురువులకు పూర్వ విద్యార్థులకు అందరికి కూడా కమిటీ ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో 250 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

### బాలిక పై అత్యాచార సంఘటనలో పోలీసుల అదుపులో నిందితుడు

నార్పల అనంతపురం రూరల్ ఏప్రిల్ 13 పల్లె వెలుగు ప్రతినిధి అనాది నుంచి నేటి వరకు మహిళలపై అత్యాచారం జరుగుతూనే ఉంది. ఎన్ని చట్టాలు చేసినా, చట్టాలను ఎన్నిసార్లు సవరణలు చేసిన ఏం లాభం లేకుండా పోయింది. చిన్నపిల్లల నుంచి ముసలి వాళ్ల వరకు ఎవరిని కూడా వదలడం లేదు. అసలు చట్టాలంటే భయం లేదా? నేడు చూపిస్తున్న సినిమాల ప్రభావమా? సెలోఫోన్లో ల ప్రభావమా? ఇలాంటి ఎన్నో ప్రశ్నలు వస్తాయి. వాటి సమాధానం అవునని చెప్పాలి.

**ఇక అసలు విషయానికొస్తే,** నార్పల మండలంలోని ముక్కు పచ్చలారని మాలికపై బుక్కరాయ సముద్రం మండలం యువకుడు అత్యాచారానికి పాల్పడిన విషయం తెలిసిందే ఈ ఘటనలో నిందితుని అదుపులో తీసుకున్నట్లు డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ కౌలుట్లయ్య, ఎస్ఐ సాగర్ తెలిపారు. ఒంటరిగా ఆడుకుంటున్న బాలికను ఇంటికి తీసుకెళ్లి అత్యాచారం చేసి పరారయ్యాడని చెప్పారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని అరెస్ట్ చేసినట్లు వివరించారు. ఎన్ని చట్టాలు చేసినా, చట్టాల్లో ఎన్ని సవరణలు చేసిన మనుషుల్లో మాత్రం మార్పు రావడం లేదు. ఈ పరిస్థితులు కారణమైన వాటిని, మేధావులు, సాంఘిక సంస్కర్తలు ఏదో ఒక మార్గం చూపిస్తారని ఆశిస్తాం.



# పెంచిన ఆస్తి పన్నుల పెంపును ఉపసంహరించుకోవాలి:- సిపిఎం

### ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పట్టణాలలో పెంచిన ఆస్తి విలువ ఆధారిత పన్నుల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలి

డోన్, పల్లె వెలుగు ఏప్రిల్ 13 సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెంచిన ఆస్తి ఆధారిత ఇంటి పన్నులకు వ్యతిరేకంగా స్థానిక పాత బస్టాండ్ నందు ప్రజలతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ 2025-26 సంవత్సరాలకు సంబంధించి పట్టణాలలో ఆస్తి పన్ను గత సంవత్సరంతో ప పోలిస్తే 15%, 2020-21 సంవత్సరంతో పోలిస్తే 30% పన్నులు పెంచుతూ కూటమి ప్రభుత్వం గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని దీనివలన 320 కోట్ల రూపాయలు పట్టణ ప్రాంత ప్రజలపై భారం పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికలలో కూటమి ప్రభుత్వ పార్టీలు ఆస్తి విలువ ఆధారిత పనులపై సమీక్షిస్తామని ఎట్టి పరిస్థితుల్లో పన్నులు పెంచబోమని హామీ ఇచ్చి ఎన్నికల మేనిఫెస్టో ముద్రించుకొని ఇప్పుడు మాట తప్పిన గత వైసీపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తలంగి ఇంటి పనులు పెంచుతూ జీవో నెంబర్ 198 తీసుకువచ్చిందని ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా దానిని అనుసరిస్తూ గత ప్రభుత్వానికి కన్నా రెట్టింపుగా పెంచిందని వారన్నారు. గత ప్రభుత్వాన్ని కన్నా నేటి కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి అడుగులకు మడుగులో వారి నిర?యాలను ప్రజలపై రుద్దుతూ పన్నుల పేరుతో దోపిడీకి పాల్పడుతుందని ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్నుల పెంపుతో ఇంటి యజమానితోపాటు అద్దె ఇండ్లలో ఉండే పేద ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఈ కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి పన్నుల పెంపుపై ఉన్న శ్రద్ధ పట్టణ కేంద్రాల్లో నివసిస్తున్న ప్రజల కనీస సౌకర్యాలు సిసి రోడ్లు కాలువలు విద్యుత్తు



త్రాగునీరు అందించలేని ఈ ప్రభుత్వం పన్నుల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టి దోపిడీకి పాల్పడడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు గుట్టుచప్పుడు కాకుండా పన్నులు పెంచి పట్టణ ప్రజలపై బారాలు మోపుతున్న ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలను చైతన్యవంతం చేసి ఆస్తి ఆధారిత పన్నుల పెంపుకు వ్యతిరేకంగా మోసపూరిత కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు సిద్ధం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు నాగమద్దయ్య, రామాంజనేయులు,నక్కి హరి, జే.అశోక్,అక్బర్ బాషా, శ్రీనివాసులు,వెంకటేష్ గౌడ్, దావీద్,మాణిక్యం శెట్టి,అబ్దుల్లా లతీఫ్,రామ్మూర్తి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారపు పండగ

కొత్తపల్లి- పల్లె వెలుగు మండలంలో ఆయా గ్రామాలలో ఆదివారం క్రైస్తవులు ఈస్టర్ పర్వదినంలో భాగంగా మట్టల ఆదివారపు పండగను భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. సి ఎస్ ఐ సంఘ ఫాస్ట్ రేట్ చైర్మన్ భరత్ దివాకర్ బాబు ముసలిమడుగు,ఎర్రమఠం, సింగరాజు పల్లి, శివపురం, ఎం లింగాపురం, కొత్తపల్లి, ఫాదర్ బెర్నాడ్ ఆధ్వర్యంలో గువ్వలకుంట్ల, వీరాపురం, గుమ్మడాపురం గ్రామాలలో, దుద్యాల, కొక్కెరంచ గ్రామాలలో సి ఎస్ ఐ సంఘ ఫాస్ట్ రేట్ చైర్మన్ జాన్ ఇమ్మానియేల్ బాబుల ఆధ్వర్యంలో క్రైస్తవులు ప్రార్థనా మందిరాలలో ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈత మట్టలు చేత పట్టి వీధుల వెంట ఏసుక్రీస్తు సిలువ వృత్తాంతం, పునరుద్దానం గురించి పాటలు పాడుతూ, ప్రార్థనలు చేస్తూ శాంతి ర్యాలీలు నిర్వహించారు. ఏసుక్రీస్తు బోధనలను అనుసరించి క్రైస్తవులు మంచి మార్గంలో నడవాలని, ప్రేమతత్వం



కలిగి జీవించాలని, శాంతిని నిర్మించడంలో ముందుండాలని సూచించారు.

# ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేకమైన క్లాసులు నిర్వహించాలి ఏఐఎస్ఎఫ్

## సప్లమెంటరీ,రీవెరిఫికేషన్, రీకౌంటింగ్ ఫీజులను తగ్గించాలిలిఏఐఎస్ఎఫ్

**నంద్యాల ప్రతినిధి:: ఏప్రిల్ 14 పల్లె వెలుగు** స్థానిక నంద్యాల పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది..సందరరేగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్ మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ సంబంధించిన విద్యార్థుల మార్క్స్ అనేది విడుదల చేయగా వాటిలో మొదటి సంవత్సరం లో 70%,రెండో సంవత్సరం 83% అని పాస్ రేటింగ్ పెరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ వారికి అభినందనలు తెలుపుతూ, వారిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు సప్లమెంటరీ పరీక్షలు వరకు ఏ సబ్జెక్టులైతే ఫెయిలయ్యారు దానికి సంబంధించిన లెక్చరర్స్ తో ప్రత్యేకమైన క్లాసులను నిర్వహించి పూర్తిస్థాయిలో పాస్ అయ్యే విధంగా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు,విద్యాశాఖ మంత్రి నిర?యం తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు, అదేవిధంగా సప్లమెంటరీ 600,రీవెరిఫికేషన్ 1300,రీకౌంటింగ్ 260 అని ఇంటర్మీడియట్ బోర్డు ఫీజులను తీసుకోవాలని ప్రకటించింది వాటి వల్ల ఎక్కువ సబ్జెక్టులు ఫెయిల్ అయిన విద్యార్థులు అంత ఫీజులు కట్టలేక వాటిని పాస్ కాలేక ఇంటర్మీడియట్ చదువును వదిలేస్తున్నారని కావున విద్యార్థుల భవిష్యత్తును ద ృష్టిలో




పెట్టుకొని సప్లమెంటరీ, రికౌంటింగ్, రీ వెరిఫికేషన్ ఫీజులను తగ్గించాలని వారిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధార్థ, ప్రవీణ్, మల్లికార్జున, వీర నరసింహారెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ కోన వెంకటేశ్వర స్వామి రథోత్సవం



**సి బెలగల్ పల్లె వెలుగు** సి.బెళగల్ మండలం క ృష? దొడ్డి గ్రామంలోని వెలసిన శ్రీ కోన వెంకటేశ్వర స్వామి రథోత్సవం ఆదివారం తెల్లవారుజామున 5: 22 నిమిషాలకు మేళతాళాలతో అంగరంగ వైభవంగా జరిగింది నమో వెంకటేశ్వర నమః అంటూ జయ జయ ద్వానాల మధ్య రథోత్సవం ముందుకు సాగింది ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో రథోత్సవం రోజు చుట్టు గ్రామాల ప్రజలు ఘనంగా కనుల పండుగగా జరుపుకుంటారు ఈరతోత్సవం తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి కాకుండా తెలంగాణ కరా?టక నుండి భారీగా భక్తులు వచ్చి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు ఈరతోత్సవ సమయంలో ఎలాంటి సంఘటన జరగకుండా సి బెలగల్ ఎస్సై తిమ్మారెడ్డి తన సిబ్బందితో పాల్గొని బందోబస్తు నిర్వహించారు

## ప్రశాంతంగా ముగిసిన గురుకులల ప్రవేశ పరీక్ష



**సి బెలగల్ పల్లె వెలుగు** గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికిగాను ఐదవ తరగతి ఇంటర్మీడియట్ ప్రవేశానికి ఆదివారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఐదవ తరగతి మొత్తం 922 మంది విద్యార్థులు పరీక్ష రాయల్సి ఉండగా 869 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాయగా 53 మంది విద్యార్థులు గైహాజరైనర్ అని వివరించారు ఇంటర్మీడియట్ ప్రవేశానికి 825 మంది విద్యార్థులు పరీక్ష రాయల్సి ఉండగా 696 మంది మాత్రమే హాజరైనరని 129 మంది విద్యార్థులు గైహాజర్ అయినట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ బలరాం తెలిపారు

## సురేంద్ర గౌడ్ వివాహానికి హాజరైన ఎన్ఎండి ఫయాజ్



**బండి ఆత్మకూరు ప్రతినిధి:: ఏప్రిల్ 14పల్లె వెలుగు** బండిఆత్మకూరు మండలం ఓంకార క్షేత్రంలో జరిగిన నంద్యాల పట్టణం నందమూరి నగర్ కు చెందిన అగస్య సురేంద్ర గౌడ్ వివాహ వేడుకలకు టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులైన సురేంద్ర గౌడ్ , వీణ భారతి లను ఆశీర్వదించడం జరిగింది .. అనంతరం ఓంకార క్షేత్రానికి ఫయాజ్ చేరుకోవడంతో వేద పండితులు వారికి ఘన స్వాగతం పలకడం జరిగింది. అలాగే ఓంకార క్షేత్రంలో ఎన్ఎండి ఫయాజ్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఎన్ఎండి షబ్బీర్ , ఎన్టీఆర్ షాది ఖానా చైర్మన్ షేక్ అక్బర్ బాషా ,మీట్నాల రాజేశ్వర్ రెడ్డి , బుగ్గరాముడు , డిఎస్ బషీర్ , మిద్దె చిన్న హుసేని , అలీ, అనుపురి ఈశ్వర్ , హారుణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాధన చేశారు మంచి మార్కులు సాధించారు..



**పల్లె వెలుగు గడివేముల** నంద్యాల జిల్లా గడివేముల పెసర వాయి గ్రామాలకు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఫలితాల్లో ప్రతిభ కనబరిచి మట్టిలో మాణిక్యంలా వారి సత్తా చూపించారు, ప్రతిభ కనిపించిన విద్యార్థులకు గడివేముల ఎస్సై సి సి నాగార్జున రెడ్డి అభినందనలు తెలిపారు,అలాగే ఆయన మాట్లాడుతూ ఇంకా బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకొని సమాజంలో మంచి పేరు సంపాదించి స్థిరపడి ప్రజలకు మంచి సేవాభావంతో మంచి చేయాలని ఆలోచన కలిగి ముందు సాగాలని తెలిపారు, అదే విధంగా తల్లిదండ్రుల ప్రోత్సాహము అటు గురువుల ప్రోత్సాహం అందరూ సహకారం ఉండటం వల్లే ఇంత మంచి మార్కులు సాధించి సత్తా చాటిన విద్యార్థులకు తన అమూల్యమైన సందేశాన్ని తెలియజేశారు, ఇంటర్ సెకండ్ ఇయర్ బైపిసి 944/1000 మార్కులు కాటిపోగు స్వాని, తండ్రి కె రాజేష్ బాబు,(పల్లె వెలుగు దినపత్రిక పాత్రికేయుడు), తల్లి పార్వతి దేవి గ ృహిణి.(పెసరవాయి) విద్యార్థి నిరవాడ బిసి గురుకుల పాఠశాల హాస్టల్ నందు చదువుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థికి గ్రామస్తులు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు, అదేవిధంగా ఇంటర్లో చదువుతున్న పెసల విలియం ఎంపీసీ గ్రూపులో 961/1000 మార్కులు సాధించి ప్రథమ కనబరిచిన విద్యార్థి తండ్రి పి. జంబులన్న (రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి) గడివేముల ప్రభ న్యూస్ విలేకరి కుమారుడు ఉమాకాంత్ యాదవ్ ఎంపీసీ 927/1000 మార్కులు సాధించిన వీరందరికీ ఎస్సై నాగార్జున రెడ్డి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకోవాలని హితావ్ పలికారు..

## కాళీయమర్దనాలంకారంలో శ్రీకోదండరామస్వామి కటాక్షం



**ఒంటిమిట్ట పల్లె వెలుగు ఏప్రిల్ 13** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజైన ఆదివారం ఉదయం కాళీయమర్దనాలంకారంలో స్వామివారు భక్తులను కటాక్షించారు.ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు స్వామివారి వాహన సేవ వైభవంగా జరిగింది. భజన బ ృందాలు భజనలు, కోలాటాలు ఆడుతుండగా స్వామివారు పురవీధుల్లో విహరించారు.వాహనసేవ అనంతరం ఉదయం 11 గంటలకు స్నపన తిరుమంజనం వేడుకగా ప్రారంభమైంది. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనంతో శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండరాములవారి ఉత్సవమూర్తులకు విశేషంగా అభిషేకం చేశారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వవాహనంపై స్వామివారు దర్శనం ఇవ్వనున్నారుఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ , భక్తులు పాల్గొన్నారు. ఏప్రిల్ 14న చక్రస్నానం శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు చక్రస్నానం వైభవంగా జరుగనుంది. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణముతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయ.ఏప్రిల్ 15న పుష్పయాగం శ్రీ కోదండరామస్వామి ఆలయంలో సోమవారం సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు.



## ఆటో ని గుర్తు తెలియని వాహనం ఢీకొనడం తో ఘోర ప్రమాదం... నలుగురు స్పాట్ లో మరణం

**ధనాపురం సత్య సాయి జిల్లా ఏప్రిల్ 13 (పల్లె వెలుగు ప్రతినిధి )** ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయి. వాహనదారుల నిర్లక్ష్యమా? లేక అధికారుల అసమర్థనా? నిర్లక్ష్యానికి మూల్యం ప్రాణం కావచ్చు. కుటుంబం రోడ్డున పడవచ్చు. అంగవైకల్యం కావచ్చు. కారణం అతివేగం కావచ్చు. అసలు విషయానికి వస్తే పరిగి మండలం ధనాపురం గ్రామం సమీపంలో ఇవాళ ఘోర ప్రమాదం జరిగింది. ఆటోను గుర్తు తిరిగి వాహనం ఢీకొనడంతో నలుగురు అక్కడికి అక్కడికి మ ృతి చెందారు. రథం మండలంలోని దొడ్డగట్ట గ్రామము చెందిన వారు ఆటోలో హిందూపురం కోటిపి చౌడమ్మ దేవస్థానానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారము. ఈ ఘటనలో మరో ఎనిమిది మంది గాయపడ్డారు. వారిని హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. విశాలమైన రోడ్లు, అత్యాధునికమైన టెక్నాలజీ అయినా జరిగే యాక్సిడెంట్లు జరుగుతూనే ఉన్నాయి. పోలీసు వాళ్ళు ఆటోలను కంట్రోల్ చేయాలని మేధావి వర్గం, ప్రజలు పోలీసులను కోరుకుంటున్నారు.



## వక్ఫ్ సవరణకు వ్యతిరేకంగా పోరాడేందుకు ముస్లిమ్స్ అడ్వకేట్ ఫోరం



**బనగానపల్లె ఏప్రిల్ 13 పల్లె వెలుగు** ఇటీవల కేంద్ర ప్రభుత్వము తీసుకువచ్చిన వక్ఫ్ సవరణకు వ్యతిరేకంగా నిరసనలు, ధర్నాల ద్వారా పోరాటాన్ని కొనసాగించేందుకు బనగానపల్లెలో ముస్లింలు ఆదివారం ముస్లిమ్స్ అడ్వకేట్ ఫోరం ను ఏర్పాటు చేసుకున్నారు ఈ ఫోరం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణను రద్దు చేసేంతవరకు పోరాటం కొనసాగించాలని ఫోరం సభ్యులు తీర్మానించారు. ఈ సందరరేగా ఫోరం సభ్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం వక్ఫ్ అమెండమెంట్ వ్యతిరేకంగా నిరసనలు, ధర్నాలు చేయాలని న్యాయ పోరాటం చేయాలని తీర్మానించడం జరిగిందని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమం పై ముందుగా బనగానపల్లె మండల తహసిల్దార్ కి మంగళవారం వినతిపత్రం ఇవ్వడానికి తీర్మానించడం జరిగింది.అదే రోజున ముస్లిం అడ్వకేట్ ఫోరం సమావేశం ఏర్పాటు చేసి బనగానపల్లె నియోజకవర్గంలోని ముస్లిం మత పెద్దలు మరియు అన్ని జామతులు,రాజకీయ పార్టీ లకు అతితంగా పిలుపునిచ్చి ముస్లిం సమాజాన్ని కలిపి న్యాయపోరాటం చేయాలని కోరడం ర్యాలీలు నిర్వహించాలని తీర్మానించడం జరిగింది.భవిష్యత్తులో ముస్లిం అడ్వకేట్ ఫోరమ్ వారి నుంచి వక్ఫ్ అమెండమెంట్ బిల్ రద్దు చేసే వరకు పోరాడుతామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో న్యాయవాదులు అబ్దుల్ ఖైర్,బాబావలి,వహిద్, ఖాజా హుసేన్,జాకీర్ హుసేన్,జూనెద్, మాగ్బుల్,సయ్యద్ మొహిద్దీన్,హుసేన్ బాషా,అలీ బేగ్,ఇరాన్, రఫీ, జహీర్,ఇబ్రహీం,మహబూబ్ బాషా,రఫీ, ముజఫర్,ముజాహిర్, మహబూబ్ బాషా, షేక్షవలి,అత్తార్ అన్ను,అల్లాఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## చర్చిలలో మట్టల ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు



**బేతంచెర్ల ఏప్రిల్ 13( పల్లె వెలుగు ).** బేతంచెర్ల పట్టణము నందు మరియు గ్రామాల యందు గుడ్ ఫ్రైడే కు ముందు వచ్చు ఆదివారం ను మట్టల ఆదివారం పండగగా అన్ని చర్చీలా యందు ఈ ఆదివారం ఈత మట్టలు చేత పట్టుకుని పుర గ్రామాల్లో యేసుక్రీస్తు గీతాలు ఆలాపన చేయడం జరిగింది.ఫాస్టర్ డివిఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో బేతంచెర్ల లో మట్టల ఆదివారం నాడు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది.



## నేడు కుప్పంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) ఏప్రిల్ 13 :** కుప్పం పట్టణంలోని కడా కార్యాలయంలో ఏప్రిల్ 14వ తేదీ సోమవారం జరగనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక అంబేద్కర్ జయంతి రోజున ప్రభుత్వ సెలవు దినం కావడంతో కడ స్పెషల్ ఆఫీసర్ వికాస్ మర్మత్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు చేస్తున్నట్లు కడ ఎస్వో వికాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.



## జానకి నిధీశ్ ను అభినందించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్




**నంద్యాల ప్రతినిధి :: ఏప్రిల్ 14 పల్లె వెలుగు** రాజమండ్రిలో జరిగిన అమరావతి చిత్రకళ వీధిలో నంద్యాల ఆర్జియం ఇంటర్నేషనల్ స్కూల్ విదార్థి చిరంజీవి జానకి నిధీశ్ అదుతే ప్రదర్శన చాటాడు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న అత్యంత పిన్న వయస్కుడైన నిధీశ్ నంద్యాల వాసి కావడంతో ఈ విషయం తెలుసుకున్న మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తన కార్యాలయం (రాజ్ టాకీస్) నందు జానకి నిధీశ్ ను అభినందించడం జరిగింది.

## అనకాపల్లి బాణసంచా ప్రమాదంపై ప్రధాని మోదీ

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్గ్రారేతి వ్యక్తం చేశారు. ఈ దురెటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధితులకు ప్రభుత్వం తరపున పూర్తి అండ ఉంటుందని భరోసా ఇచ్చారు. మ ృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ఆర్ఎఫ్) నుంచి రూ. 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నట్లు మోదీ ప్రకటించారు. అదేవిధంగా, గాయపడిన వారికి రూ. 50 వేల రూపాయల పరిహారం అందజేస్తామని తెలిపారు.

# నమ్మకానికి మరో పేరు ఎస్బిఐ బ్యాంక్





### శ్రీ మఠం పీఠాధిపతులు సుబుదేంద్ర తీర్థులకు

**మంత్రాలయం ,న్యూస్ :-** బ్యాంకింగ్ రంగాలలో ప్రజల నమ్మకానికి మరో పేరుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( ఎస్బిఐ) నిలిచిందని మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు సుబుదేంద్ర తీర్థులు అన్నారు.ఆదివారం స్థానిక రాఘవేంద్రస్వామి ముఖ ద్వారానికి ఎదురుగా కారిడారులో నూతనంగా ఆధునీకరించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖను ఎస్బిఐ చైర్మన్ చల్లా శ్రీనివాసుల శెట్టి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ మఠం పూర్వపు పీఠాధిపతులు నవ మంత్రాలయ నిర్మాతగా పేరు గాంచిన శ్రీ సుజయీంద్ర తీర్థుల కాలంలో స్టేట్ బ్యాంక్ ను ఏర్పాటు చేశారని సుమారు యాభై ఏళ్లుగా ఇక్కడ సేవలు అందిస్తుందని తెలిపారు. ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల రుణాలు అందించడంలోనూ రికవరీ విషయంలోనూ ఇప్పటికే ప్రజల మన్ననలు పొందారన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి మన రాయలసీమ వారు కావడం చాలా ఆనందంగా ఉందని అందులోనూ ఆధ్యాత్మికత కలిగిన రాఘవేంద్రస్వామి వారి భక్తులని చెప్పారు. ఇప్పటికే శ్రీ మఠం నుండి కోట్ల రూపాయలు డిపాజిట్లు చేశామని మళ్లీ నంజనగూడు శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం నుండి కోట్లాది రూపాయలు డిపాజిట్ చేస్తామని తెలిపారు. ప్రస్తుత బ్యాంకు మేనేజర్ రాజశేఖర్ ఎప్పుడూ చిరునవ్వుతో ఖాతాదారులను ఆప్యాయతలతో మాట్లాడుతూ ఖాతాదారుల పనులు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిజీనల్ మేనేజర్ టి శ్రీనివాస్ డిజిఎం గులాటి, మేనేజర్ రాజశేఖర్ ఉప్పల, ఫీల్డ్ ఆఫీసర్ రామచంద్ర నాయక్, స్టేట్ బ్యాంకు అధికారులు , నరసప్ప , మహేష్ , రవి , తదితరులు పాల్గొన్నారు.

## గడివేముల మండలంలో ఘనంగా మట్టల ఆదివారం నిర్వహించిన క్రైస్తవులు...



**పల్లె వెలుగు గడివేముల.** నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలో అన్ని పెసర వాయి, గడివేముల భోజనూరు,గడిగరేవుల,, చిందుకూరు, మంచాలకట్ట, గని,అన్ని క్రైస్తవ ఆలయాలలో మండలంలో గల గ్రామాలలో ఆదివారం నాడు మట్టల ఆదివారాన్ని క్రైస్తవ సోదర సోదరీమణులు క్రీస్తు గురించి విధులు వెంట పాటలు క్రైస్తవ భక్తి పాటలతో క్రీస్తు రాకడ గురించి అలరింపజేశారు,ఈ మట్టల ఆదివారం పండగ యొక్క ముఖ్య ఉద్దేశం ఈస్టర్ కు ఒక వారం ముందు తాటాకు ఆదివారం జరుపుకుంటారు మరియు రక్షకుని రాక గురించి పాత నిబంధన ప్రవచనాల నెరవేర్పును సూచిస్తుంది. యేసు జెరూసలేంలోకి ప్రవేశించినప్పుడు, జనసమూహాలు ఆయనను రాజుగా ప్రకటిస్తూ తాటి కొమ్మలు మరియు వస్త్రాలు రోడ్డుపై ఉంచి స్వాగతం పలికారు. ఈ చర్య యేసును మెస్సీయగా వారు అంగీకరించడాన్ని సూచిస్తుంది, అయినప్పటికీ చాలామంది ఆయన రాజ్యం యొక్క స్వభావాన్ని తప్పుగా అర్థం చేసుకున్నారు. లూకా సువార్త ఈ క్షణాన్ని లోతైన వివరాలతో సంగ్రహించి, యేసు లక్ష్యం మరియు ఆయనను స్వాగతించిన వారి ప్రతిస్పందన గురించి విశ్వాసులకు అంతర్ద ృష్టులను అందిస్తుంది. తాటి ఆదివారం క్రైస్తవ గ్రంథంలోని యేసు జెరూసలేంలోకి ప్రవేశించిన కథను గుర్తుచేస్తుంది, ప్రజలు తాటి కొమ్మలను ఊపుతూ స్వాగతం పలికారు . క్రైస్తవులు యేసును తమ హ ృదయాలలోకి స్వాగతించడానికి మరియు ఆయనను అనుసరించడానికి సిద్ధంగా ఉండటానికి ఇది ఒక జ్ఞాపిక అని దీని యొక్క ముఖ్య సందేశం ఈ కార్యక్రమంలో సంఘ కాపరులు సంఘ యవనస్తులు స్త్రీలు పిల్లలు మొదలగున వారు పాల్గొన్నారు..

# జర్నలిస్టుల సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం పెద్దపీట







### -అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు

**అమలాపురం(ఉప్పలగుప్తం) చీఫ్ బ్యూరో, ఏప్రిల్ 13: పల్లె వెలుగు**

జర్నలిస్టుల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. పని చేసే జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్స్, హెల్త్ కార్డ్స్ ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పలగుప్తం మండలం సూరసేన యానాం గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహించిన "డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మెమోరియల్ బీచ్ వాలీబాల్ టోర్నమెంట్" విజేతలకు ఆదివారం ఉదయం బహుమతి ప్రదానం నిర్వహించారు. విజేతగా నిలిచిన అనంతపురం, రన్నర్ తూర్పుగోదావరి, 3వ స్థానం లో నిలిచిన నెల్లూరు జిల్లా జట్లకు ఎమ్మెల్యే ఆనందరావు షీల్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ ృత్తిపరంగా నిత్యం వత్తిడిలో జీవించే జర్నలిస్టుల కోసం ఇలా ఒక అసోసియేషన్ ఏర్పాటు చేసి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఎస్. యానాం బీచ్ ను మరింత అభివ ృద్ధి చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్ లో ఇక్కడ జాతీయ, అంతర్జాతీయ బీచ్ వాలీ బాల్ పోటీలతో పాటు క్రికెట్ టోర్నమెంట్లు కూడా నిర్వహించేలా స్టేడియం నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే ఆనందరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ భవిష్యత్ లో నిర్వహించే కార్యక్రమాలకు కూడా తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే ఆనందరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓబులం ప్రసాద్ మాట్లాడుతూ, కోనసీమలోని అమలాపురం ఎస్ యానం సముద్ర ఒడ్డున ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియేషన్ జర్నలిస్టుల క్రీడాకారులందరినీ ఒకచోటకు చేర్చి బీచ్ వాలీబాల్ ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే ఆనందరావు కు ముందుగా అసోసియేషన్ తరపున క ృతజ్ఞతలు తెలిపారు అసోసియేషన్ అధ్యక్షుడు ఓబులం ప్రసాద్ మాట్లాడుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్, షటిల్ టోర్నమెంట్స్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రచార కార్యదర్శి తలారి నాగలింగ స్వామి, జల పంపిణీ కమిటీ చైర్మన్ దంగేటి చిట్టిబాబు, జనసేన నాయకులు పలచోళ్లపద్మనాభం, తెలుగురాష్ట్రం ఎడిటర్ అయితాబత్తుల రాజశేఖర్, కోనసీమ వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి మూర్తి, టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, పిఈటీలు ఫణి శివకుమార్, సీతారామారావు, తదితరులు పాల్గొన్నారు. మహిళా జర్నలిస్టులు స్వప్న, దేవి యాంకరింగ్ ఆకట్టుకుంది.

## వైభవంగా మట్టల పండుగ




**మంత్రాలయం , న్యూస్ :.** మంత్రాలయం మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చి లో ఆదివారం ఫాస్టర్ రెవరెండ్ వేదనాయకం ఆధ్వర్యంలో మట్టల ఆదివారం వైభవంగా నిర్వహించారు. ముందుగా చర్చిలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మట్టలను చేతిలో పట్టుకుని ఎస్సీ కాలనీలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు యేబు, సుందర్ రాజు, దేవదాసు, ప్రభుదాస్, కుమార్, కయ్యూన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మిరంగనాథస్వామి రథోత్సవంలో పాల్గొన్న... మండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**జూపాడు బంగ్లా మార్చి 13 పల్లె వెలుగు** మండల పరిధిలోని తర్తూరు గ్రామంలో వెలసిన శ్రీరంగనాధుని స్వామి రథోత్సవం ఆదివారం కన్నుల పండువగా జరిగింది . ఈ రథోత్సవానికి ముఖ్యఅతిథిగా నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మండ్రా శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయ సూర్య పాణ్యం నియోజకవర్గ యువ నాయకులు గౌరు జనార్ధన్ రెడ్డి రథోత్సవాన్ని ప్రారంభించారు. అన్ని గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధతో భక్తులు రథోత్సవము తిలకించేందుకు బారులు తీరి రథోత్సవం వెంట గోవింద నామాలు తో పురవీధుల్లో మారుమ్రోగాయి. ఈ నేపథ్యంలో ఆదివారం జరిగిన రథోత్సవానికి వేలాది సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. దేవాదాయ శాఖ ,ఆలయ కమిటీ దేవాదాయ శాఖ ఆనందం వ్యక్తం చేశారు .జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూలర్ సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ ఎస్ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్, సర్పంచ్ పి ఎం నాగిరెడ్డి, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాంద్ర సురేంద్రనాథ్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, గ్రామ నాయకులు రమణారెడ్డి, హనుమంత రెడ్డి, సీఎం రామ్మోహన్ రెడ్డి, మండల నాయకులు గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, తుడిచెర్ల గ్రామ సర్పంచ్ బాల మద్దిలేటి, రవి కుమార్ యాదవ్, పోతులపాడు మాజీ సర్పంచ్ రవి, సుధాకర్, టిడిపి మండల కన్వీనర్లు రమేష్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, నారప్ప రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మరియు నియోజకవర్గ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## వాక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలని మసీదులో ప్రార్థన




**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 13 పల్లె వెలుగు (ప్రతినిధి )** వక్ఫ్ సవరణ బిల్లుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ప్రకటించడం శోచనీయనియమని ముస్లిం పెద్దలు తెలియజేశారు. అనంతపురం నగరంలోని చాందిని మసీదులో ఆదివారం ముస్లింలు నల్ల బ్యాడ్జీలతో ప్రత్యేక నమాజ్ చేశారు. రాజ్యాంగంలోని 14వ ఆర్థిక కు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడిచ్చారన్నారు. పూర్వం ముస్లింలు దానంగా ఇచ్చిన భూములను వాక్ోబిల్లు సవరణ తో ఇస్తానుసారంగా వివరించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మతపరమైన విషయాలలో ఎందుకు ఇంత ఉత్సాహం చూపిస్తున్నాయని చాలామంది ఆశ్చర్యపోతున్నారు. అసలు ప్రభుత్వాలు మతపరమైన సున్నితమైన విషయాలలో జోక్యంతో కలుగజేసుకోకూడదాని ఇది లౌకియవాదానికి వ్యతిరేకమని కొందరు మేధావులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఇది కేవలం మైనార్టీలను అణచివెయ్యడానికి ఓటు బ్యాంక్ పాలిటిక్స్ అని కొందరు మండిపడ్డారు. మేధావి వర్గం రచించిన రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే కార్యక్రమాన్ని ఇచ్చుకుంటే బాగుపడుతుందని యువకులు హితువు పలికారు ఇది ఇలాగే కొనసాగితే, నిన్న మొన్నటి వరకు శ్రీలంక పట్టణ గతి పడుతుందని చాలామంది మేధావులు హెచ్చరించారు. నేటి ప్రభుత్వాలు దేశ అభివ ృద్ధి బిల్లులను ప్రవేశపెట్టాలని మేధావి వర్గం హితువు పలుకుతుంది

# అశోకుని కళలు

### బిర్యాని ఆకుపై.. అంబేద్కం రాజ్యాంగ వజ్రోత్సవ చిత్రం




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 13** ఎమ్మినూరు పట్టణానికి చెందిన చిత్ర కళాకారుడు కదిరికోట అశోక్ కుంచెనుండి బిర్యాని ఆకుపై.. భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు రాజ్యాంగం రచిస్తున్న చిత్రంతోపాటు రాజ్యాంగానికి 75 ఏళ్లు నిండిన సందర్భంగా వజ్రోత్సవాల ప్రతిమను, రాజ్యాంగంలో ఆడ మగ కు సమాన హక్కులు, అంటరానితన నిర్మూలన కోసం "మహద్" చెరువులో నీళ్లు త్రాగించడం , మహానీయుడైన అంబేద్కర్ విగ్రహానికి భారతీయులు నివాళులర్పించే వంటి నమూనాలతో కూడిన చిత్రాలను బిర్యాని ఆకుపై వేయడం పలువురిని ఆకట్టుకుంది. రాజ్యాంగం వజ్రోత్సవాలు, అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు సందర్భంగా పెయింటింగ్ తో వేయడం జరిగిందని అశోక్ తెలిపారు. గతంలో మహనీయుల చిత్రాలను చింత పిచ్చుక, అగ్గిపెట్టె, రావి ఆకు, పుచ్చకాయలపై చిత్రాలను వేసి అందరి ప్రశంసలు అందుకున్నారు.




## శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే .....లబ్బి

**జూపాడు బంగ్లా మార్చి 13 పల్లె వెలుగు )** మండల పరిధిలోని తర్తూరు గ్రామం నందు వెలసిన శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి వారిని బ్రహ్మోత్సవాల్లో భాగంగా నందికొట్కూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వైసీపీ సీనియర్ నాయకులు లబ్బి వెంకటస్వామి ఆదివారం స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఈవో సాయికుమార్ ఆలయ పూజారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి మాట్లాడుతూ తర్తూరు తిరుణాల అంటేనే రాయలసీమలో ఎంతో పేరుగాంచింది ప్రసిద్ధి చెందింది. ఇక్కడికి సుదూర ప్రాంతాల నుండి వేల సంఖ్యలో వచ్చి భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. అలాంటి మహిమగల రంగనాథ స్వామిని ఈరోజు దర్శించుకోవడం అద ృష్టంగా భావిస్తున్నానని స్వామి వారి క ృప కరుణ నియోజకవర్గ ప్రజల మీద రైతుల మీద అందరి మీద ఉండాలని ఆకాంక్షించేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేశ్వర్ రెడ్డి ,పుల్లారెడ్డి,నాగిరెడ్డి,సిపిఐ నాయకులు రమేష్ బాబు వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో మెరిసిన పేదింటి ఆణిముత్యం




**బనగానపల్లె ఏప్రిల్ 13 పల్లె వెలుగు** ఇంటర్ ఫలితాల్లో బనగానపల్లె కొండపేట కాలనీలో నివాసం ఉంటున్న దేవగుడి మహబూబ్ బాషా, వన్నూరుబి దంపతుల కుమార్తె రిజ్వాన భాను పాణ్యం మండలం నెరవాడ వద్ద ఉన్నటువంటి మహాత్మ జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్ ఫర్ గర్ల్స్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నది శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ఫలితాల్లో రిజ్వానా భాను బైపీసీలో 1000 మార్కులకు 947 మార్కులు సాధించింది. దీంతో కళాశాల అధ్యాపకులు ప్రిన్సిపల్ రిజ్వాన భాను ను అభినందించారు. ఈ సందర్భంగా నా తల్లిదండ్రుల క ృషి వల్లనే ఈ మార్కులు సాధించానని విద్యార్థిని తెలిపారు విద్యార్థి తండ్రి మహబూబ్ బాషా నా కూతుర్ని డాక్టర్ గా చూడాలనే ఆశ ఉందని అన్నారు. ఆమె చదువు నిమిత్తం తాను తన కష్టాన్ని నమ్ముకున్నానని తెలిపారు.

## ప్రతిభ చాటిన జులకల్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు




**గూడూరు పల్లె వెలుగు** ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్టు కళాశాల ప్రిన్సిపల్ దిల్షద్ తెలిపారు విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో జూనియర్ ఇంటర్ సీనియర్ ఇంటర్ విద్యార్థులు 91 శాతం ఉత్తీర?త సాధించినట్టు తెలిపారు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఎన్ కవిత జూనియర్స్ సీఈసీ 385/500 కే దివ్యశ్రీ బైపిసి 411/440 కే ప్రేమలీల బైపిసి 416/440 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ విద్యార్థులు అసిఫ్ సిఇసి 893/1000 ఇందు కుమారి బైపీసీ 922/1000 మార్కులు సాధించారు విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు అభినందించారు

# త్రిబుల్ ఐటీ కళాశాలపై చర్యలు తీసుకోవాలి.

**2% రిజర్వేషన్ ఉండగా**
**0.5%రిజర్వేషన్ అమలు**
**అన్యాయం...**
**74 జీవో అమలు చేయాలి....**
**రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్**
**ఆర్ఎస్ఓ డిమాండ్.**

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్, 13 కడప జిల్లా త్రిబుల్ ఐటీ లో స్పోర్ట్స్ కోట విద్యార్థులకు 2% రిజర్వేషన్ ఉండగా 0.5% రిజర్వేషన్ కల్పిస్తూ స్పోర్ట్స్ కోట విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు,ఈ సందరరేగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా యూత్ అడ్వాన్స్మెంట్ టూరిజం కల్చర్ క్రీడలు శాఖ 9-8-2012 74 జీవో ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం శాఖలు,విద్యాసంస్థలు ,స్థానిక సంస్థలు, కార్పొరేషన్ బోర్డులు, అధికారులు, గ్రంథాలయ సంస్థలు, మార్కెట్ కమిటీలు మరియు ఇతర ప్రభుత్వాల ద్వారా నిధులు మంజూరు చేయబడి అన్ని స్థాయిలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు రెండు శాతం 2% స్పోర్ట్స్ కోట రిజర్వేషన్ ఉంటుందని ప్రభుత్వం తెలియజేసింది, అయితే ఈరోజు రాయలసీమ వ్యాప్తంగా ఉన్న ఒకే ఒక్క త్రిబుల్ ఐటీ లో 0.5% స్పోర్ట్స్ క్రీడాకారులకు రిజర్వేషన్ అమలు అవుతుందని 200 విద్యార్థులలో ఒక్క సీటు మాత్రమే వర్తిస్తుందని అయితే 74 జీవో అమలు అయితే 100 కు 2 సీట్లు అమలు అవుతాయని స్పోర్ట్స్ కోటా విద్యార్థులకు న్యాయం జరుగుతుందని వారు విమర్శించారు, స్పోర్ట్స్ కోట విద్యార్థులకు న్యాయం జరగకుండా, త్రిబుల్ ఐటీ లో ఇవన్నీ జరగకుండా,చెవుడు, హ్యాండీక్యాప్ ఇటువంటివి లేకపోయినా సంబంధిత డాక్టర్ల దగ్గర సదరం సర్టిఫికెట్లు తెచ్చుకొని దొంగ దారిలో సర్టిఫికెట్లు తెచ్చుకొని కొంతమంది విద్యార్థులు సీట్లు పొందుతున్న వారికె ప్రిఫరెన్స్ ఇస్తున్నారని వారు తెలియజేశారు, కూటమి రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత స్పోర్ట్స్ కోట విద్యార్థులకు క్రీడాకారుల అభ్యున్నతి క ృషి చేస్తామని 3% రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు జీవో అమలు కాని పరిస్థితి ఉన్న జీవోలను ఇంప్లిమెంట్ చేయలేని ప్రభుత్వాలు 3% పర్సెంట్ ఏ విధంగా అమలు చేస్తారని వారు విమర్శించారు, తక్షణమే కూటమి రాష్ట్ర ప్రభుత్వం కడప జిల్లా ఇడుపులపాయ త్రిబుల్ ఐటీ కళాశాలపై పూర్తిస్థాయిలో




విచారణ చేపట్టి స్పోర్ట్స్ కోట విద్యార్థులకు 74 జీవో ప్రకారం 2% రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలని అదేవిధంగా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత క్రీడాకారులకు 3% రిజర్వేషన్ ఇస్తామని ఇంతవరకు జీవో వదల్లేదు తక్షణమే దీనిని కూడా ఇంప్లిమెంట్ చేయాలని ఈ సందరరేగా రాష్ట్ర ప్రభుత్వానికి విద్యాశాఖ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాం...

## రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలు





వెల్దండ ఏప్రిల్ 13 : వెల్దండ మండల కేంద్ర సమీపంలో గల శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి పై ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు డీ కొనడం జరిగింది %ూ08ఎఖ%9893 కారు మరొకటి %ూ్రా11ూదీ%5758 కార్లు ఓవర్ టెక్ చేయడం విషయంలో ఒకదానికి ఒకటి ఢీకొనడం జరిగింది. ప్రమాదవశాత్తు ఎవరికి ఏం జరగకుండా స్వల్ప గాయాలతో బయటపడడం జరిగింది

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తినీ కొనసాగిద్దాం




నారాయణఖేడ్ ఏప్రిల్/13/ పల్లె వెలుగు నారాయణఖేడ్లో: పల్లవి హై స్కూల్ లో కెవిపిస్, ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్, బ్లడ్ డోనర్ నా:ఖేడ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందరరేగా స్వర? జ్యువెలర్స్ నాగిరెడ్డి సహకారంతో మెగా బ్లడ్ క్యాంపియన్ నిర్వహించడం జరిగింది ఈ సందరరేగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు,జంబల్ సంతోష్, జిల్లా సహాయ కార్యదర్శి గణపతి,నా:ఖేడ్ బ్లడ్ డోనర్ వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ చిస్తీ, హ్యూమన్ రైడ్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు డి.ఓం ప్రకాష్, హ్యూమన్ రైడ్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సంతోష్ రావు పాటిల్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కాన్సిరాం మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని, రాజ్యాంగ పరిరక్షించుకుందామని, అంబేద్కర్ ఏ ఆశయాల కోసం తన రక్తాన్ని అర్పించారు ఆశయాల కోసం అందరిని నడుం బిగించాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్, అరుణ్, మోహన్, నర్సాపూర్ శంకర్, సాయిలు, గౌతమ్, సాయిలు,తదితరులు పాల్గొన్నారు



# విజయవాడలో జరిగిన జాతీయ సమైక్య శంఖారావం



పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 13 రాజ్యసభ ఎంపీ, జాతీయ కాంగ్రెస్ మైనార్టీ సెల్ జాతీయ అధ్యక్షులు జనాబ్ ఇమ్రాన్ ప్రతాప్ ముఖ్యఅతిథిగా విజయవాడలో జరిగిన జాతీయ సమైక్యత శంఖారావం సమావేశానికి స్థానిక ఏపీసీసీ ముఖ్య నాయకులు శ్రీ తులసి రెడ్డి గారు, శ్రీ మస్తాన్వలి గారు, మైనారిటీ ఏపీ సి సి రాష్ట్ర చైర్మన్ శ్రీ దాదా గాంధీ గార్లతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్ ప్రతాప్ గారు మాట్లాడుతూ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం బిజెపి ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన మైనార్టీలకు స్వేఛ లేకుండా మైనార్టీలను దేశవ్యాప్తంగా అనగ తొక్కుతూ ఈ దేశంలో మైనార్టీలు జీవించాలా వద్దా అనే ఒక ముఖ్య ఉద్దేశంతోనే బిజెపి ఆర్ఎస్ఎస్ మిలిత ప్రభుత్వం నడుస్తుందని ఆల్ ఇండియా మైనార్టీ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్ దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా మైనార్టీ చైర్మన్ గారిని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువకుమార్ రెడ్డి, మైనార్టీ సెల్ ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ భాష తదితర నాయకులతో కలిసి ఆల్ ఇండియా మైనార్టీ చైర్మన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చంతో సన్మానించడం జరిగింది. ఈ సందరరేగా రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం మైనారిటీల యొక్క అభివ ృద్ధికి తీసుకున్నటువంటి కార్యక్రమాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవులంబిస్తున్నటువంటి నిర?యాలపై త్రో కుమార్ రెడ్డితో సుదీరంగా చర్చించారు. దేశ ప్రజలందరూ సంక్షేమంగా ఉండాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రావాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రావాలని అలానే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడితే తప్ప ఈ దేశ ప్రజలకి రక్షణ ఉండదని ధ్రువ కుమార్ రెడ్డి తెలియజేశారు

# అనకాపల్లిలో భారీ అగ్నిప్రమాదం..



## ఎనిమిదికి చేరిన మృతులు

అనకాపల్లిచీఫ్ బ్యూరో ఏప్రిల్ 13పల్లె వెలుగు అనకాపల్లి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. బాణ సంచా తయారీ కేంద్రంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఎనిమిది మంది మ ృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి అగ్నిమాపక



సిబ్బందితోపాటు పోలీసులకు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలార్పుతున్నారు. పోలీసులు క్షతగాత్రులను అనకాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా కలెక్టర్ విజయ క ృష?న్ సందర్శించారు. క్షతగాత్రుల కుటుంబాలతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అలాగే సహాయక చర్యలను ఆయన దగ్గరుండి



పర్యవేక్షిస్తున్నారు. ఆ క్రమంలో పీహెచ్సీలో చికిత్స పొందుతోన్న క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స కోసం విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



బినారాయణఖేడ్ ఏప్రిల్ /13/ పల్లె వెలుగు సంగారెడ్డి జిల్లా మనూర్ మండల పరిధిలోని దుధగొండ గ్రామం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన సందరరేగా ఈరోజు గ్రామానికి వెళ్ళి ఇంటి నిర్మాణాలను పరిశీలించిన లినారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లను నిర్మించుకోవాలని ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు ఈ కార్యక్రమంలో దుధగొండ గ్రామం పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని విజయవంతం చేయండి

**దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 13(పల్లె వెలుగు )

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశంలో కొనసాగుతున్న అంటరానితనాన్ని నిర్మూలించడం కోసం తన అనుభవించిన అస్ప ృశ్యతను అధిగమించడం కోసం విద్యాభ్యాసం చేసి ఎన్నో పి హెచ్ డి లు అందుకొని భారతదేశంలోని అంటరానితనాన్ని నిర్మించడానికి ఎన్నో పోరాటాలు చేసి భారతదేశ సాంఘిక ఆర్థిక రాజకీయ పోరాటాలు చేసి భారతదేశాన్ని పరిపాలించే విధంగా భారత రాజ్యాంగాన్ని ఇచ్చిన మహా వ్యక్తి కావున దళిత బహుజనులందరూ రేపు జరగబోయే జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు చంటి భద్రయ్య ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు బోడ రాములు మాదిగ ఇంకా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గద్దం భద్రయ్య ఎంఎస్పి నాయకులు కడప శ్యామ్ బీట్ల కొమురయ్య



బాలరాజు దినకర్ రత్నం దామోదర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# కంపుకొడుతున్న ' కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లు



ములుగు జిల్లా బ్యూరో ఏప్రిల్ 13( పల్లె వెలుగు )

మంగపేట మండలంలో బాటసారులు, ఊరుబయటి ప్రజల అవసరాల కోసం ప్రభుత్వం గ్రామాల్లో నిర్మించిన కమ్యూనిటీ సానిటరింగ్ కాంప్లెక్స్ లు నిర్వాహన సరిగా లేక కంపు కొడుతున్నాయి. స్వఛభారత్ మిషన్ లో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధుల నుండి ఒక్కో సామూహిక మరుగుదొడ్డి నిర్మాణానికి సుమారు రూ. 3 నుంచి 5 లక్షల నిధులతో మండల కేంద్రంతో పాటు కమలాపురం, మల్లూరు, రాజుపేట గ్రామాల్లో నిర్మించారు. పనులు పొందిన గుత్తేదారులు కమ్యూనిటీ సానిటరింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణంలో నాణ్యత పాటించకపోవడం పనులు జరుగుతున్న సమయంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఎస్టిమేషన్ లో పొందుపర్చిన పనులు చేయకుండా తూతూ మంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకుని బిల్లులు పొందినట్లు ఆరోపణలున్నాయి. నిర్మాణాలు పూర్తైన కమ్యూనిటీ సానిటరింగ్ కాంప్లెక్సులను పంచాయతీలకు అప్పగించాల్సి ఉండగా పూర్తి స్థాయిలో పనులు చేయకుండా మధ్యలో వదిలేయడంతో ఆయా గ్రామాల్లో నిర్మించిన సామూహిక మురుగుదొడ్లు నిరుపయోగం గా మారడంతో అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం గా స్వఛభారత్ మిషన్ అబాసుపాలైందని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. పనులు పొందిన కాంట్రాక్టర్లు సామూహిక మరుగుదొడ్ల భవనాలను నాసిరకంగా నిర్మించడంతో పాటు మరుగుదొడ్లకు నీటి వసతి కోసం పైపులైన్లు వేయకపోవడం, నల్లాలు బిగించకపోవడం, నాణ్యమైన తలుపులు, కిటికీలు, వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయకపోవడంతో ముఖ్యంగా మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద, మల్లూరు గుట్ట రోడ్డులో నిర్మించిన కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ లు కంపుకొడుతున్నాయి.

**మంగపేట, మల్లూరు గుట్ట రోడ్డులోని వెంటనే వాడుకలోకి తేవాలి** మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద, మల్లూరు గుట్ట రోడ్డులో నిర్మించిన కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ లను వెంటనే వాడుకలోకి తెచ్చి ప్రజలు, బాటసారులు వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మండల కేంద్రం మీదుగా నిత్యం వందలాది వాహనదారులు, ప్రయాణికులు, బాటసారులకు ఉపయోగంగా ఉంటుంది. మల్లూరు గుట్టకు నిత్యం వందల మంది భక్తులు వస్తుండడంతో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ ను వాడుకలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. వచ్చే నెలలో మల్లూరు హేమాచలంపై స్వామివారి బ్రహ్మోత్సవాలు జరగనున్నందున 10 రోజుల పాటు నిత్యం వేలాది మంది భక్తులు గుట్టకు వచ్చే అవకాశాలుండటంతో సంబంధిత అధికారులు వెంటనే కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ లకు మరమత్తులు చేయించి వాడుకలోకి తేవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## చంద్రబాబును కలిసిన ఆత్మకూరు ఎస్సీ కుటుంబాలు... అండగా ఉంటామని సీఎం భరోసా

పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, ఆత్మకూరు గ్రామానికి చెందిన ఎస్సీ కుటుంబాల వారు సీఎం చంద్రబాబును కలిశారు. ఉండవల్లి నివాసంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేత ృత్వంలో ఆదివారం సీఎంను కలిసి గత ప్రభుత్వ హయాంలో తాముపడ్డ కష్టాలను వివరించారు. 2019-24 మధ్య గ్రామంలోని 127 ఎస్సీ కుటుంబాలు వైసీపీ నేతల దాడులు, దౌర్జన్యాలకు గురయ్యాయని సీఎంకు వివరించారు. గ్రామాల్లో ఉండనివ్వకుండా నాటి ఎమ్మెల్యే పిన్నెల్లి రామక ృష?రెడ్డి ప్రోత్సాహంతో వైసీపీ నేతలు తమను వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు కాపాడుకోవడానికి ఐదేళ్ల పాటు గ్రామాలు వదిలివెళ్లి తలదాచుకున్నామన్నారు. తాము ఊరిలో లేకపోవడంతో ఇళ్లు కూడా ధ్వంసం చేశారని వివరించారు. ఈ సందరరేగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...పార్టీ కోసం పోరాడిన ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. దాడికి ప్రతిదాడి చేయడం టీడీపీ సంస్కృతి కాదని, వైసీపీ బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. వైసీపీ నేతలు ధ్వంసం చేసిన ఇళ్లకు మరమ్మతులు చేయిస్తామని, ఇల్లు లేనివారికి స్థలం కేటాయించి ఇంటిని నిర్మించి ఇస్తామని చెప్పారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం అయ్యే మార్గం చూపిస్తామని హామీ ఇచ్చారు. పాడి, పౌల్ట్రీ పరిశ్రమ ఏర్పాటు చేసి శాశ్వత జీవనోపాధి కల్పిస్తామని అన్నారు. చదువుకున్న యువకులకు శిక్షణ ద్వారా నైపుణ్యాలు పెంచి ఉద్యోగావకాశాలు పొందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆత్మకూరు గ్రామంలోని ప్రతి బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆత్మకూరు గ్రామంలో తప్పకుండా పర్యటిస్తానని సీఎం అన్నారు. అనంతరం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర?యం తీసుకుని అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసినందుకు ఎస్సీ కుటుంబాలు సీఎంకు ధన్యవాదాలు తెలిపాయి.

## నంద్యాల జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో

# మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్





**-ట్రాఫిక్ నిబంధనలు పాటించండి**
**సురక్షితంగా గమ్యం చేరండి**
**-ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా**

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 13 పల్లె వెలుగు ):కర్నూల్ రేంజ్ డిఐజి కోయ. ప్రవీణ్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నంద్యాల పట్టణ కేంద్రంలోని శ్రీనివాస్ సెంటర్, సంజీవనగర్ గేట్ ,కోవెలకుంట్ల జంక్షన్, వై జంక్షన్, మున్సిపల్ ఆఫీస్, పద్మావతి నగర్ ,సిటీ బస్టాండ్, ఆత్మకూరు బస్టాండ్ గాంధీ చౌక్, బైర్మల్ వీధి మొదలగు ప్రాంతాలలో ముఖ్యమైన కూడలలో నంద్యాల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది ఈ స్పెషల్ డ్రైవ్ లో 49 మంది మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడగా వారి వాహనాలను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు ఉంచి తల్లిదండ్రులకు మరియు మైనర్ డ్రైవింగ్ చేసిన వారికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా గారి ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గారు మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నంద్యాల పట్టణ కేంద్రంలో స్కూళ్ళు,కళాశాలలో ముఖ్యమైన కూడళ్లలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో (మోటార్ వాహన చట్టం నిబంధనలు) %వీఎ-ూాష్% గురించి దృశ్యమాధ్యమాల ద్వారా మరియు సమావేశాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కానీ మీలాంటి కొందరు వాటిని పాటించకపోవడం వల్ల మీరు ప్రమాదంలో పడటమే కాకుండా ఇతరులను కూడా ప్రమాదంలో నెట్టివేసే అవకాశం ఉందని కావున మైన డ్రైవింగ్ చేయరాదని పోలీస్ వారి యొక్క మాటలను గడిచిన పెడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కౌన్సిలింగ్ నిర్వహించారు. అత్యుత్సాహంతో అతివేగంగా వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలకు గుర్కై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడంతోపాటు, ప్రాణాలు కోల్పోతున్నారు. కావునప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తల్లిదండ్రులకు మరియు మైనర్లకు తెలియజేయడం జరిగింది.తల్లితండ్రులు తమ పిల్లలకు ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కల్పించడంతోపాటు మైనర్ డ్రైవింగ్ ను ఎట్టి పరిస్థితులలో ప్రోత్సహించరాదని ఏదైనా అనుకోని విధంగా ప్రమాదం జరిగితే కుటుంబాలలో తీరని నష్టం ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో

# రోగులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించండి



**-రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించండి**
**-ఆసుపత్రి అభివృద్ధి కమిటీలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**
**-ఆసుపత్రికి అవసరమైన పరికరాల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వండి**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 13 .పల్లె వెలుగు ):ప్రతిరోజు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు దాదాపు 1500 రోగులు వస్తుంటారని వచ్చే రోగులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఆదివారం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. కమిటీ సభ్యులు సి.శ్రీదేవి, శ్రీరామమూర్తి, శివశంకర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఏ. శ్రీదేవి, జిజిహెచ్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి, డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు దాదాపు 1500 రోగులు వస్తుంటారని వచ్చే రోగులకు అన్ని మౌలిక సదుపాయాలు ఉండడంతో పాటు డాక్టర్లు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, త్రాగునీటి వసతి, మౌలిక సదుపాయాల మరమ్మతులను హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ నిధుల నుండి వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. ఇప్పటినుండి ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించి అవసరమైన పరికరాలు, వైద్య సిబ్బంది తదితర అంశాలపై చర్చించి అవసరమైన నిధులు సమకూర్చుకొని అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని మంత్రి జిజిహెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు.ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో డాక్టర్లు అందరూ కూడా అందుబాటులో ఉండి పేదవారి పట్ల మానవతా దృక్పథంతో మంచి వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రికి ఒక గుర్తింపు తీసుకురావాలన్నారు. ఆసుపత్రిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొంటూ కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలన్నారు. రహదారి ప్రమాదాలకు గురైన క్షతగాత్రులకు ఇతర అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి అందించేందుకు క్రిటికల్ కేర్ యూనిట్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని మంత్రి ఆదేశించారు. గతంలో పెండింగ్ ఉన్న ఎలక్ట్రికల్, ప్లంబరింగ్ స్వేషనరీ, సిసి కెమెరా తదితర బిల్లులకు సంబంధించిన నిధులను ఆమోదించామన్నారు. ఆసుపత్రికి అవసరమైన తాగునీటి సౌకర్యాన్ని అమృత స్కీం కింద ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను మంత్రి ఆదేశించారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు పేద ప్రజలు వైద్యం కోసం ఎంతో నమ్మకంతో వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రిలో ఉన్న వసతులను మరింత పటిష్టం చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. హాస్పిటల్లో పారిశుద్ధ్య లోపం, టాయిలెట్ల నిర్వహణ లేకపోవడం, త్రాగునీటి సమస్య, పరికరాలు లేకపోవడం, పరికరాలు ఉంటే టెక్నీషియన్స్ లేకపోవడం



తదితర లోపాలు ఉన్నట్లు హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు కమిటీ దృష్టికి తీసుకొచ్చారని ... వీటన్నింటినీ ప్రాధాన్యతా క్రమంలో సమకూర్చాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. సివిఎఆర్ నిధులతో ఆర్వో ప్లాంట్, సీసీ కెమెరాల ఏర్పాటు చేయిస్తామని ప్రొసీజర్ ప్రకారం ఎస్టిమేట్ ప్రతిపాదనలు సిద్ధం చేసి దస్త్రాలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీ, డయాలసిస్, ఎక్స్ రే ఎక్విప్మెంట్, బ్లడ్ బ్యాంకులో రిఫ్రిజిరేటర్లు, 24 గంటల ల్యాబ్, బయో కెమిస్ట్రీ కి సంబంధించిన డిస్టిల్ వాటర్, తదితర పరికరాలకు అవసరమైన వైద్య పరికరాలను హాస్పిటల్ డెవలప్మెంట్ నిధుల నుండి వినియోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. హాస్పిటల్ కు అన్ని విధాల సపోర్ట్ ఇచ్చి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రిలో నీటి కొరత లేకుండా మున్సిపల్ అధికారుల సమన్వయంతో ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.



# డ్రోన్ కెమెరాతో ట్రాఫిక్ పరిశీలన.



**ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక దృష్టి**

కర్నూలు పల్లె వెలుగు . కర్నూలు నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదివారం తెలిపారు.కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాలతో కర్నూల్ పట్టణంలో పోలీసులు డ్రోన్ తో నిఘా పటిష్టం చేశారు.ఆదివారం సాయంత్రం కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ ట్రాఫిక్ ను పరిశీలించారు.ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ... నిబంధనలు పాటించని వారిని గుర్తించి జరిమానాలు విధిస్తామన్నారు. ఓవర్ స్పీడ్, సెల్ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌లను గుర్తిస్తామన్నారు.ప్రధాన సర్కిళ్లతోపాటు ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలను వినియోగిస్తామన్నారు.ప్రధాన రహదారులు, కూడళ్లు, వివిధ కాలనీల్లోని వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పై ప్రధాన దృష్టి సారిస్తున్నామన్నారు.ట్రాఫిక్ జామ్ కాకుండా డ్రోన్ ద్వారా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు.
ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు ఇరుకు రోడ్లలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో పరిశీలన చేసి సమీక్షించారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనాలు.



కేసముద్రం, ఏప్రిల్ 13 పల్లె వెలుగు ఆదివారం కేసముద్రం మండల కేంద్రంలో 10వ తరగతి అపూర్వ సమ్మేళనాలు నిర్వహించారు. కేసముద్రం మున్సిపాలిటీ లోని విలేజ్ కేసముద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరం విద్యార్థులు రజతోత్సవ సమ్మేళనం నిర్వహించారు. అలాగే అమీనాపురం లోని కృషి విద్యానికేతన్ హైస్కూల్ లో 2004-2005 విద్యా సంవత్సరం విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో పాల్గొన్న వారు తమ జ్ఞాపకాలను నెమరువేసుకుని, నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు.



## బ్రహ్మంగారి తండాలో దుర్గమ్మ ఆలయానికి ఎంపీ, ఎంఎల్ఏ లు విరాళం అందజేత.





కేసముద్రం, ఏప్రిల్ 13 పల్లె వెలుగు :కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మంగారి గుడి తండాలో నిర్మిస్తున్న కనకదుర్గ ఆలయానికి మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ రూ.20 వేల 516 లు, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ రూ.20 వేల విరాళాలను నిర్మాణ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే లు అడిగిన వెంటనే లేదనకుండా సహృదయంతో ఇవ్వడం పట్ల నిర్మాణ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు, జాటోత్ హరీష్ నాయక్ చేతుల మీదుగా దుర్గమ్మ గుడికి విరాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వేముల శ్రీనివాస్, మాజీ వార్డ్ సభ్యులు బానోత్ బాలు నాయక్, గుగులోత్ రమేష్, వీరు, తండావాసులు పాల్గొన్నారు.

## విగ్రహ శుద్ధి కార్యక్రమం



వెల్దండ ఏప్రిల్ 13 : వెల్దండ మండల కేంద్రంలో %డాటీ%,బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బిజెపి పార్టీ పిలుపు మేరకు జాతీయ రహదారిపై మేరకు బీసీ కమిషన్ సభ్యులు ఆధ్వర్యంలో విగ్రహం శుద్ధి చేసి జ్యోతి వెలిగించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి గారు బిజెపి మండల అధ్యక్షులు కర్నిస్టె యాదగిరి బిజెపి సీనియర్ నాయకులు జంగయ్య యాదవ్ గారు రామస్వామి కృష్ణా?రెడ్డి తంబాల్ యాదవ్ శ్రీశైలం శ్రీనివాస్ రెడ్డి పాండు కొండల్ రవికుమార్ దేవేందర్ సూద కుమార్ గెల్లయ్య రాజు ఉమేష్ కెంచ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## నందివర్గం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**23 ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు**



బిజినేపల్లె, ఏప్రిల్ 13 పల్లె వెలుగు బిజినేపల్లె మండలంలోని నందివర్గం హైస్కూల్ నందు 1997-2002 పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 23 ఏళ్ల తరువాత మిత్రు లు అంత ఒకేచోట కూడి అపూర్వ జ్ఞాపకాలను పంచుకున్నారు. పూర్వ ప్రధానోపాధ్యాయులు పక్కీరెడ్డి, ఎస్.వి. కృష్ణా?రెడ్డి, కుమార బాబు, భాస్కర్ రెడ్డి , రామ శర్మ , రామి రెడ్డి, పద్మావతి, సురేష్ బాబు , వెంకట సుబ్బయ్య మొత్తం 16 మంది పూర్వపు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఒకే చోట కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఈ కార్యక్రమానికి పూర్వ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల విజయగాథలను ప్రశంసించారు. పూర్వపు ఉపాధ్యాయులు విద్యార్థులతో తమ మధుర జ్ఞాపకాలను పంచుకుంటూ తిరుగులేని పాఠశాల కాలాన్ని గుర్తు చేశారు. పూర్వ విద్యార్థులు సుదర్శన్ , కళ్యాణి, గాయత్రి, లక్ష్మీ, మహేంద్ర, మోహన్ రావు , సుబ్బ కృష్ణ? , వీరాంజ నేయ రెడ్డి, విశ్వనాథ్ నాగేంద్ర,అల్తాఫ్ , నరేశ్ , షరీఫ్, రామ సుబ్బమ్మ అప్పటి స్మృతుల వయసులో నడుచుకుంటూ తమ ఉపాధ్యాయుకు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. 85 మంది పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనానికి హాజరై వారి అనుభవాలను పంచుకోవడంతో ఈ సమ్మేళనం మరింత ఉత్సాహభరితంగా మారింది. విద్యార్థులంతా పాఠశాల అభివృద్ధికి 1,50, 000 ఖర్చు పెట్టి స్టేజి నిర్మాణం కావించారు. అంతే కాక తర్వాత కూడా తమ వంతు సహకారం అందించాలని నిర్ణయించుకున్నారు. మిత్రబృందం అందించిన ఉపాధ్యాయుల మార్గదర్శకత అందరిని ఆకట్టుకుంది. ఈ సమ్మేళనం పూర్వ విద్యార్థుల హృదయాల్లో నిలిచిపోయే మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుందన్న అభిప్రాయాన్ని అందరు వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థులు తోటి స్నేహితులను చూసి ఒకరినొకరిని ఆలింగనం చేసుకుని తరగతి గదిలో చేసిన అల్లర్లను జ్ఞాపకం చేసుకొని సంతోషంతో ఉప్పొంగిపోయారు.

# ఇంటర్ ఫలితాలలో నంద్యాల నారాయణ విద్యార్థులు ప్రభంజనం




**నంద్యాల ప్రతినిధి:: ఏప్రిల్ 13 పల్లె వెలుగు** ఈ నెల 12 న విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి మరియు ద్వితీయ సంవత్సరం ఫలితాలలో నంద్యాల నారాయణ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు 2025 ఇంటర్ లో మంచి ఫలితాలు సాధించిన సందర్భంగా నారాయణ కళాశాల విద్యార్థులు నంద్యాల జిల్లా లో ప్రథమ స్థానంలో నిలిచి నారాయణ కళాశాలల ఖ్యాతి పెంచారు. నంద్యాల జిల్లాలో నారాయణ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ సాధించడంతో డిస్ట్రిక్ట్ కోర్ డీన్ పి.లింగేశ్వర రెడ్డి , డీన్ వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు. నంద్యాల జిల్లాలో ప్రథమ మరియు ద్వితీయ సవంత్సరం ఫలితాలలో అత్యధిక ఉత్తీర?త శాతం సాధించి నంద్యాల టౌన్ టాప్ గా నిలిచింది. అత్యధిక మార్కులు సాదించిన విద్యార్థులను అందుకు కృషి చేసిన ప్రిన్సిపాల్ కె.కృషా? రెడ్డి, ఏ.జి.ఎం. డి.అంజన్ కుమార్ రెడ్డి లను మరియు అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు.ప్రథమ సంవత్సరం ఇంటర్ ఎంపీసీ విభాగం లో శివ ప్రియ, తేజేశ్వర్ చెన్న 465/470 మార్కులతో నంద్యాల జిల్లాలో మొదటి స్థానం లో నిలిచారు అలాగే ఎం.దివ్య సిరి,వి.నాగ తేజ 464/470, 460 మార్కులకు పైగా 18 మంది, 450 కి పైగా 36 అలాగే 400 పైగా 148 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఇంటర్ బైపీసీ విభాగం లో జి.సరియు 436/440 మార్కులతో నంద్యాల జిల్లా ప్రథమ స్థానం లో నిలిచింది. షేక్ నసిఫా 431/440, ఫైజియా, ప్రీతీ బాయి 430/440 మార్కులు సాధించారు అలాగే 17 మంది విద్యార్థులు 400 మార్కులకు పైగా సాధించారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఎంపీసీ విభాగం లో సాయి గ్రీష్మంజలి 988/1000 మార్కులతో కాలేజీ టాపర్ గా నిలిచింది అలాగే 985/1000 వి.కేదారేస్వరి మార్కులు సాధించారు. అలాగే 8 మంది విద్యార్థులు 980 మార్కులు పైగా సాధించారు. అంతేగాక తమ కళాశాలకు చెందిన 114 మంది విద్యార్థులు 900 మార్కులు పైగా సాధించారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్ బైపీసీ విభాగం లో షైక్ సాబేర 986/1000 మార్కులు,%ూ%.హర్షిత 983/1000, సుబ్బా హర్షిత 982/1000, 17 మంది విద్యార్థులు 900 మార్కులు పైగా సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.కృష? రెడ్డి, ఏ జి ఎం డి అంజన్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాదించిన విద్యార్థులను అందుకు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని అభినందించారు.

# ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతాం

### మండల ఎస్సై మహమ్మద్ రఫీ



**సిద్ధవటం పల్లె వెలుగు ఏప్రిల్ 12** మండలంలోని ఇసుక అక్రమ రవాణా స్థావరాలు పై ఉక్కు పాదం మోపుతామని మండల ఎస్సై మహమ్మద్ రఫీ తెలియజేశారు మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో ఎస్సై మహమ్మద్ రఫీ ఆదివారం మాట్లాడుతూ గృహ నిర్మాణాల అవసరాలకు మాత్రమే మండల పరిధిలో ఉన్న గ్రామా నివాసులు ఇసుక ఉపయోగించుకోవాలని ఉచిత ఇసుక విధానం ముసుగులో పెన్నా పరివాహ గ్రామాలైన మాచుపల్లి, డేగన వారి పల్లి, లింగంపల్లి,టక్కోలి గ్రామాల నుండి ట్రాక్టర్ల ద్వారా కడప కు రవాణా జరుగుతున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని ఆ ప్రాంతాలలో దాడులు నిర్వహించి ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతామని ఇప్పటికే కొన్ని స్థావరాలపై నిఘా వేసి ఉంచామని ఆయన అన్నారు

# ములుగు జిల్లాలో మరోసారి పెద్దపులి సంచారం






**ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 13( పల్లె వెలుగు** ములుగు జిల్లా గతంలోనూ పెద్దపులి సంచారానికి కేంద్రంగా మారింది. తాడ్వాయి, మంగపేట, ఏటూరునాగారం మండలాల్లో పులుల కదలికలు ఎన్నోసార్లు కనిపించాయి. 2023లో తాడ్వాయి మండలంలోని కామారం అటవీ ప్రాంతంలో ఓ పెద్దపులి పశువుల మందపై దాడి చేయాలని ప్రయత్నించింది. అదే సంవత్సరంలో మంగపేట మండలంలో ఓ లేగదూడను పులి దాడి చేసి చంపేసింది. కొద్దిరోజులకు మంగపేట మండలం సమీపంలోని గొత్తికోయ గూడెం వద్ద మేతకోసం వెళ్లిన ఆవుల మందపై మరోసారి పులి దాడి చేసి, దూడను చంపింది. ఈ తరహా సంఘటనలు పశుపాలకుల్ని భయాందోళనకు గురిచేశాయి.

**అవును తిన్న పెద్దపులి**

**భయపడుతున్న స్థానిక ప్రజలు** ములుగు జిల్లా తాడువాయి అడవుల్లో గుత్తి కోయగూడెంలో పరిస ప్రాంతంలో పెద్దపులి కలకలం రేపింది ములుగు జిల్లా భూపాలపల్లి జిల్లా పరిధి అడవి ప్రాంతంలో కొంతకాలంగా పెద్దపులి సదరిస్తున్నట్లు ప్రజలు భయాందోళన గురిచేస్తుంది తాడువాయి మండలం బయకపేట గ్రామ పరిధిలో గల బూడిద పెంట గుత్తి కోయ గూడానికి సమీపంలో ప్రాంత అడివిలో పెద్దపులి సంచరిస్తున్నట్లు కలకలం రేపింది. గుత్తి కోయగూడెం కి చెందిన ఒక వ్యక్తి చెందినఆవుపై పులి దాడి చేసి తిన్న అవశేషాలు దృశ్యాలు చూసిన గుత్తి కోయలు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది. సమాచారం తెలుసుకున్న అడవిశాఖ అధికారులు గుత్తి కోయ గూడానికి చెందిన వారితో ఆవు మృతి చెందిన స్థలానికి వెళ్లి దాడి చేసిన ఆనవాళ్లు పెద్దపులి యొక్క పాదముద్రలు చూసి గుర్తించారు. ఆవు పై దాడి చేసి రెండు రోజులు అవుతుందని అధికారులు అనుమానాలు వ్యక్తం చేశారు. పెద్దపులి యొక్క పాదముద్రలు చూసిన ఫారెస్ట్ అధికారులు మేడారం అడవుల వైపు వెళ్లినట్లు అధికారులు గుర్తించారు. మేడారం సమీపంలో ఉన్న గ్రామాలలో ప్రజలు భయంతో ఉలిక్కి పడుతున్నారు. మేడారం దగ్గర ఉన్నటువంటి గ్రామాలు కల్వపల్లి కన్నెపల్లి కొత్తూరు దొడ్ల మల్యాల రెడ్డిగూడెం కొండాయి ఐలాపురం గిరిజన గ్రామాలలో ఉన్న ప్రజలు భయాందోళన గురవుతున్నారు.అడవి శాఖ అధికారులు గిరిజనులు ఆదివాసులు అడవుల్లో వెళ్ళకుండా అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు అలాగే పశువుల కాపరులు మైదాన ప్రాంతానికి వెళ్లాలని అడవిలో పోయేటప్పుడు పశువుల కాపరులు ముకుముడిగా వెళ్లాలని తెలిపారు. గిరిజన గ్రామాల ప్రజలు యువకులు కర్రలురాళ్లు పట్టుకొని పెద్దపులి ఎటునుండి వచ్చి దాడి చేస్తుందో తెలియదు కాబట్టి యువకులు అప్రమత్తంగా ఉండాలి. ఎవరి గ్రామాల యువకులు వారే అప్రమత్తంగా ఉండే కాపాడుకోవాలని అధికారులు సూచించారు. ఫారెస్ట్ అధికారులు పెద్దపులి సంచరించే ప్రాంతం గుర్తించే పనిలో ఉన్నారు కెమెరాల ద్వారా ట్రాక్ చేసే పనిలో ఉన్నారు. ఏది ఏమైనా మేడారం చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు

**ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు** మేడారం, బయ్యక్కపేట అటవీ ప్రాంతాల్లో పులి పాదముద్రలు కనిపించిన నేపథ్యంలో ఫారెస్టు అధికారులు ఈ అంశాన్ని లోతుగా పరిశీలిస్తున్నారు. భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం ఓ ఆవును చంపిన తర్వాత పులి మేడారం వైపు కదిలినట్టు అంచనా వేస్తున్నారు. పాదముద్రలు కనిపించగానే అటవీ శాఖ అధికారులు స్పందించి, గాలింపు చర్యలు ప్రారంభించారు. ప్రత్యేక బృందాలతో పులి కదలికలను గమనించడానికి కెమెరాలు, డ్రోన్లు ఏర్పాటు చేస్తున్నారు.

**పశువుల కాపరులకు హెచ్చరికలు జారీ** గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఫారెస్టు అధికారు%స్త్ర%లు పశువుల కాపర్ల కు హెచ్చరికలు జారీ చేశారు. పశువులను అడవులవైపు మేపడానికి ఒంటరిగా వెళ్లకూడదని, సమూహంగా వెళ్లాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం పూట లేదా సాయంత్రం వేళల్లో పశువులను తీసుకెళ్లేటప్పుడు అధిక జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

**మేడారం కావడంతో మరింత అలర్ట్** మేడారం ప్రాంతం కావడం వల్ల మరింత అప్రమత్తత అవసరమని అటవీ శాఖ అధికారులు భావిస్తున్నారు. ప్రపంచ ప్రసిద్ధ మేడారం సమ్మక్క–? సారలమ్మ సన్నిధికి భక్తులు వస్తుంటారు. వెళుతుంటారు ఏ చిన్న పొరపాటు కూడా పెద్ద ప్రమాదానికి " దారి తీమొచ్చనే ఫారెస్ట్ అధికారులు అప్రమత్తతతో మరింత జాగ్రత్తతో ముందుకెళ్తున్నారు.




# రోళ్ళ బోడు బేస్ క్యాంప్ ఆకస్మిక తనిఖీచేపెట్టిన కడప డిఎఫ్ఓ

**సిద్ధవటం పల్లె వెలుగు ఏప్రిల్ 13** సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ అటవీ ప్రాంతమైన రోళ్ళ బోడు బేస్ క్యాంపును కడప డిఎఫ్ వినీత్ కుమార్ ఆదివారం ఆకస్మిక తనిఖీ చేపట్టి పలు సూచనలు సిబ్బందికి తెలియజేశారు సమస్యాత్మక అటవీ ప్రాంతాలైన గొల్లపల్లి రోళ్ళబోడు, సిద్ధవటం ఫారెస్ట్ బీట్ అటవీ ప్రాంతాలలో తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా కడప డిఎఫ్ఓ మాట్లాడుతూ ఫారెస్ట్ రేంజ్ పరిధి లోని కొన్ని సమస్యాత్మక ప్రదేశాలలో తనిఖీలు చేపట్టి సిబ్బందికి సలహాలు సూచనలు అందించామని అటవీ సంపద సంరక్షణకై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని గ్రామాల్లో ఎవరైనా అనుమానితులు సందర్శిస్తే సమాచారం తెలపాలని వన్యప్రాణులు వేసవికాలంలో గ్రామ సమీపంలోని పొలాల వద్దకు వచ్చిన ఎటువంటి హాని తలపెట్టకుండా సిబ్బందికి సమాచారం తెలపాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి డిప్యూటీ రేంజర్ ఓబులేసు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట



## కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి..

**పల్లె వెలుగు గడివేముల.** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల పరిధిలోగల గ్రంధివేముల గ్రామంలో ఆదివారం శ్రీఆంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి సందర్భంగా గ్రామ నాయకులు అర్చకులు ఆమెకు అపూర్వ స్వాగతం పలికారు, అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు, అనంతరం స్వామి వారికి కుంకుమార్చన ఆకు పూజ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి గ్రామ నాయకులు, పంట రామచంద్రారెడ్డి,రామ్మోహన్ రెడ్డి మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, దేశం రమణారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, ఒడ్డు లక్ష్మీదేవి,పంట దిలీప్ కుమార్ రెడ్డి, అనసూయమ్మ, సుభద్రమ్మ, పంట వెంకటరామిరెడ్డి, చంద్రహాసరెడ్డి, మల్లికార్జున,ఈశ్వర్ రెడ్డి, గడివేముల పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగార్జున రెడ్డి ఎలాంటి ఆవంచనయు సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది భారీ



బందోబస్తు నిర్వహించారు, వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ,ఇందులో మండల టిడిపి నాయకులు గ్రామ ప్రజలు భక్తులు స్త్రీలు పాల్గొన్నారు..

# ములుగు జిల్లా కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి సంబరాలు బస్టాండ్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి,అనంతరం కలెక్టర్ ఆఫీస్ నందు మీటింగ్ నిర్వహించబడును వంగ రవి యాదవ్ బీసీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు**



**ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 13( పల్లె వెలుగు** సోమవారం ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా ములుగు నియోజకవర్గంలోని జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించబడును. అనంతరం,బస్టాండ్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ కొనసాగించి,కలెక్టర్ ఆఫీస్ నందు సమావేశం నిర్వహించబడును.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు-శ్రీ పైడాకుల.అశోక్ గారు మరియు తెలంగాణా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి-దనసరి.సూర్య విచ్చేస్తున్న సందర్భంగా జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,బ్లాక్ నాయకులు,అనుబంధసంఘాల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,మండల నాయకులు,అన్ని గ్రామాలలోని నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని , కోరుతున్నాము

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల పేరిట శాపం

**అకాల వర్షం కారణంగా నష్టపోయి పురుగుల మందు తాగి చనిపోయిన యలం నరసింహారావు కుటుంబానికి 30 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలిలి ప్రభుత్వం భరోసా ఇవ్వకపోవడంతో రైతు బలి చనిపోయిన యాలం నరసింహ రావు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ జెడ్పీ చైర్మన్**



**ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 13( పల్లె వెలుగు** మంగపేట మండలంలోని మెట్ల గూడెం గ్రామానికి చెందిన యాలం నరసింహారావు గారు ఇటీవల కురిసిన అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన ప్రభుత్వం భరోస ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురై ఏప్రిల్ 10 తెల్లవారుజామున పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా అత్యవసర వైద్యం కోసం వరంగల్ ప్రైవేట్ హాస్పటల్లో చేర్పించినారు, ఏప్రిల్ 13 రోజున వరంగల్లోని ఏకశిలా హాస్పిటల్ లో రైతు యాలం నరసింహారావు చనిపోవడం జరిగింది, ఈ విషయం తెలుసుకున్న మాజీ జెడ్పి చైర్పర్సన్, టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి గారు హాస్పిటల్ చేరుకొని వారి కొడుకు కూతురుతో మాట్లాడి ప్రభుత్వం నుండి రావలసిన సహాయం అందస్తానని మనోధైర్యం నింపారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రైతును కోల్పోయామని, పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న యాలం నరసింహారావు కుటుంబానికి 30 లక్షల ఎక్స్గ్రేషియా తో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని ములుగు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగు జ్యోతి గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గొర్రె మొగిలి, బైకాని సాగర్, ఎట్టి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## [illegible]



**సిద్ధవటం ప్రతినిధి పల్లె వెలుగు ఏప్రిల్ 13** మండలంలోని పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామ బస్టాండ్ వద్ద వెలసిన శ్రీ నడివీధి గంగమ్మ అమ్మవారి జాతర ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.బాకరాపేట గ్రామస్తుల ఆధ్వర్యంలో అమ్మవారిని పసుపు కుంకుమ,పుష్ప మాలలు, నిమ్మకాయల మాలతో సుందరంగా అలంకరించారు గుడిని మామిడి ఆకులు, వేపాకు,గజమాలలతో అలంకరించారు.మహిళలు భోనాలు వండి నెత్తిన పెట్టుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు.భక్తులు వేకువజాము నుంచే వచ్చి అమ్మవారిని దర్శించుకుని

# మేడారం అడవిలో ఆవుపై దాడిచేసి చంపిన పెద్దపులి భయాందోళనలో ప్రజలు.





### అప్రమత్తంగా ఉండాలన్న అధికారులు

**ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 13) పల్లె వెలుగు** ములుగు జిల్లాలో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. పులి మేడారం వైపు వెళ్లినట్లు ఫారెస్ట్ సిబ్బంది అడుగులు గుర్తించారు. పెద్దపులి కోసం అన్వేషిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఉలా ఉన్నాయి. ములుగు జిల్లా మేడారం టెరిటోరియల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్పూర్ రేంజ్ లో పరిధిలో సరిహద్దు అడవి ప్రాంతాల్లో.. పులి సంచరిస్తుందని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. మేడారం, మహాదేవపూర్ సరిహద్దు అడవిలో బయ్యక్కపేట– కాల్వపల్లి అడవి మధ్యలో బాంచమడుగు, రెండు వాగుల గడ్డ ప్రాంతంలో ముసలమ్మపెంట గుత్తి కోయ గూడెంకు చెందిన పొడియం సత్యం అనే ఆదివాసి గిరిజన రైతు యొక్క ఆవును గత రెండు రోజుల క్రితం 11వ తారీకు శుక్రవారం నాడు పులి దాడి చేసి చంపినట్లు అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. పులి పాద ముద్రలను కూడా గుర్తించారు. దీంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ములుగు జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ ఆదేశాల మేరకు మేడారం (బయ్యక్కపేట) రేంజ్ ఆఫీసర్ ఎల్లయ్య ఆధ్వర్యంలో ఫారెస్ట్ సిబ్బంది టీములుగా ఏర్పడి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. పులి సంచారం అడుగుజాడలు తెలుసుకునేందుకు తాడ్వాయి మండలంలోని బయ్యక్కపేట, కాల్వపల్లి, నార్లాపూర్, సరిహద్దు మండలాలైన కన్నాయిగూడెం మండలం ఐలాపూర్, ఎటునాగారం మండలం, కొండాయి అడవుల్లో ముమ్మరంగా పర్యటిస్తున్నారు. ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భయాందోళనలకు గురికా వద్దని సూచించారు. అడవి ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లరాదని అడవి ప్రాంతాల్లో ఉండే గిరిజనులకు హెచ్చరించారు. అలాగే వన్యప్రాణులకు ఎలాంటి హాని తలపెట్టద్దని, ఎలాంటి సమాచారం ఉన్న దగ్గర్లోని ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## నేడు హేమావతి గ్రామ సచివాలయ కార్యాలయంలో గ్రామసభ

**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 13:** మండల పరిధిలోని హేమావతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ( నేడు ) గ్రామసభ నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయితీ కార్యదర్శి నరేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ సర్పంచ్ తిప్పే స్వామి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణములో గ్రామసభ నిర్వహిస్తామని గ్రామ ప్రజలు అందరూ హాజరై గ్రామసభను విజయవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శి నరేష్ బాబు పేర్కొన్నారు.

## డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ జన్మదిన వేడుకలు విజయవంతం చేయండి

**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 13:** మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముంబాగాన ఉన్న అమరాపురం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్మృతి వనం నందు అమరాపురం మండలం దళిత నాయకుల ఆధ్వర్యంలో 135వ జయంతి వేడుకలు విజయవంతం చేయాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు. నేడు అనగా 14-04-2025 వ తేది సోమవారం ఉదయం 10.00 గంటలకు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన జయంతి ఉత్సవంలో పాల్గొని అనంతరం పురవీధుల గుండా అంబేద్కర్ చిత్రపటాన్ని బైక్ ర్యాలీ ద్వారా ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. అలానే శృతి వనం నుండి భారీ ఎత్తున హేమావతి గ్రామం వరకు బైక్ ర్యాలీ ద్వారా వెళ్లి రావడం ఉంటుందని అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయుటకు ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అమరాపురం మండలం దళిత నాయకులు పిలుపునిచ్చారు.

## పల్లకీ ఉత్సవం



**(శ్రీశైలం ఏప్రిల్ 13 పల్లె వెలుగు)** లోకకల్యాణంకోసం దేవస్థానం (13.04.2025) రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర?మి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.... అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి. ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది.

# పెద్ద చదువులకు గిరాకీ!

### ఇంటర్‌లో భారీగా పెరిగిన ఉత్తీర?త
### 2024లో 3.06 లక్షల మంది పాస్ కాగా.. ఈ ఏడాది 3.51 లక్షల మంది
### పెరిగిన ఉత్తీరు?లు 44,993 మంది
### ఇంజనీరింగ్, డిగ్రీ కోర్సులకు డిమాండ్
### ఈ ఏడాది అడ్మిషన్లు పెరిగే అవకాశం

**అమరావతి, ఏప్రిల్ 13** రాష్ట్రంలో ఉన్నత విద్యకు డిమాండ్ పెరిగే పరిస్థితి కనిపిస్తోంది. తాజాగా విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తీర?త శాతం భారీగా పెరగడమే ఇందుకు కారణం. సెకండియర్ విద్యార్థులు 2024లో 3,06,528 మంది ఉత్తీరు?లైతే, ఈ ఏడాది ఆ సంఖ్య 3,51,521కు పెరిగింది. అంటే గతేడాదితో పోలిస్తే 44,993 మంది అదనంగా ఇంటర్ పాస్ అయ్యారు. సప్లిమెంటరీ పరీక్షల తర్వాత ఉత్తీరు?లు ఇంకా పెరుగుతారు. వీరిలో ఎక్కువ మంది ఉన్నత విద్యకు వెళ్లే అవకాశం ఉంటుంది. ప్రస్తుత ట్రెండ్‌ను గమనిస్తే విద్యార్థులు ఇంజనీరింగ్‌కు తొలి ప్రాధాన్యత ఇస్తున్నారు. మిగిలిన వారు సాధారణ డిగ్రీ కోర్సుల్లో చేరుతున్నారు. ఇదే సమయంలో డిగ్రీలోనూ కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సు బీసీఏకు గత కొన్నేళ్లుగా డిమాండ్ భారీగా పెరిగింది. రాష్ట్రంలో గతేడాది 1.81 లక్షల ఇంజనీరింగ్ సీట్లకు ఏఐసీటీఈ అనుమతివ్వగా.. వాటిలో 1.2 లక్షల వరకు భర్తీ అవుతున్నాయి. ఇక డిగ్రీ కోర్సుల్లో 4.47 లక్షల సీట్లు ఉంటే లక్షన్నర మాత్రమే భర్తీ అవుతున్నాయి. ఈ ఏడాది ఇంజనీరింగ్ సీట్లు ఇంకా పెరిగే పరిస్థితి ఉంది. అయితే ఇంజనీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ కోర్సు సీట్లు మాత్రమే ఎక్కువగా భర్తీ అవుతున్నాయి. మొత్తం సీట్లలో దాదాపు సగం సీఎసఈ సీట్లే ఉంటున్నాయి. సీఎసఈలో అనుబంధ గ్రూపులు పెరిగిపోవడంతో విద్యార్థులు తొలుత వాటినే కోరుకుంటున్నారు. ఆ తర్వాత ఈసీఈ కోర్సుకు డిమాండ్ ఉంది. మిగిలిన ఇంజనీరింగ్ కోర్సుల సీట్లు చాలా వరకు మిగిలిపోతున్నాయి. కాలేజీ యాజమాన్యాలు కూడా సీఎసఈ సీట్లు మాత్రమే పెంచుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఇంజనీరింగ్‌లో సీఎసఈ సీట్లు రానివారు డిగ్రీలో బీసీఏ కోర్సుకు వెళ్తున్నారు. ఈ ఏడాది ఇంటర్‌లో 45 వేల మంది ఉత్తీరు?లు పెరగడంతో అందుకు అనుగుణంగా ఉన్నత విద్యలో అడ్మిషన్లు పెరగనున్నాయి.



**డిగ్రీ కోర్సుల్లో పెరగనున్న అడ్మిషన్లు** మరోవైపు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోనూ భారీగా ఉత్తీర?త శాతం పెరగడంతో డిగ్రీలో అడ్మిషన్లు పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఎందుకంటే ప్రభుత్వ ఇంటర్ కాలేజీల్లో చదివే విద్యార్థులే ఎక్కువగా సీఈసీ, హెచ్ఈసీ, ఎంఈసీ లాంటి గ్రూపులను ఎంచుకుంటారు. వారంతా డిగ్రీలో చేరే అవకాశం ఉంది. తాజా ఇంటర్ ఫలితాల్లో గ్రూపుల వారీగా ఉత్తీర?తను పరిశీలిస్తే... సెకండియర్‌లో ఎంపీసీలో 4 శాతం, బైపీసీలో 7 శాతం ఉత్తీర?త పెరిగింది. సీఈసీలో 7 శాతం, హెచ్ఈసీలో 6 శాతం, ఎంఈసీలో 8 శాతం చొప్పున ఉత్తీర?త పెరిగింది. ఇంజనీరింగ్ వైపు వెళ్లే విద్యార్థుల్లో కొంతమంది ఇతర రాష్ట్రాలకు వెళ్తుంటారు. అలాగే జాతీయ విద్యా సంస్థల్లోనూ సీట్లు పొందుతుంటారు. కానీ సాధారణ డిగ్రీ చేసే వారు రాష్ట్రంలోని కాలేజీల్లోనే చేరతారు. కాగా, గతేడాది నుంచి ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోనూ డిగ్రీ కోర్సులు ప్రారంభించడంతో డిగ్రీకి కూడా డిమాండ్ పెరుగుతోంది. కానీ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు, గ్రామీణ ప్రాంతాల్లోని డిగ్రీ కాలేజీల్లో మాత్రం అడ్మిషన్లు

## వనదేవతలను దర్శించుకున్న ప్రొఫెసర్ ఈసం నారాయణ కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్



**ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 13( పల్లె వెలుగు** మేడారం వనదేవతలను కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్, ఆదివాసి నేత ఈసం నారాయణ ఆదివారం సతీ సమేతంగా వనదేవతలను దర్శించుకున్నారు. ఎండోమెంట్ అధికారులు, పూజారులు ఆదివారం డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన పసుపు కుంకుమ చీరే సారె సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. అనంతరం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. నారాయణ మాట్లాడుతూ ఎంతో ఆహ్లాదకరంగా ఉందన్నారు. మా భాగ్యంగా భావించారు. కానీ ఎండోమెంట్ అధికారులు మేడారంలో ఎండలో వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వైఖరి వహిస్తున్నారని మండిపడ్డారు. తాగునీరు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గద్దెల ప్రాంగణంలో పూర్తి స్థాయిలో నీడ మంచలు వేయాలని అన్నారు. కింద బాగా కాలు కాలుతున్నాయని భక్తులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన చెందారు.

# కూటమి నేతల కసరత్తు



**విశాఖపట్నం, ఏప్రిల్ 13** నగర మేయరు గొలగాని హరివెంకటకుమారిపై ఈనెల 19వ తేదీన ప్రవేశపెట్టనున్న అవిశ్వాస తీర్మానం నెగ్గేందుకు తగిన వ్యూహాలపై కూటమి నేతలు ఆదివారం దసపల్లా హోటల్‌లో సమావేశమయ్యారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మేయరుపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు అవసరమైన బలం సమకూర్చుకున్నామని వెల్లడించారు. ఈనెల 19న అవిశ్వాస తీర్మానం పెట్టే రోజున కార్పొరేటర్లకు తగిన సూచనలు ఇవ్వాలని తీర్మానించారు. సమావేశంలో ఎంపీ ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష?బాబు, పి.గణబాబు, పి.విషు?కుమార్‌రాజు, పంచకర్ల రమేష్‌బాబు, సీహెచ్ వంశీకృష? శ్రీనివాస్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ, వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.ప్రణవ్‌గోపాల్, జీవీఎంసీలో టీడీపీ ఫ్లోర్‌లీడరు పీలా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలకు బయల్దేరిన పవన్ అర్ధాంగి అనా కొణిదెల



ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అర్ధాంగి అనా కొణిదల తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకోనున్నారు. ఆమె ఈ సాయంత్రం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. అనా కొణిదల రేపు (సోమవారం) వేకువజామున సుప్రభాత సేవలో పాల్గొని శ్రీవారిని దర్శించుకుంటారు. సింగపూర్‌లో జరిగిన అగ్నిప్రమాదం నుంచి తన కుమారుడు మార్క్ శంకర్ సురక్షితంగా బయటపడినందుకు ఆమె స్వామివారికి మొక్కులు చెల్లించనున్నారు. ఈ మేరకు జనసేన పార్టీ ఓ ప్రకటనలో వెల్లడించింది. కొన్ని రోజుల కిందట సింగపూర్ లోని ఓ కుకింగ్ స్కూల్లో జరిగిన అగ్నిప్రమాదంలో పవన్ తనయుడు మార్క్ శంకర్ కు గాయాలయ్యాయి. ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకున్న అనంతరం మార్క్ శంకర్ ను తీసుకుని పవన్, అనా కొణిదెల ఇండియా తిరిగొచ్చారు.

# ఎఫ్ఆర్ఎస్‌కు మస్కా

### ఆరోగ్యశాఖ సిబ్బంది హాజరు ట్యాంపరింగ్
### విధులకు డుమ్మా కొట్టిన వైద్యులు, సిబ్బంది
### గుర్తించిన ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు
### షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశం




**విశాఖపట్నం, ఏప్రిల్ 13** ప్రభుత్వశాఖల్లో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటించేలా అమలుచేసిన ఫేషియల్ రికగ్నైషన్ బేస్డ్ అటెండెన్స్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్)కు ఆరోగ్యశాఖలో పని చేసే వైద్యులు, సిబ్బంది మస్కా కొట్టారు. హాజరు విధానాన్ని ట్యాంపరింగ్ చేసి జిల్లాలోని కొందరు వైద్యులు, సిబ్బంది విధులకు డుమ్మా కొట్టినట్టు గుర్తించింది. విధులకు సకాలంలో హాజరుకాకుండా ఉండేందుకు, వ్యక్తిగత పనులపై బయటకు వెళ్లినప్పుడు సాంకేతికతను వినియోగించి ఎఫ్ఆర్ఎస్ వేసినట్టు గుర్తించారు. ఇందుకు అత్యాధునిక ఫోన్లు, కొన్ని యాప్‌లు వినియోగించినట్టు తేల్చింది. ముఖ ఆధారిత హాజరు విధానంలో మోసానికి పాల్పడినట్టు గుర్తించిన వారిలో ముగ్గురు వైద్యులతోపాటు ఆరుగురు సిబ్బంది ఉన్నారు. వీరిలో మధురవాడ పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ డి.సాయికిరణ్, కేజీహెచ్ లోని టెలీహబ్ విభాగంలో పనిచేసే డాక్టర్ కోటకల అనూష, చినవాల్తేరు పట్టణ ఆరోగ్య కేంద్రంలో పనిచేసే డాక్టర్ సాయి మోహిని ఉన్నారు వీరితోపాటు పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో కొందరు సిబ్బంది ముఖ ఆధారిత హాజరులో మోసానికి పాల్పడినట్టు ప్రభుత్వం గుర్తించింది. వీరిలో నగర పరిధి అంబేడ్కర్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రంలో పనిచేసే ఎస్‌వీఎల్ ప్రవీణ, మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే పసుపుల దీపిక, కొమ్మాది పట్టణ ఆరోగ్య కేంద్రంలో పనిచేసే గోసాల సాల్మన్‌రాజు, ఎంఎస్ఆర్ లేఅవుట్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో పనిచేసే డి.సాహిత్య, ఆర్పీపేట పట్టణ ఆరోగ్య కేంద్రంలో పనిచేసే మాట్టాశశి ప్రియాంక, రామ్‌నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో పనిచేసే ఉయ్యాల కార్తీక్ ఉన్నట్టు గుర్తించింది. ఈ జాబితాను జిల్లా ఆరోగ్యశాఖ అధికారులకు పంపింది. దీంతో వీరిపై శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు యంత్రాంగం సిద్ధమవుతోంది. తొలుత వీరికి షోకాజ్ నోటీసులు జారీ చేసి, వివరణ తీసుకోవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందినట్టు తెలిసింది. అనంతరం చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు తెలిపారు. ఎఫ్ఆర్ఎస్‌ను ఎలా ట్యాంపరింగ్ చేశారు, ఎందుకు చేశారన్న దానిపై వివరణ తీసుకుంటామన్నారు.

**రాష్ట్ర స్థాయిలో మానిటరింగ్** ప్రభుత్వశాఖల్లో అమలుచేస్తున్న ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని రాష్ట్రస్థాయి నుంచే మానిటరింగ్ చేస్తున్నారు. అక్కడి నుంచే పర్యవేక్షిస్తున్న అధికారులు ఉద్యోగుల సమయ పాలనను అంచనా వేస్తున్నారు. గత కొన్నాళ్లుగా భిన్నమైన పద్ధతులను అనుసరిస్తూ హాజరు వేస్తున్న సిబ్బందిని గుర్తించిన ప్రభుత్వం, జాబితాను జిల్లా యంత్రాంగానికి పంపింది. అన్ని శాఖల్లోనూ పూర్తిస్థాయిలో ఎఫ్ఆర్ఎస్‌ను పటిష్టంగా అమలు చేయడంతో ఉద్యోగుల పనితీరును మెరుగు పరచవచ్చనే భావనలో ప్రభుత్వం ఉంది.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ధనసరి సూర్య

**ములుగు జిల్లా బ్యూరో,: ఏప్రిల్ 13( పల్లె వెలుగు)** రాజీవ్ యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దనసరి సూర్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈ బి సి, ఈ డబ్ల్యూ ఎస్ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. ఒక రేషన్ కార్డు కలిగిన కుటుంబంలో ఒక్కరికి మాత్రమే దరఖాస్తు చేసే అర్హత ఉంటుందని తెలిపారు. ఒంటరి మహిళలు వితంతువులు వికలాంగులకు ఈ పథకం అమలులో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు. స్వయం ఉపాధికి ప్రభుత్వ రాయితీతో పాటు బ్యాంకు రుణం అందుబాటులో ఉంటుందని తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల గురించి ఆలోచించి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మంకిడి నరసింహస్వామి, యూత్ నాయకులు మర్రి నరేష్, మైనార్టీ నాయకులు రెహమాన్, సీనియర్ నాయకులు పల్నాటి సత్యం, మూతి రామస్వామి, పిఎసిఎస్ డైరెక్టర్ కాయితి లింగా చారి, వంగరి సదానందం సాజిద్ ఖాన్ మంకిడి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆక్రమణలకు మార్కింగ్!

**పూర్ణామార్కెట్ రోడ్డులో మళ్లీ దుకాణాల ఏర్పాటుకు రంగం సిద్ధం ప్రజా ప్రతినిధుల చుట్టూ కాంట్రాక్టరు ప్రదక్షిణ నేతల సిఫారసుకు సీపీ ససేమిరా అయినా రోడ్డుపై మార్కింగ్ చేసిన సిబ్బంది తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వ్యాపారులు**

**విశాఖపట్నం, ఏప్రిల్ 13 పల్లె వెలుగు** పూరా?మార్కెట్ రోడ్డులో మళ్లీ చిల్లర దుకాణాల ఏర్పాటుకు అధికారులు చర్యలు ప్రారంభించారు. ప్రధాన రహదారిని ఆక్రమించి దుకాణాల ఏర్పాటుతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో పాటు పార్కింగ్‌కు స్థలం లేక అవస్థలు ఎదురవుతున్న వైనంపై 'ఆంధ్రజ్యోతి'లో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. వీటిపై స్పందించిన నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి స్వయంగా పూరా?మార్కెట్‌ను సందర్శించి, దుకాణాల తొలగింపునకు ఆదేశాలిచ్చారు. దీంతో పోలీసులు మార్కెట్ ప్రధాన రహదారితోపాటు పరిసరాల్లో రోడ్లపై ఆక్రమిత దుకాణాలను తొలగించారు. మార్కెట్‌లో ఆశీలు టెండర్ దక్కించుకున్న వ్యక్తి అధిక లాభాలు ఆర్జించేందుకు వీలుగా రోడ్డుపై చిరు దుకాణాల ఏర్పాటుకు అనుమతించేలా చూడాలంటూ కూటమి ప్రజా ప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. దీంతో వారంతా సీపీని సంప్రతించి ట్రాఫిక్‌కు ఇబ్బందిలేకుండా దుకాణాల ఏర్పాటుకు అనుమతించాలని కోరినట్టు తెలిసింది. దీనికి సీపీ ససేమిరా అనడంతో జోనల్ కమిషనర్, కిందిస్థాయి పోలీసు అధికారులకు ఫోన్‌చేసి దుకాణాల ఏర్పాటుకు మార్కింగ్ చేయాలని, లేదంటే ద గ్గరుండి దుకాణాలు పెట్టిస్తామని బెదిరించినట్టు ప్రచారం జరుగుతోంది. దీంతో పోలీసులు పూరా?మార్కెట్ రోడ్డులో పార్కింగ్ వెంబడి దుకాణాలు పెట్టుకునేందుకు వీలుగా మార్కింగ్ చేశారు. ఈ నేపథ్యంలో మార్కెట్‌లోని వ్యాపారులతోపాటు స్థానిక కార్పొరేటర్ అడ్డుకున్నారు. మార్కెట్‌లోపల ఉన్న వందలాది వ్యాపారులకు ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆశీలు కాంట్రాక్టరు రోడ్డుపై దుకాణాలు పెట్టించి, రోజుకు రూ.300 చొప్పున వసూలు చేసుకోవాలనే ప్రజాప్రతినిధులను తప్పుదారిపట్టిస్తున్నారని ఆరోపించారు. రోడ్డుపై దుకాణాలు పెట్టాలనుకునే వారికి మార్కెట్‌లో దుకాణాలున్నాయని, అక్కడ వద్దనుకుంటే జీవీఎంసీకి అప్పగించాలన్నారు. వేరొకరికి కేటాయిస్తారని చెప్పడంతో అధికారులు వెనుదిరిగారు. దీనిపై సీపీతోపాటు జీవీఎంసీ ఇన్‌చార్జి కమిషనర్ హరేంధిరప్రసాద్ ద ృష్టిసారించాలని, రోడ్డుపై ఆక్రమణలకు అవకాశం లేకుండా ఆదేశాలివ్వాలని కోరుతున్నారు.



**వసూళ్లకు వ్యూహం** తొలగించిన దుకాణాలను తిరిగి పెట్టించడానికి చాలా ఖర్చుచేశామని, మార్కెట్‌లో దందా చేస్తున్న ఓ దళారీ వసూళ్లకు రంగం సిద్ధం చేసినట్టు తెలిసింది. పూరా?మార్కెట్ ప్రధాన రహదారిలో దుకాణాలను పోలీసులు రెండు నెలల కిందట తొలగించగా, ఆశీలు వ సూలు కాంట్రాక్ట్ దక్కించుకున్న వ్యక్తి ఈనెల ఒకటిన తిరిగి పెట్టించారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి'లో మరోసారి కథనం ప్రచురితంకావడంతో రెండోతేదీన పోలీసులు దుకాణాలను తొలగించారు. ఈ క్రమంలో కూటమి నేతల పేరుతో జీవీఎంసీ, పోలీసుల వద్ద రుబాబు చేసి, దుకాణాలు పెట్టించేందుకు మార్కింగ్ చేయించారు. ఈ మేరకు ఆదివారం 130 మంది వ్యాపారులతో రామక ృష? రైతుబజార్‌లో సమావేశం నిర్వహించారు. సోమవారం నుంచి మార్కెట్ రోడ్డులో దుకాణాలను పెట్టిస్తానని, జీవీఎంసీ, పోలీసు అధికారులకు భారీగా ముట్టజెప్పాల్సి ఉంటుందని, ఆ వివరాలను చెబితే లీకై, 'ఆంధ్రజ్యోతి'లో వార్తలు వచ్చేస్తున్నాయి కాబట్టి, పదిరోజుల తర్వాత చెబుతానన్నాడని సమాచారం. ఇదంతా పోలీసులు, జీవీఎంసీ అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని వ్యాపారులు ఆరోపిస్తున్నారు.

## యాదగిరికొండపై భక్తుల సందడి



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 13 పల్లె వెలుగు** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో కొండపై సందడి నెలకొంది. శని, ఆదివారం వారాంతపు సెలవు, సోమవారం (అంబేద్కర్ జయంతి) వరుసగా మూడు సెలవు రోజులు రావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వాహనాలపై తరలివచ్చారు. కొండకింద పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయి వైకుంఠ ద్వారం ఇరువైపులా వాహనాలు పార్కింగ్ చేశారు. ఉభయ (ప్రత్యేక, ధర్మదర్శన) క్యూలైన్లు భక్తులతో ఉదయం నుంచి మధ్యాహం వరకు రద్దీగా ఉన్నాయి. వీఐపీ టికెట్ దర్శనానికి గంటన్నర, ధర్మదర్శనానికి రెండు గంట సమయం పట్టిందని భక్తులు తెలిపారు. మధ్యాహ్నం గంటసేపు ఆరగింపు సమ యంలో క్యూ కాంప్లెక్స్‌లో వేచి ఉన్న భక్తులు ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డారు. ప్రధానాలయం, ఉత్తర ప్రాకార మండపం, కొండకింద వ్రత మండపాలు, లక్ష్మీ పుష్కరిణి, అన్నప్రసాద సత్రం, బస్టాండ్, కొండపైన తిరువీధులు, బస్టాండ్, ప్రసా ద విక్రయశాలల్లో కూడా భక్తుల సందడి నెలకొంది. వేసవి తాపానికి తట్టుకోలేక కొండబండపై భక్తులు పరుగులు పెట్టారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.54,91,048ఆదాయం సమకూరినట్లు ఈవో ఏ.భాస్కర్‌రావు తెలిపారు.

**లక్ష్మీన ృసింహుడికి శాస్త్రోక్తంగా నిత్య పూజలు** సుప్రభాత సేవతోస్వామి అమ్మవార్లను మేల్కొలిపిన అర్చకస్వాములు స్వయంభువులకు సంప్రదాయరీతిలో నిత్యపూజలు నిర్వహించారు. గరాలేయంలో స్వయంభువులకు అభిషేకం, అర్చనలు, ప్రాకార మండపంలో హోమం, నిత్య కల్యాణోత్సవ పర్వాలు వైభవంగా చేపట్టారు. అనుబంధ ఆలయమైన పాతగుట్టలోనూ స్వామి, అమ్మవార్లకు నిత్య పూజలు ఘనంగా చేపట్టారు. శివాల యంలో శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామివారికి నిత్య పూజలు, రుద్రహవన పూజలు, శైవాగమరీతిలో జరిపారు. రాత్రి మహానివేదన, శయనోత్సవాలతో ఆయన ద్వారబంధనం చేశారు.

## కేసీఆర్‌పై కోపంతో అంబేడ్కర్‌ను అవమానిస్తున్నారు: కవిత



**హైదరాబాద్, ఏప్రిల్ 13పల్లె వెలుగు** మాజీ సీఎం కేసీఆర్‌పై కోపంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంబేద్కర్‌ను అవమానిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ముఖ్యమంత్రి, మంత్రులు అంబేద్కర్ స్మ ృతివనాన్ని సందర్శించి నివాళులర్పించాలని సూచించారు. గత ఏడాది అంబేద్కర్ జయంతికి ముఖ్యమంత్రి, మంత్రులెవరూ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించలేదన్నారు.

# వానలు.. వడగాడ్పులు



**అమరావతి, విశాఖపట్నం, ఏప్రిల్ 13 పల్లె వెలుగు** రాష్ట్రంలో ఆదివారం ఓ వైపు ఎండలు మండిపోగా, మరోవైపు అకాల వర్షాలు కురిశాయి. వాతావరణ అనిశ్చితితో కోస్తాలో పలుచోట్ల ఉరుములు, పిడుగులు, ఈదురుగాలులతో వర్షం కురిసింది. ఉత్తరాంధ్రలో అల్లూరి జిల్లా సహా అక్కడక్కడా వడగండ్ల వాన కురిసింది. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 54.7మిల్లీమీటర్లు, ప్రకాశం జిల్లా కనిగిరిలో 43మి.మీ., అల్లూరి జిల్లా బుట్టాయిగూడెంలో 39.5 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. మరోవైపు, కోస్తా, రాయలసీమలో అనేకచోట్ల ఎండ తీవ్రత పెరిగింది. ప్రకాశం జిల్లా దరిమడుగులో 41.8, కడప జిల్లా ఒంటిమిట్ట, పల్నాడు జిల్లా రావిపాడులో 41.4, అన్నమయ్య జిల్లా వత్తలూరు, నంద్యాల జిల్లా పాములపాడులో 41.2, నందిగామలో 41.2 డిగ్రీల గరిష' ఉషో?గ్రత నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా 54 మండలాల్లో 40 డిగ్రీల కన్నా ఎక్కువ ఎండ రికార్డు అయ్యింది. సోమవారం ఉత్తరాంధ్ర, కోస్తాలోని 11 మండలాల్లో తీవ్రంగా, 98 మండలాల్లో ఓ మోస్తరు వడగాడ్పులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అక్కడక్కడా పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇక, ప్రకాశం జిల్లాలో గాలివాన బీభత్సం సృష్టించింది. దర్శి, ముండ్లమూరు ప్రాంతాల్లో బొప్పాయి తోటలు ధ్వంసమవడంతో రైతులు కోలుకోలేని దెబ్బతిన్నారు. కనిగిరిలో నిర్మాణంలో ఉన్న ఇంటి గోడ కూలి దబ్బుగొట్టు వెంకట లక్ష్మమ్మ (55) అనే మహిళ మృతి చెందింది.

## రైలుపై విరిగిపడిన చెట్టు

**కైకలూరు, ఏప్రిల్ 13** ఏలూరు జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆదివారం రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. చెట్లు విరిగిపోయి విద్యుత్ లైన్లు ధ్వంసం కావడంతో గ్రామాల్లో అంధకారం నెలకొంది. ఆదివారం రాత్రి 8.45 గంటలకు కైకలూరు రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం-1 పైకి తిరుపతి-పూరి ఎక్స్‌ప్రెస్ రైలు వచ్చిన సమయంలో భారీ వర్షంతోపాటు ఈదురుగాలులకు స్టేషన్‌ను ఆనుకుని ఉన్న సరుగు చెట్టు విరిగి విద్యుత్ లైన్‌పై పడింది. అనంతరం రైలు బోగీపై పడింది. దీంతో ప్రయాణికులు బెంబేలెత్తారు. అప్రమత్తమైన రైల్వే సిబ్బంది యుద్ధప్రాతిపదికన ఆ చెట్టును తొలగించారు.



## తిరుపతి 'తొక్కిసలాట'వెనుక కుట్రకోణం!



**తిరుపతి(టీటీడీ), ఏప్రిల్ 13 పల్లె వెలుగు** తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనకు ముఖ్య కారకుడు గోశాల డైరెక్టర్ హరనాథరెడ్డి అని, దీని వెనుక కుట్ర కోణం ఉండొచ్చని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అనుమానం వ్యక్తం చేశారు. తిరుపతిలోని ఎస్వీ గోశాలను ఆయన ఆదివారం సందర్శించి, గోవులను పరిశీలించారు. అక్కడి అధికారులతో సమీక్షించిన తర్వాత మీడియాతో మాట్లాడారు. గతంలో హిందూ వ్యతిరేక వ్యక్తి టీటీడీ ఛైర్మన్ కావడం మనందరి దురద ృష్టమని అన్నారు. 'ఆయన హిందువు కాదు. కుమార్తెకు ఏ సంప్రదాయం ప్రకారం వివాహం చేశారో అందరికీ తెలుసు. అలాంటి వ్యక్తి ఈరోజు టీటీడీ గురించి విమర్శలు చేస్తున్నారు. రాజకీయంగా పోరాటం చేయాలి కానీ టీటీడీపై ఆరోపణలు చేయడమేంటి? టీటీడీ ఇంజనీరింగ్ విభా గం ద్వారా రూ.1,600 కోట్లు ఇచ్చి కమీషన్లు తీసుకున్నారు. గడువు ముగిసిన మందులు, పురుగులు పట్టిన దాణా ఇచ్చిన వ్యక్తి గోవుల గురించి మాట్లాడుతున్నారు. కొన్ని సహజంగా, మరికొన్ని అనారోగ్యంతో, వ ృద్ధాప్యంతో చనిపోవడం సాధారణం. ఇందులో టీటీడీ నిర్లక్ష్యం ఏమీ లేదు. ఇలాంటి వ్యక్తి భూమి పై పుట్టకూడదని స్వామివారిని కోరుకుంటున్నా. హిందూ మతంపై పడటం కాదు. వేరే మతస్తులపై పడితే తెలుస్తుంది. కరుణాకర్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఎక్కడో చనిపోయిన గోవులను ఇక్కడివే అన్నట్లు చూపిస్తున్నారు' అని విమర్శించారు.

**తిరుమలను ధనార్జన క్షేత్రంగా మార్చేశారు** 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం ధార్మిక క్షేత్రాన్ని ధనార్జన క్షేత్రంగా మార్చిందని టీటీడీ సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. భగవంతుడిపై నమ్మకం, విశ్వాసం లేని వ్యక్తిని టీటీడీ ఛైర్మన్‌గా నియమించారని మండిపడ్డారు. తిరుపతి రోడ్లు, టీటీడీ గోవిందరాజ సత్రాల కమీషన్లతో తన కుమారుడి ఎన్నికల ఖర్చు పెట్టుకున్న వ్యక్తి.. 3నెలల్లో వంద గోవులు చనిపోయాయని ఆరోపించడం ఏమిటని ప్రశ్నించారు. తిరుమలకు, ఒంటిమిట్టలో కల్యాణానికి సతీసమేతంగా మీ నాయకుడిని తీసుకొచ్చే ప్రయత్నం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. పురుగులు పట్టిన దాణాను ఆవులకు పెట్టకూడదని 2024 ఏప్రిల్ 1న విజిలెన్స్ నివేదికలో ఉంటే అప్పడెలా పెట్టారంటూ వీడియోలు విడుదల చేశారు. అసత్య ప్రచారంలో ఎవరెవరు ఉన్నారో వారి కాల్ డేటా ఆధారంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ గొల్ల నరసింహయాదవ్, శాప్ ఛైర్మన్ రవినాయుడు, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునిక ృష?, మహేశ్ యాదవ్ తదితరులు టీటీడీ ఛైర్మన్‌ను కోరారు.

# కృష్ణా గోదావరి జలాల ద్వారా సాగునీరు

**చౌటుప్పల్ టౌన్, ఏప్రిల్ 13 పల్లె వెలుగు** చౌటుప్ప ల్ ప్రాంతంలో నెలకొన్న సాగు నీటి సమస్యను పరిష్కరించేందుకు క ృషా?, గోదావరి జలాలను రప్పించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ నూతన పాలక మండలితో కార్యదర్శి రవీందర్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో సాగు, తాగు నీటి సమస్యను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరిస్తానన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టులను నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకశ్రద్ధ తీసుకొని పూర్తి చేయిస్తున్నారన్నారు. ఏఎంసీ నూతన పాలక వర్గం రైతులకు మెరుగైన సేవలను అందించాలని, పదవులను అలంకారంగా కాకుండా బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని, మార్కెట్ అభివ ృద్ధికి సంపూర? సహకారం అందిస్తానన్నారు. తనకు మంత్రి పదవి ఇస్తే కిరీటంగా కాకుండా బాధ్యతగా భావిస్తానని, 119 అసెంబ్లీ స్థానాల్లో మునుగోడును నంబరువన్‌గా చేస్తానన్నారు. తనకు ప్రచారం చేసుకోవడం ఇష్టం ఉండదని, పనులు చేసి ప్రజల గుండెల్లో స్థానాన్ని సంపాదించుకుంటానన్నారు.



## ప్రతిపక్షాల ప్రచారాన్ని తిప్పికొట్టాలి : ఎంపీ

భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, చౌటుప్పల్ పట్టణంలో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు క ృషి చేస్తానన్నారు. ప్రజాపాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రతి పక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎప్పటి కప్పుడు తిప్పికొట్టాలని, క్షేత్రస్థాయిలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తనకు మంత్రి పదవి ఇస్తామని పార్టీ అధిషా'నం హామీ ఇచ్చిందని ఆయన అన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెసను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వడం సముచితమన్నారు. 2009నుంచి రాజగోపాల్‌రెడ్డికి కాంగ్రెసతో అనుబంధం ఉందని, ప్రజల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న ఎన్నికల హామీలను ప్రజలకు వివరించి చైతన్య పరచాలన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలకంగా పని చేశారన్నారు.

సభలో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ మునుగోడు ఇన్‌చార్జి పబ్బు రాజు, ఏఎంసీ ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునిసిపల్ మాజీ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ ఎంపీపీ తాడూరు వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ చిల్కూరి ప్రభాకర్‌రెడ్డి, సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఛైర్మన్ బి.మురళి, పీఏసీఎస్ ఛైర్మన్ ఏనుగు రఘూమారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీలు బొంగు జంగయ్య, ఉప్పు భద్రయ్య, మోగుదాల రమేష్ పాల్గొన్నారు.

## కర్ణాటకలో చిన్నారి హత్య...

కరా?టకలోని హుబ్బళ్లిలో ఐదేళ్ల బాలికను కిడ్నాప్ చేసి దారుణంగా హత్య చేశాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి పోలీసు ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. నిందితుడిని పట్టుకునే ప్రయత్నంలో అతను పోలీసు బ ృందంపై దాడి చేసి పారిపోయేందుకు యత్నించాడని, ఈ క్రమంలో ఆత్మరక్షణ కోసం జరిపిన కాల్పుల్లో అతడు మరణించాడని అధికారులు ఆదివారం ధ ృవీకరించారు. ఈ ఘటనలో ఒక పోలీసు కానిస్టేబుల్ కూడా గాయపడినట్లు వారు తెలిపారు. వివరాల్లోకి వెళితే, బీహార్‌లోని పాట్నాకు చెందిన నితీష్ కుమార్ (35) హుబ్బళ్లిలో నివాసం ఉంటున్నాడు. స్థానికంగా ఐదేళ్ల బాలికను కిడ్నాప్ చేసి, ఆపై హత్య చేసినట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com